# సందేశ కార్యం

## (ఇస్లామీ దావత్)





మౌలానా వహీదుద్దీన్ ఖాన్


అనువాదం: ఎం.డి. ఆఖిల్ అలి

Islami Daawat

(Telugu)

# సందేశ కార్యం

# అపార్థాల మబ్బుల్లో

-మౌలానా వహీదుద్దీన్ ఖాన్

అనువాదం:

**ఎం.డి. ఆఖిల్ అలి**

Islami Daawat

(Telugu)

# సందేశ కార్యం-అపార్థాల మబ్బుల్లో

Telugu Translation by
**Mohammad Akhil Ali**
Contact:98488 20154
Mail:infoakhil1970@gmail.com
No prior permission is required from the publisher for translation of this book and publication of its translation into any language
**First Edition: 2022**
**Goodword Books**
1, Nizamuddin West Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india
Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com
**Contact : 9394003049, 9573522690**
see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# విషయ సూచిక


**01. పరిచయం ..........................................................01**

**02. దేవుని ఏకత్వపు (Monothiesm) వాస్తవికత.........04**

A. తౌహీద్ (Monothiesm) ఆచరణాత్మక డిమాండులు....7

B. రెండు విధాలైన జీవితాలు......................................9

**03. మానవుని గమ్యం:స్వర్గం.........................................12**

A. స్వర్గపు ప్రపంచం...........................................14

B. స్వర్గం అయిష్టములతో కప్పబడి ఉంది...........17

C. తప్పకుండా సంభవించనున్నదానికి అనువుగా..20

D. స్వర్గం యొక్క నిర్మాణం..................................23

E. స్వర్గపు పౌరసత్వం ఎవరికి లభిస్తుంది?............34

F. స్వర్గ నివాసుల ఉపమానం..............................37

**04. ధర్మానికి ఖురాన్ సున్నత్‌లే మూలం చరిత్ర కాదు..41**

**05. ఇస్లామీ జిహాద్ అంటే ఏమిటి?............................46**

**06. ఇస్లాం మరియు రాజకీయం................................61**

A. ఇస్లాం యొక్క రాజకీయ నిర్వచనం...............62

B. ఇస్లామీ ఉధ్యమం అంటే ఏమిటి?.................65

C. ఇస్లాంను రాజకీయ నినాదాలతో వాడుకోవటం.68

D. ఇస్లాం అంటే సైనిక పాలన కాదు...................70

E. శాసనాల లక్ష్యం సామాజిక వ్యవస్థ కొరకే.........72

F. పునరుద్ధరింపబడిన కల్లోలం...........................75

G. ఇస్లామీ వ్యవస్థ ఏవిధంగా స్థాపించబడుతుంది.78

H. ఉద్రిక్త రహిత నిర్ణయాలు తీసుకునే సామర్ధ్యం82

**07. సందేశ ప్రచారం యొక్క శక్తి సామర్ధ్యాలు...............84**

A. సమస్యల పరిష్కారం దైవ సందేశమే..............87

B. ధర్మప్రచారాన్ని మరచిపోవటం వలన
కలిగే పరిణామాలు........................................91

**08. ఇస్లాం యొక్క సైద్ధాంతిక బలం............................103**

A. క్రొత్త అవకాశాలు.........................................108

B. కొన్ని ఉదాహరణలు.....................................111

**09. ముగింపు.........................................................116**

# నా అభిప్రాయం

ఇటీవలి కాలంలో ముస్లిం సమాజానికి చెందిన కొందరు పండితుల తప్పుడు వ్యాఖ్యానాల కారణంగా తలెత్తిన తీవ్రవాద పోకడలపై తన కలంతో జిహాద్ చేసిన శాంతి మూర్తి గౌరవనీయులు శ్రీ మౌలానా వహీదుద్దీన్ ఖాన్. ఈయన విశ్వవాఖ్యాత ఇస్లామీయా పండితులు మరియు తత్వవేత్త, బహుగ్రంధ రచయిత, పీస్ అంబాసిడర్, పద్మశ్రీ అనే పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం ద్వారా సత్కరింపబడిన భరతమాత ముద్దుబిడ్డ.

మౌలానా రాసిన ''ఇస్లామీ దావత్'' అనే ఉర్దూ పుస్తకాన్ని నేను ''సందేశ కార్యం అపార్థాల మబ్బుల్లో'' అనే పేరుతో తెలుగు అనువాదం చేయటం జరిగింది. ఈ పుస్తకంలో తొమ్మిది ప్రధాన శీర్షికలు, వాటి క్రింద మరో ఇరవై ఉప శీర్షికలు ఉన్నాయి.

సందేశ కార్యం ఎంతటి ప్రాధాన్యతను కలిగిఉంది?, దాని విషయంలో ముస్లిం సమాజ స్పందన ఏమైఉంది? అలాగే, సందేశ కార్యానికి కావలసిన సామర్థ్యాలు ఏవి? దేవుని ఏకత్వపు వాస్తవికత, మనిషి గమ్యం స్వర్గం, జిహాద్ అంటే ఏమిటి? ఇత్యాది విషయాలు చాలా విపులంగా వివరించారు మౌలానా వహీదుద్దీన్ ఖాన్ గారు.

తమకు తాము ముస్లింలుగా భావించే కొందరు, జిహాద్ పేరుతో చేసే తీవ్రవాదం ఎంతమాత్రం జిహాద్ కాదని, జిహాద్ అంటే అర్థం వేరేగా ఉందనే విషయం ఈ పుస్తకంలో సంక్షిప్తంగా వివరించారు. ఇంకా ఈ పుస్తకం ద్వారా ముస్లిమేతరులలో ఉన్న ఎన్నో అపోహలు దూరమవుతాయని నేను భావిస్తున్నాను.

-అనువాదకుడు

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 1.ఉపోద్ఘాతం

ఒక రాయి మరొక రాయితో ఢీ కొన్నప్పుడు తాత్కాలికంగా కొంత వెలుతురు వెలువడుతుంది. అయితే ఆ వెలుతురు వెంటనే ఆరిపోతుంది. కాని సూర్యుని కాంతి విషయం అయితే దీనికి భిన్నంగా ఉంటుంది. అది మరొక వస్తువుతో ఢీ కొనగా వచ్చిన వెలుతురు వంటిది కాదు. అది స్వతహాగా ఒక వెలుతురు, కాంతి కలిగి ఉంటుంది. అది శాస్వతమైన కాంతి, తేజస్సులతో ఎల్లప్పుడూ ఈ విశ్వంలో ప్రవిథవిల్లుతూ ఉంటుంది. ఇదే పరిస్థితి ఇస్లామీ ఉధ్యమాలదీ కూడా. ఇందులో ఒక ఉధ్యమం అయితే కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉద్భవిస్తే, మరొక ఉధ్యమం దేవుని ఆదిత్య వర్ణంతో (ప్రారంభపు కాంతితో) విరాజిల్లినటు వంటిది. ఇంకా పరలోకపు శాస్వత సాఫల్యానికి ఇహలోకపు తార్కాణం కూడా. బాహ్యానికైతే ఈ రెండు కూడా ఇస్లామీ ఉధ్యమాలే. కాని వాస్తవాల ఆధారంగా చూస్తే, ఈ రెండింటిలో కూడా ఎంత వ్యత్యాసం ఉందంటే, సూర్యుని వెలుగుకి మరియు రెండు రాళ్ళు పరస్పరం ఢీ కొనగా వచ్చిన వెలుగుకి ఉన్నంత వ్యత్యాసం ఉంది. ఇందులో ఒక ఉధ్యమం ఒక మానవుని ప్రతిస్పందనగా ఏర్పడితే, మరొక ఉధ్యమం దేవుని సాన్నిహిత్యం,

ప్రసన్నత ఆధారంగా ఏర్పడింది. ఒక ఉధ్యమం సమీప పరిస్థితుల (Current affairs) ఆధారంగా ఏర్పడితే, మరొక ఉధ్యమం పరలోకపు మహోన్నత జీవితపు సాఫల్యం ఆధారంగా ఏర్పడింది. ఒక ఉధ్యమం యొక్క వెలుగు కేవలం తాత్కాలికం మరియు హడావిడితో కూడినదైతే, మరొక ఉధ్యమం యొక్క్ ప్రతిఫలం అసలైన, శాస్వతమైన స్వర్గ ద్వారాలు తెరవటం.

సానుకూల ఇస్లామీ ఉధ్యమం సరాసరి దైవం మరియు ఆయన ప్రవక్త (స) యొక్క ఆమోదంతో  పొంగిపొర్లితే, ఏదో ఒకదానికి ప్రతిస్పందనగా ఉనికిలోనికి వచ్చిన ఇస్లామీ ఉధ్యమం మాత్రం కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఉద్భవిస్తుంది. మరొక విధంగా చెప్పాలంటే, ఈ సానుకూల ఇస్లామీ ఉధ్యమం ప్రవక్త పదవి లభించిన కాలం నుండి తన ప్రయాణాన్ని ప్రారంభిస్తే, ఒకదానికి ప్రతిస్పందనగా ఏర్పడిన ఈ రెండవ ఉధ్యమం మాత్రం తన కాలపు రాజకీయ లేక రాజకీయ్యేతర పరిస్థితులకు అనుగుణంగా తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ బేధం రెండు రకాలైన ఈ ఉధ్యమాలలో ఒక బలమైన వ్యత్యాసాన్ని జనింపజేస్తుంది. ఈ రెండు ఉధ్యమాలు కూడా ఒకే విధమైన ధార్మిక పదాలను చాలా స్పష్టంగానే ఉచ్ఛరిస్తున్నాయి. కాని ఇరువర్గాల మదిలో మాత్రం ఇస్లామీ నిబంధనల యొక్క అర్థం ఎంతవరకు మారిపోయిందంటే, “పాపి” అనే పదం యొక్క అర్థం ఒక హిందీ/తెలుగు భాష మాట్లాడేవాని దగ్గర పాపాత్ముడు (Sinner) అయితే, అదే పదం యొక్క అర్థం ఒక ఆంగ్ల భాష మాట్లాడేవాని దగ్గరకు వచ్చినప్పుడు గసగసాలు/నల్లమందు (poppy)గా మారిపోయింది.

ఉదాహరణకు, ఏదైతే ఒక ఉధ్యమం ఆనాటి రాజకీయాలతో ప్రభావితం

అయి, ధర్మాన్ని నిర్వచించినట్లైతే, అది తన రాజకీయ మనస్తత్వం ప్రాతిపదికపై ధర్మాన్ని ఒక రాజ్యం (State)తో సమానంగా భావిస్తూ, ఒక దైవదాసునికి మరియు దైవానికి మధ్య ఉండవలసిన సంబంధాన్ని ఏ విధంగా మార్చివేస్తుందంటే, ఆ సంబంధంలో ధర్మం పేరుతో కేవలం రాజకీయ చర్చలే ఒక మనిషికి మిగులుతాయి. అతడు దైవారాధనల అతి సూక్ష్మమైన విషయాల యొక్క అనుభవాన్ని రుచి చూడలేడు. దానికి బదులుగా దైవ దౌత్యపు ఆమోదం తో ధర్మాన్ని అర్థం చేసుకున్న వ్యక్తి తన అహాన్ని విడిచిపెట్టి, పూర్తి వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా దైవానికి సమర్పించుకుని, దైవంతో గట్టి సంబంధాన్ని కలిగి ఉంటాడు. అదేవిధంగా ఏ ఉధ్యమమైతే ప్రాచుర్యంలో ఉన్న మతాలతో ప్రభావితమై, తన ధార్మిక ధృక్పథాన్ని నిర్ణయిస్తుందో, అది "స్మరణ" (జిక్ర్) అనే పదాన్ని "జపం" అనే అర్థంలో తీసుకుంటుంది. కాని ప్రవక్త (స.అ.సం) వారి రాత్రింబవళ్ళ జీవితాన్నుండి స్మరణ అనే దాని అర్థాన్ని గ్రహించిన వ్యక్తి, దానిని (స్మరణను) ఒక అసాధారణమైన మానసిక అనుభూతిగా అర్థం చేసుకుంటాడు. ఇంకా జిక్ర్ (స్మరణ) అంటే, ఒక వ్యక్తి తన ప్రభువు యొక్క మహోన్నతమైన మహత్యాల కారణంగా తన హృదయంలో ఉద్భవించే దైవ నామ స్మరణే అని అతడు భావిస్తాడు. అంతేగాని ఏవో కొన్ని పదాల ఉచ్చరణ మాత్రం జిక్ర్ (స్మరణ) కాదు. వాస్తవ ధర్మం వలన జవాబుదారీ తనపు మైండ్ జనిస్తుంది. అలాగే రాజకీయ ధర్మం నుండి మరోరకపు మైండ్ జనిస్తుంది. వాస్తవ దైవ స్మరణ అయితే అది హృదయాలను మెత్తబరుస్తుంది. కాని గణాంకాలతో కూడిన జిక్ర్ (స్మరణ) యొక్క మొత్తం శ్రద్ధ కేవలం నిర్ణయించబడిన కోర్సును లెక్కిస్తూ పూర్తి చేయటమే. (అంటే జపమాల త్రిప్పుతూ జపించటమే అని).

ధర్మం అనేది బాహ్యాపరమైన హంగామా యొక్క పేరు కాదు. అలాగే మంత్ర-తంత్ర చేష్టలకు సంబంధించినది కూడా కాదు. ధర్మం అంటే, దేవుని వనంలో దేవుడు మెచ్చిన ఫలాలను పండించటమే. అంటే ఒకవ్యక్తి తన తెలివితేటలను మానసికమైన కోరికలకు దూరంగా ఉంచుతూ, వాటిని దైవిక జ్ఞాన స్థాయికి చేర్చాలి. అలాగే తన ఉనికిని ఆ మహోన్నతమైన గుణలక్షణాల మరియు దైవానుభూతుల యజమానిగా చేయాలి, దేని ద్వారానైతే అతడు సర్వోన్నతుడైన దైవానికి అత్యంత ప్రీతిపాత్రుడు కాగలడో. తద్వారా అతడు స్వర్గంలో పవిత్రమైన పర్యావరణంలో శాస్వతంగా ఉండే అర్హతను పొందగలడు.

## 2.దేవుని ఏకత్వపు వాస్తవికత

ధర్మానికి మూలము దేవుని ఏకత్వం. దేవుని ఏకత్వం అంటే అర్థం కేవలం దేవునిపై మాత్రమే నమ్మకం ఉంచాలి మరియు కేవలం అతనినే తన భయభక్తులకు, భావోద్వేగాలకు కేంద్ర బిందువుగా చేసుకోవాలి. మనిషికి ప్రసాదించబడినటువంటి ఆలోచన, అనుభవం అనే నైపుణ్యాలు ఏవైతే ఉన్నాయెూ అవి ఏదోఒక విధమైనటువంటి శ్రద్ధ (attention)ను కాంక్షిస్తాయి. మనిషి తన నైజం ప్రకారం, దేనిపై ఆశలు కలిగి ఉంటాడో, దేనినైతే నమ్ముతాడో, ఇంకా దేని స్మరణను అయితే తన జీవితపు సామాగ్రిగా భావిస్తాడో దానివైపునకు హత్తుకుపోతాడు. మనిషి తన అస్థిత్వానికి ఏదైనా ఒక కేంద్రబిందువు లేకుండా జీవించజాలడు. ఆ కేంద్రబిందువు (లక్ష్యం) బహాశా ధనము, అధికారము అయినా కావచ్చు లేదా సమాధులు (సమాధులను ఆరాధించటం) లేదా దేవీదేవతలు

కావచ్చు లేదా మరేదైనా కావచ్చు. ఒకవేళ ఈ కేంద్రబిందువు (లక్ష్యం) దైవేతరులై ఉంటే, అప్పుడు అది షిర్క్ (దైవేతరారాధన) అవుతుంది. అలాకాకుండా మనిషి కేవలం సర్వసృష్టికర్త అయిన అల్లాహ్‌ను (సర్వేశ్వరుణ్ణి) మాత్రమే గనుక తన అస్థిత్వానికి కేంద్రబిందువు (లక్ష్యం)గా చేసుకుంటే, అప్పుడు అది తౌహీద్ (ఏకేశ్వరోపాసన) అవుతుంది. ఇస్లాం యొక్క అసలైన ఆకాంక్ష (demand) ఏమిటంటే, మనిషి తన సమస్త శ్రద్ధాశక్తులను కేవలం సర్వేశ్వరుడైన అల్లాహ్ వైపునకే మరలింపజేయాలి. ఇది తప్ప మరొకటి మనిషికి తన జీవిత లక్ష్యం కాకూడదు.

ఈ తౌహీద్ (దేవుని ఏకత్వం) యొక్క వాస్తవికతను ఏదోఒక చిన్న పదంతో వర్ణించలేము. వాస్తవానికి ఖురాన్ గ్రంథాన్ని గనుక మనం అధ్యయనం చేసినట్లైతే ఈ తౌహీద్ (దేవుని ఏకత్వం) యొక్క లోతైన అర్థం మనకు తెలుస్తుంది. అదేమిటంటే, ఒక దైవదాసునికి తన స్వామిపట్ల ఉన్న ప్రేమ భయభక్తులు మరియు సంపూర్ణ భరోసా యొక్క భావోద్వేగపూరితమైన సమ్మేళనమే (collective thoughts) తౌహీద్ అంటే. ఎప్పుడైతే ఒక దాసుడు కేవలం సర్వేశ్వరుడైన అల్లాహ్‌ను మాత్రమే తన ప్రియునిగా చేసుకుంటాడో, అప్పుడు మాత్రమే ఆ దాసుడు సర్వేశ్వరుని యొక్క మువహ్హిద్ (ఏకేశ్వరో పాసకుడు) కాగలడు. కేవలం ఆయన మీదనే అన్నిటికన్నా అధికంగా నమ్మకం ఉంచాలి, దేవుని కారుణ్యాలకు తనను దూరం చేసేటువంటి ఏవిధమైన చర్య కూడా ఈ దాసుని వల్ల జరుగకూడదు. ఈ విషయంలో అతను చాలా అప్రమత్తంగా ఉండాలి. తన సమస్త భావోద్వేగాలను కేవలం దైవానికి సమర్పించుకోవటాన్నే తౌహీద్ (ఏకేశ్వరోపాసన) అని అంటారు.

ఈ విషయానికి సంబంధించి మనం ఈ క్రింది కొన్ని ఖురాన్ వాక్యాలను పరిశీలిద్దాం.

**“కొందరు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా భావిస్తారు. వారు అల్లాహ్ పట్ల కలిగి ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తారు - కాని విశ్వాసులు అన్నిటికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు - సర్వశక్తులూ, సర్వాధికారాలు అల్లాహ్ గుప్పెట్లో ఉన్నాయని, ఇంకా శిక్షించటంలో కూడా ఆయన చాలా కఠినుడు అనీ ఈ దుర్మార్గులకు మున్ముందు ఘోర శిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు, ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది?” -2:165**

**“ఆయన అల్లాహ్, ఆయన తప్ప మరొక దేవుడు లేడు. కనుక విశ్వాసులు అల్లాహ్‌పైనే ఆధారపడాలి.” -64:13**

**“వారు మంచి పనులకోసం ఎక్కువగా శ్రమించేవారు, ప్రేమతోనూ, భయంతోనూ మమ్మల్ని ప్రార్థించేవారు, మా సమక్షంలో వినమ్రులై ఉండేవారు.” -21:90**

ఈ వాక్యాల ప్రకారం తౌహీద్ అంటే, విశ్వాసపరంగా ఒక వ్యక్తి అన్నిటికంటే ఎక్కువగా తన ప్రభువును (యజమానిని) ప్రేమించటం అని. అలాగే కేవలం ఆయన మీదనే సంపూర్ణ నమ్మకం (భరోసా) ఉంచాలి. () ఇంకా ఆ వ్యక్తి తన దైనందిన జీవితంలో ఉద్భవించే ఆశలు, ఆశయాల పరిపూర్తికి కేవలం సర్వేశ్వరుడైన అల్లాహ్‌తోనే మొరపెట్టుకోవాలి.

# A.తౌహీద్ (ఏకేశ్వరోపాసన) యొక్క ఆచరణాత్మక డిమాండులు

తౌహీద్ (ఏకేశ్వరోపాసన) యొక్క ఆచరణాత్మక డిమాండులను రెండు భాగాలుగా విభజించవచ్చు. 1.ఆరాధనలు, 2.సదాచరణలు. సర్వేశ్వరుడైన అల్లాహ్ ఏ విశ్వాన్నైతే సృష్టించాడో, ఆ విశ్వం మొత్తమంతా కూడా ఆయన ఆరాధననే మరియు ఆయన విధేయతలోనే నిమగ్నమై ఉంది అని. -ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా సరే- ఏ ఏకేశ్వరోపాసనా విధానాన్ని మనిషి తన స్వీయ సృహతో తన జీవితంలో అవలంభించాలో, అదే ఏకేశ్వరోపాసనా విధానాన్ని ఈ సమస్త సృష్టి కూడా అవలంభిస్తుంది.

> **"ఇక ఈ ప్రజలు అల్లాహ్‌కు విధేయత చూపే విధానాన్ని విడిచిపెట్టి, మరొక విధానాన్ని దేన్నయినా కోరుతున్నారా ఏమిటి? వాస్తవానికి భూమ్యాకాశాలలో ఉన్న సకల వస్తువులూ ఇష్టం ఉన్నా, ఇష్టం లేకపోయినా అల్లాహ్ విధేయతకు కట్టుబడి విధేయులై ఉన్నాయి. ఆయనవైపునకే అంతా మరలిపోవలసి ఉంది." -3:83**

వృక్షాలు, నిటారుగా ఉండే సమస్త వస్తువులు తమ నీడను భూమిపై ప్రసరింపజేస్తాయి. దైవానికి సాష్టాంగ పడుతున్నాయి అన్నట్లు.

> **"వారు అల్లాహ్‌చే సృష్టింపబడిన ఏ వస్తువునూ గమనించరా, అది అల్లాహ్ సాన్నిధ్యంలో సాష్టాంగపడుతూ, తన నీడను కుడివైపునకూ ఎడమవైపునకూ ఎలా తిప్పుతూ ఉంటుందో. ఈవిధంగా అన్నీ వినమ్రతను ప్రదర్శిస్తున్నాయి." -16:48**

ఇదే ఆరాధన యొక్క అసలైన వాస్తవికత. దేవుని పాదాలలో తన శిరస్సును

వంచటమే భక్తుని యొక్క ఆరాధన. అతడు తన యజమాని ముందు లొంగిపోవాలి. ఏవిధంగానైతే ఒక వృక్షం తన నీడను భూమిపై పడవేస్తుందో, అదేవిధంగా ఒక దాసుడు తన దైవం ముందు తన అస్థిత్వాన్ని, తన ఉనికిని పడవేయాలి.

ఈ విశ్వం యొక్క నైతిక ధర్మం (నైతిక విధి) ఏమైఉందంటే, దాని యొక్క ప్రతి భాగం కూడా దైవం ద్వారా నిర్ణయింపబడిన విధిని తూచా తప్పకుండా ఖచ్చితంగా అమలు పరచటం. **"ఆయన ప్రతి దానినీ సృష్టించాడు. తరువాత దానికి ఒక విధినీ నిర్ణయించాడు" -25:2.** అలాగే ఈ విశ్వం యొక్క ప్రతిభాగం కూడా తనతో సంబంధం ఉన్న ఇతర భాగాలతో సంపూర్ణ సామరస్యంతో పనిచేయటం. **"చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుడి తరం కాదు, అదే విధంగా రాత్రి పగలును దాటి పోజాలదు. అవన్నీ వేర్వేరు కక్ష్యలలో తేలియాడుతూ ఉన్నాయి" -36:40.** తనకు నిర్ణయింపబడిన స్థానం నుండి వెంట్రుకవాసి కూడా ప్రక్కకు తప్పుకోకుండా, ఇతర భాగాలతో అంతర్గత అంగీకారంతో ఉంటూ తన పని తాను నిర్వర్తించటం. ఇదే ఈ సమస్త విశ్వం యొక్క నైతిక ధర్మం. ఇదే నైతిక ధర్మాన్ని మానవుడు కూడా తన జీవితంలో అమలు పరచవలసి ఉంది. మనిషికి సర్వేశ్వరుడైన దేవుడు ఏ బాధ్యతలనైతే విధించాడో, ఆ బాధ్యతలను ఖచ్చితంగా నెరవేర్చాలి. ఇంకా ఏ సోదరుల మధ్యనైతే ఉండి తన జీవితాన్ని గడపాలో, వారితో సంపూర్ణ ఐక్యతతో అలాగే అనుకూల ప్రవర్తనతో ఉంటూ తనకు అప్పగించిన పనిని నిర్వర్తిస్తూ ఉండాలి. ఒక హదీసు (ప్రవక్త ప్రవచనం) ప్రకారం మానవ సమాజం ''ఒక శరీరం లాంటిది''. ఎప్పుడైతే శరీరంలోని ఒక భాగం ఒక మంచి పని చేయాలని భావిస్తుందో, అప్పుడు ఆ శరీరంలోని

ఇతర భాగాలు కూడా ఆనందానికి/బాధకు గురౌతాయి. ఇదే విధిని/ సత్యాన్ని గుర్తించటం, ఇంకా సామాజిక జీవనం గడపటం మనిషికి ఈ ప్రాపంచిక జీవితంలో ఎంతో అవసరం.

ఆరాధన మరియు నైతిక ప్రవర్తన యొక్క పాఠం ఏదైతే ఈ నిశ్శబ్ద విశ్వంలో ఉంచబడిందో, అదే పాఠం మానవ స్థాయిరిత్యా ఒక ప్రవక్త యొక్క జీవితంలో కూడా ప్రదర్శింపబడింది. ప్రవక్త యొక్క జీవితం దైవ దాస్యం యొక్క ఆచరణాత్మక మరియు సామాజికమైన ఒక ఉదాహరణగా ఉంది. **"వాస్తవంగానే అల్లాహ్ ప్రవక్తలో మీకు ఒక మంచి ఆదర్శం ఉంది"-33:21** దైవ ప్రవక్త ఈ తౌహీద్ (ఏకేశ్వరోపాసన)ను విశ్వాస పరంగా మరియు ఆచరణాత్మకంగా తన జీవితంలో సంపూర్ణంగా ఆచరించిన ఒక వ్యక్తి. ఇదే విధమైన ఒక ప్రవక్త యొక్క నమూనాను దేవుడు చరిత్రలో ఒక రికార్డుగా (దస్తావేజుగా) భద్రపరచి ఉంచాడు. ఇప్పుడు ఎవరైనా ఒకవ్యక్తి తన ప్రభువు యొక్క ప్రసన్నతను పొందాలంటే, అతను దైవధర్మాన్ని, దైవగ్రంథం ద్వారా తెలుసుకుని, దైవప్రవక్త యొక్క జీవితపు సాంప్రదాయం (సున్నత్)లో తన జీవితాన్ని గడపాలి. దైవాగ్రహం నుండి, దైవ పట్టు నుండి రక్షింపబడి, దైవ ప్రసన్నతను పొందటానికి ఇదితప్ప మరోమార్గం ఏదీ లేనేలేదు.

## B. రెండు విధాలైన జీవితాలు

ఖురాన్ గ్రంథంలో 14వ అధ్యాయంలో మేలు జాతి వృక్షం మరియు చెడు జాతి చెట్టు యొక్క ఉదాహరణ ఇస్తూ, తౌహీద్ (ఏకేశ్వరోపాసన)

పునాదిగా ఉన్న జీవితం ఎలా ఉంటుందో, అలాగే షిర్క్ (దైవేతరారాధన) పునాదిగా జీవితం ఎలా ఉంటుందో అనే వాస్తవికతను తెలపటం జరిగింది.

**"పరిశుద్ధ వాక్కును అల్లాహ్ ఏ వస్తువుతో పోల్చాడో మీరు గమనించటం లేదా? దాని పోలిక ఇలా ఉంది: ఒక మేలుజాతి చెట్టు వుంది. దాని వేరు భూమిలో లోతుగా నాటుకు పోయింది. కొమ్మలు ఆకాశాన్నంటాయి. ప్రతి క్షణం అది తన ప్రభువు ఆజ్ఞానుసారం తన పండ్లను ఇస్తుంది. ప్రజలు గుణపాఠం నేర్చుకోవాలని అల్లాహ్ ఇటువంటి ఉపమానాలను ఇస్తున్నాడు. అపరిశుద్ధ వాక్కును ఒక చెడుజాతి చెట్టుతో పోల్చవచ్చు. అది భూమి ఉపరితలం నుండి పీకిపారవేయబడుతుంది. దానికి స్థిరత్వం అనేదే లేదు. ఒక స్థిరమైన వాక్కు ఆధారంగా అల్లాహ్, ఇహలోకంలోనూ పరలోకంలోనూ విశ్వాసులకు నిలకడను ప్రసాదిస్తాడు. అల్లాహ్ దుర్మార్గులను మార్గభ్రష్టులుగా చేస్తాడు. తనకు ఇష్టమైన దానిని చేసే అధికారం అల్లాహ్‌కు ఉంది." -14:24-27**

భూమిలో రెండు రకాల వృక్షాలు ఉంటాయి. అందులో ఒక రకం షీషం (నల్లతుమ్మ) మరియు చునార్ (రావిచెట్టు) లాంటి వృక్షాలు. అవి భూమిలో పర్వతాల మాదిరిగా పాతబడి ఉంటాయి. ఇంకా ఆకాశంలో దట్టంగా తన కొమ్మలను వ్యాపింపజేసి ఉంటాయి. రెండవ రకం చెట్లు కేవలం వర్షం పడగా మొలకెత్తిన పొదలు. అవి భూమి పైపై భాగంలోనే మొలకెత్తుతాయి. ఎవరైనా తన చేయివేసి లాగి పారేస్తే ఊడిపోతాయి. ఈ రెండు రకాల చెట్లు కూడా ఒక ఏకేశ్వరోపాసకుని మరియు దైవేతరారాధకుని జీవితాలకు ఒక ఉదాహరణగా చెప్పబడినటువంటివి మాత్రమే. ఏకేశ్వరోపాసకుడు ఈ విశ్వానికి కావలసిన ఒక వృక్షం. ఒకవ్యక్తి

ఎప్పుడైతే ఏకేశ్వరోపాసకునిగా మారుతాడో, అప్పుడు ఈ సమస్త సృష్టి కూడా అతని భుక్తికి, పోషణకు సంసిద్ధమైపోతాయి. అతడు నిశ్చలమైన ఒక వటవృక్షం మాదిరిగా ఎదగటం ప్రారంభిస్తాడు. భూమిపై కూడా అతనికి స్థలం దొరుకుతుంది. అలాగే ఆకాశాలంత ఎత్తులో కూడా అతని ఫలాలు ఫలించటం జరుగుతుంది. దేవుని ఆశీర్వాదాలు అతనతో ఉంటాయి. అతడు ఇహ-పరాలలో కూడా తన సత్తాను చాటుతాడు.

దానికి బదులుగా ఒక దైవేతరారాధకుని జీవితం వర్షం కురవగా మొలకెత్తిన ఒక చిన్న మొక్కలాంటిది. అది భూమిపై కేవలం పైపై మాత్రమే మొలకెత్తుతుంది. దేవుని సహకారం దానికి ఉండదు. కాబట్టి దానికి ఈ ప్రపంచంలో కూడా స్థానం ఉండదు, అలాగే పరలోకపు వాతావరణంలో కూడా అది పంటనివ్వదు. దేవుడు తన పరీక్షా విధానం ప్రకారం ఈ ప్రపంచంలో దానికి ఏ విడుపునైతే ఇచ్చాడో, దాని ప్రకారం ఈ లోకంలో అది ఉండటానికి అవకాశం దొరుకుతుంది. కాని ఎప్పుడైతే దాని పరీక్షా గడువు పూర్తయిపోతుందో, అప్పుడు అది ఈ భూమి నుండి పీకిపారవేయ బడుతుంది. తర్వాత అది నరకం అనే అగ్నిగుండంలో పారవేయబడుతుంది అక్కడ అది అగ్నికి ఆహూతి అయిపోతుంది. దాని తరువాత దేవుని యొక్క ఈ సుందరమైన భూమి, ఎవరైతే తమ మరణానికి పూర్వం ఈ లోకంలో నిజమైన దైవభక్తి పరాయణులుగా జీవితం గడిపారో వారికి వారసత్వంగా ఇచ్చివేయటం జరుగుతుంది.

ఏకేశ్వరోపాసకుని జీవితానికి మరియు దైవేతరారాధకుని జీవితానికి గల బేధం కేవలం పరలోకంలోనే సంపూర్ణంగా బహిర్గతమైనప్పటికీ, దాని

చిహ్నాలు ఈ ప్రాపంచిక జీవితం నుండే కనబడటం ప్రారంభిస్తాయి. ఒకవేళ ఏకేశ్వరోపాసకుడు కేవలం ఒంటరిగానే ఉన్నప్పటికీ, దేవుని సహాయం అతనికి ఎలా లభిస్తుందంటే, అసత్యబలగాలు తమపూర్తి బలం ప్రయోగించినప్పటికీ, ఈ దైవదాసుని గళాన్ని ఏమాత్రం అణచజాలవు. అతడు తన సిద్ధాంతంలో ప్రాబల్యం వహిస్తాడు. ఒకవేళ ఈ ఏకేశ్వరో -పాసకుల సంఖ్యాబలం గనుక పెరిగిపోతే, అప్పుడు వీరికి రాజకీయ్య, సామాజిక ప్రాబల్యం కూడా లభించేస్తుంది.

## 3. మానవుని గమ్యం: స్వర్గం

దేవుడు మనిషిని మహోన్నత సృష్టిగాచేసి పుట్టించాడు. తర్వాత అతడు సంవృద్ధిగా జీవించటానికి ఒక స్వర్గాన్ని తయారుచేసాడు. దాని తరువాత దేవుడు ఈ భూమిపై మానవుణ్ణి పరీక్షించాలని భావించి, దీనిని పరీక్షా స్థలంగా మార్చివేసాడు. ఒక హదీసు (ప్రవక్త ప్రవచనం) ప్రకారం -స్వర్గం అనేది అసహ్యకరమైన చెడు నుండి పరిశుద్ధం చేయబడింది-. దాని తరువాత దేవుడు ఈ భూమిపై మానవజాతి పుట్టేలా ఏర్పాట్లు చేసాడు. ఈ మానవజాతి వివిధ పరిస్థితులనుండి ముందుకు సాగుతూ, ఎవరెవరు స్వర్గపు పర్యావరణానికి అర్హులో, మరెవరు ఆ స్వర్గపు పర్యావరణానికి బయట విసిరివేయబడటానికి అర్హులో అనే విషయం తెలియటానికి. ప్రస్తుతం మన ఈ జీవితం అదే పరిస్థితులనుండి సాగుతుంది. ఎప్పుడైతే సర్వమానవులు కూడా తమతమ స్వరూపాలను (క్రియలను) సంపూర్ణం గావించుకున్నారో అప్పుడు ఈ పరీక్ష నిలిపివేయటం జరుగుతుంది. అప్పుడు స్వర్గపు ప్రపంచం తన సమస్త వారసులతోపాటు ముందుకు

వస్తుంది. ఎవరైతే ఈ ప్రస్తుత పరీక్షా వ్యవధిలో తమనుతాము స్వర్గపు సమాజానికి అర్హతను సంపాదించుకుంటారో, వారు ఆ స్వర్గంలో దేవునిచే నివశింపజేయబడతారు. ఎవరైతే దానికి విరుద్ధంగా, స్వర్గార్హతను కోల్పోతారో, వారు నీచాతినీచులలో విసిరివేయబడతారు. అక్కడ వారు శాశ్విత శిక్షకు బలైపోతారు. ఎల్లప్పుడు బాధాకరమైన జీవితం తప్ప మరొక జీవితం వారికి దొరకనే దొరకదు.

పరలోకపు ప్రపంచం (స్వర్గం) ఈ విశ్వం యొక్క ఏ ప్రదేశంలో ఏర్పరచ బడుతుంది, అలాగే దాని స్వరూపం ఏమైఉంటుంది? అనే విషయాల సమాచారం ఈనాటి మానవుడు గ్రహించజాలడు. ఏవిధంగానైతే గర్భంలో ఉన్న ఒక శిశువు ఆ గర్భానికి బయట ఉన్న ప్రపంచాన్ని గ్రహింపజాలడో. అయితే ప్రస్తుతం మన కళ్ళముందు ఉన్న ఈ విశ్వాన్ని చూసినట్లైతే ఆ రాబోయే ప్రపంచం (స్వర్గం) తప్పకుండా సంభవించనున్నది అనే విషయం అర్థమౌతుంది. సర్వేశ్వరుడైన అల్లాహ్ ఏవిధంగానైతే ఈ ప్రస్తుత ప్రపంచాన్ని శూన్యం నుండి పుట్టించాడో, అదేవిధంగా మరొక క్రొత్త ప్రపంచాన్ని కూడా సృష్టించగల సమర్థుడు. నిస్సందేహంగా అతడు ప్రతీదీ చేయగల సమర్థుడు అలాగే, ఈ ప్రస్తుత ప్రపంచాన్నే నిరంతర, వినూత్న ఆవిష్కరణలతోనే ఒక స్వర్గంగా చేసివేయగల సత్తా కూడా కలిగి ఉన్నాడు. స్వర్గం అనేది ఉంది అనే విషయాన్ని గ్రహించటానికి ఈ క్రింది పంక్తులనుండి, సంభవించటానికి ఆస్కారం అనిపించే విషయం నుండి, అలాగే ఖురాన్ హదీసుల సూచనల (హింట్స్) నుండి కొన్ని విషయాలు పొందుపరచటం జరిగింది.

# A. స్వర్గపు ప్రపంచం

ఈ విశ్వం చాలా వరకు విస్తారమైన ఒక కర్మాగారం లాంటిది. ఈ విశ్వంలో లెక్కలేనన్ని ప్రపంచాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు మన భూమండలానికంటే కూడా ఎన్నోరెట్లు పెద్దవి ఉన్నాయి. సముద్రాలలో ఎన్నైతే ఇసుక రేణువులు ఉన్నాయో, వాటికంటే కూడా ఎక్కువ ప్రపంచాలు ఈ విశ్వంలో ఉన్నాయి. ఈ సమస్త ప్రపంచాలు కూడా ఎంతో విస్తారంగా ఉండికూడా వాటిలో కొన్ని అగ్ని గోళాలుగా ఉండి, నక్షత్రాలుగా పిలువబడితే, మరికొన్ని పర్వతాలుగా, చదునైన ఇసుకమైదానాలుగా ఉండి, గ్రహాలుగా, ఉపగ్రహాలుగా పిలువబడుతున్నాయి. ఈ విశ్వం అలాగే దానిలో వ్యాపించియున్న అనేక ప్రపంచాలలో కేవలం ఈ భూమిపై మాత్రమే పచ్చదనం ఉంది. ఈ భూమి ఒక సుందరమైన సంపూర్ణ ప్రపంచం అయివుంది. ఈ భూమిపై మాత్రమే జీవకళ ఉంది. నీరు, గాలి, పచ్చదనం ఉంది. రకరకాల ఆహార పదార్థలు ఉన్నాయి. మనిషికి కావలసిన సమస్త అవసరాలను తీర్చుకునే వస్తువులు అద్భుతంగా ప్రసాదించబడ్డాయి. ఈ భూమిపై మనిషి ఎంతో సుందరమైన సంస్కృతిని నిర్మించగలడు. ఈ విశ్వంలో కేవలం ఈ భూమిపై మాత్రమే ఒక సంస్కృతిని, నాగరికతను నిర్మించటం అనేది సాధ్యమౌతుంది. రోదసీ వ్యోమగాముల ప్రకారం ఈ విశ్వంలో ఉన్న ఇరత గ్రహాలు కేవలం అగ్నిగోళాలవంటివి మాత్రమే. అవి జీవజాలానికి అనువుగా లేవని అంటారు. దానికి బదులుగా మన ఈ భూమి స్వర్గంలాంటిది. ఈ భూమిపై తప్ప మరేఇతర గ్రహంలో కూడా మనిషికి కేవలం ఒక గ్లాసు మంచినీళ్ళు కూడా లభించవు. విషయం ఎంతవరకు వెళ్ళిందంటే, అమెరికా వ్యోమగామి ఎప్పుడైతే చంద్రునిపై

దిగాడో, అక్కడ అతనికి మంచినీరు దొరకలేదు. అప్పుడు అతను తన మూత్రాన్ని శుభ్రపరచి త్రాగవలసి వచ్చింది.

ఏమి ఆశ్చర్యం! ఈ భూమి తన అవకాశాల ప్రకారం దేవుడు చేసిన ఒక స్వర్గం. ఖురాన్ మరియు హదీసులలో ఏ స్వర్గపు సౌఖ్యాల గురించి చెప్పటం జరిగిందో, ఆ సౌఖ్యాలన్నీ ఈ భూ ప్రపంచంలో మనం చూడగలం సర్గంలో ఉండే ఫలాలు భూలోకపు ఫలాలతో పోలిఉంటాయని చెప్పటం జరిగింది. **“...ఆ వనాలలోని పండ్లు ఆకారంలో భూలోకంలోని పండ్లను పోలి ఉంటాయి. తినటానికి ఏమైనా పండ్లు ఇవ్వబడినప్పుడల్లా, వారు ‘ఇలాంటి పండ్లే పూర్వం భూలోకంలో మాకు ఇవ్వబడేవి’ అని అంటారు...”-2:25** ఒక హదీసు ప్రకారం  శీహూన్, జెహూన్, ఫరాత్, నీల్ ఈ అన్నీకూడా స్వర్గంలో ఉండే నదులు (ముస్లిం). ఈ ప్రపంచంలో మానవులు ఆనందదాయకమైన, విజయవంతమైన జీవితం గడపటానికి ఏ వస్తువులు అవసరం ఉన్నాయో, వాటన్నింటిని సంవృద్ధిగా సృష్టించాడు ఆ సర్వేశ్వరుడు. **“మీరు అడిగిన సమస్తాన్నీ మీకు ఇచ్చినవాడూ అల్లాహ్‌యే...”-14:34** కాని ఈరోజు మనిషికి ఈ ప్రపంచం యొక్క అందం/సౌందర్యం కానరావటం లేదు. ఇది ఎటువంటిదంటే, దేవుని అస్థిత్వం చాలా స్పష్టంగా కనబడుతుంది. అతను భూమి, ఆకాశాలయొక్క వెలుగై ఉన్నాడు. కాని మనిషి దేవుణ్ణి చూడడు. దేవుడు ఈ భూమిని ఎంతో గొప్పగా చేసాడు. **“ఆయన ఏ వస్తువును చేసినా చక్కగానే చేసాడు...”-32:7** కాని మనిషి ఈ ప్రపంచం యొక్క అందాన్ని చూడలేకపోతున్నాడు. దానికి కారణం ఏమిటంటే, మనిషి తన కృత్రిమమైన (తాను తయారు చేసుకున్న) అభిప్రాయాల నుండి బయట పడటానికి ఇష్టపడడు. మనిషి ఏదైనా ఒక వస్తువును చూస్తే, దానిని తన కళ్ళతో

కాకుండా తన మదితో (అభిప్రాయంతో) చూస్తాడు. ఇంకా మనిషి యొక్క పరిస్థితి ఎలాంటిదంటే, తన మెదడును పైపై విషయాలతో, యాంత్రికంగా, స్వీయ ఇచ్ఛలతో మరియు సమయానుకూల లాభాలు అనే పరదాలతో కప్పిఉంచుతాడు. ప్రతి మనిషి కూడా ఒక కృత్రిమమైన కవచానికి బందీ అయివున్నాడు. ఈ విధమైన పరిస్థితి మనిషిని ఎంత అంధుణ్ణి చేసిందంటే, అతడు ముందుకుపోయి, ఏదైనా ఒక వస్తువును దాని అసలు రూపంలో చూసే స్థితిని కోల్పోయాడు. ఇంకా ఏదైనా ఒక వస్తువు ఉందంటే, దానిని దానియొక్క అసలైన ప్రాతిపదికపై చూడటానికి బదులు, తన సొంత ప్రాతిపదికపై చూస్తున్నాడు. ఎల్లప్పుడు కూడా నరకపు పొగతో కప్పబడి ఉంటాడు. కాబట్టి అతడు ఈ ప్రాపంచిక స్వర్గపు వాతావరణాన్ని చూడజాలడు. మనిషి ఒకవేళ తన సొంత అభిప్రాయాల కవచం నుండి బయటకు వచ్చి, ఈ ప్రపంచాన్ని దేవుడు చెప్పిన దృష్టితో గనుక చూసినట్లైతే, అప్పుడు అతడు ఈ ప్రాపంచిక ఫలాలతో స్వర్గపు సువాసనలను పొందగలడు. అలాగే ఈ ప్రాపంచిక నదులలో స్వర్గ దర్శనాన్ని గాంచగలడు.

ఒకవేళ ఎవరైనా ఒక వ్యక్తి తనకుతానుగా ఎంతో ఎత్తుకు ఎదిగి, ఈ ప్రపంచాన్ని దాని దైవిక రూపంలో చూసినప్పటికీ, దానిని ఉపయోగించు కోవటంలో మరియు దానినుండి మహానందాన్ని పొందటంలో విజయాన్ని సాధించజాలడు. దానికి రెండు ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. దానిలో ఒకటి: మనిషిని పరీక్షించే నిమిత్తం ఏ స్వేచ్ఛా-అధికారాలు ఇవ్వబడ్డాయో దాన్ని దుర్వినియోగం చేసి, ఈ ప్రపంచాన్ని అత్యాచారాలతో, అవినీతి కల్లోలాలతో నింపివేసాడు. **“మానవులు చేజేతులా సంపాదించుకున్న దాని**

**ఫలితంగానే నేలపైనా, నీటిలోనూ కల్లోలం చెలరేగింది..."-30:41** రెండవది ఏమిటంటే, దేవుడు కొన్ని ప్రత్యేకమైన ఉద్దేశాల కారణంగాఈ ప్రాపంచిక జీవితాన్ని కష్టాల (కబద్)తో కప్పివేసాడు. **"మేము మానవుణ్ణి శ్రమ కోసం (కబద్) పుట్టించాము..."-90:4** ప్రళయం తరువాత ఎప్పుడైతే ఈ భూమిని ఈ రెండు లోపాలు లేకుండా చేసి, దానిని తిరిగి సుందరంగా చేసినప్పుడు, ఏవిధంగానైతే ఎండిపోయిన గింజలు వర్షపు చినుకు పడిన వెంటనే పచ్చని తివాచీలా మొలకెత్తటం ప్రారంభిస్తాయో, అదేవిధంగా ఈ భూమి కూడా సుందరమైన నందన వనంగా మారిపోతుంది. అప్పుడు మన ఈ ప్రపంచం ఎంత సుందరమైనదిగా మరియు రుచికరమైనదిగా మారిపోతుందంటే, ‘‘దానిని ఏ కన్ను కూడా ఎన్నడూ చూసి ఉండదు, ఏ చెవి కూడా విని ఉండదు అలాగే ఏ హృదయం కూడా ఊహించి ఉండదు’’. అంత గొప్పగా మారిపోతుంది మన ఈ భూ ప్రపంచం. (హదీసు)

## B.స్వర్గం అయిష్టములతో కప్పబడి ఉంది

1.మానవుడు ఈ ప్రపంచాన్ని తన చేజేతులా లోపభూయిష్టంగా మార్చివేశాడు. **"మానవులు చేజేతులా సంపాదించుకున్న దానిఫలితంగానే నేలపైనా, నీటిలోనూ కల్లోలం చెలరేగింది..."-30:41** ఈ భూమి దేవుని భూమి అయి ఉన్నది. ఈ భూ వ్యవస్థ యొక్క నిర్వహణా కార్యక్రమాన్ని దేవతలు అనబడే పరిశుద్ధులైన కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. అయితే మానవునికి తాత్కాలిక వ్యవధితో ఈ భూమిపై అధికారం ఇవ్వబడింది. ఈ పరిమితమైన అధికారాన్ని మనిషి అతి దారుణమైన పద్ధతిలో వినియోగించాడు. ‘‘ఒకవేళ మనిషికి భూమిపై అధికారాన్ని ప్రసాదిస్తే, వాడు భూ వ్యవస్థను అస్తవ్యస్థం

చేసి, రక్తపాతాన్ని సృష్టిస్తాడు'' అని ఏ అనుమానాన్నయితే దైవదూతలు దేవుని ముందు వ్యక్తపరిచాయో, ఆ అనుమానాన్ని ఈ మనిషి చాలా చక్కగా (భయంకరంగా) నిజం చేసి చూపించాడు. **"ఆ సంఘటనను జ్ఞాపకం తెచ్చుకో: నేను భువిలో ఒక ప్రతినిధిని సృష్టించబోతున్నాను అని నీ ప్రభువు తన దూతలతో అన్నప్పుడు వారు, 'భూ వ్యవస్థను అస్తవ్యస్థం చేసి, రక్తపాతాన్ని సృష్టించేవాణ్ణి నియమించబోతున్నావా ప్రభూ?..."-2:30** మానవుని యొక్క చెడుకర్మలు, కల్లోలాలు దేవుని ఈ భూమిని ఎంతగా కలుషితం చేసేసాయంటే, ఒక దైవదాసుడు ఈ ప్రపంచాన్ని దాని అసలైన రూపంలో చూడటానికి వీలు లేకుండా పోయింది. మనిషి దైవదాసుడు కావటానికి బదులు తన దాస్యం చేయించుకోవటానికి ఒక విగ్రహాన్ని నిలబెడతాడు. అతడు దేవుడు చూపించిన మార్గంపై నడవటానికి బదులు తన సొంత మార్గాలపై పరిగెడుతాడు. తద్వారా విజయం సాధించి విర్రవీగుతాడు. అతడు తన సోదరుని హక్కును ఇవ్వటానికి బదులు అతనిని నాశనం చేయటానికి ప్రణాళికలు వేస్తాడు. అతడు దేవుడు ప్రసాదించిన అవకాశాలను సత్యమైన పనులలో వినియోగించటానికి బదులు వాటిని ప్రదర్శనాయుతమైన పనులలో నాశనం చేస్తాడు. అతడు బలహీనులను పీడిస్తాడు. ఇంకా అబద్ధపు సవాలు చేసి, సత్యాన్ని సహకరించినట్లు క్రెడిట్ పొందే ప్రయత్నం చేస్తాడు. అతడు ఇతరుల అభివృద్ధిని చూసి, ఈర్ష్యాద్వేషాలలో మునిగిపోతాడు. ఇంకా అతడిని పడదోయటానికి అహర్నిశలూ కృషిచేస్తాడు. అతడు సయోధ్యా మార్గాన్ని విడిచిపెట్టి భ్రష్టత్వపు మార్గాన్ని అనుసరిస్తాడు. అతడు మానవుల కొరకు జీవించటానికి బదులు తన కొరకే జీవిస్తాడు. అతడు శాంతియుతమైన హద్దులలో ఉండి పనిచేయటానికి బదులు, హత్యలు, అల్లకల్లోలాల ద్వారా తన లక్ష్యాన్ని

సాధించటానికి కృషి చేస్తాడు. అతడు తన ఆధిపత్యాన్ని స్థాపించటాకిగాను సమస్త జాతిని, అలాగే సమస్త మానవాళిని బలిపీఠంపై ఎక్కించేస్తాడు. మానవుని యొక్క ఈ విధమైన చెడుచేష్టలు ఈ భూమిపై ఇంకా నీటిపై కూడా కల్లోలాన్ని సృష్టించేసాయి. భూమి యొక్క ఈ స్వర్గపు ముఖంపై తన నరకపు గుడ్డను కప్పివేసాడు.

2.రెండవ విషయం ఏమిటంటే, ఈ ప్రస్తుత ప్రాపంచిక వ్యవస్థ పరిమిత మైనది. మనిషిని దేవుడు శ్రమకోసం, కష్టనష్టాల (కబద్) కోసం పుట్టించాడని ఖురాన్ గ్రంథం చెబుతుంది. ఇలా ఎందుకంటే, మనిషి తనకుతాను అదుపు తప్పకూడదని. అలాగే సర్వశక్తిమంతుడైన దేవుణ్ణి జ్ఞాపకం ఉంచుకోవాలని. ఈ లోకంలో మనిషి జీవితం ఎలాంటిదంటే, ఏవిధంగానైతే ఒక పుష్పానికి అంటుకునే ఒక ముల్లు ఉంటుందో, అదేవిధంగా మనిషికి కష్టాలు, కడగండ్లు అనేవి అంటిపెట్టుకునే ఉంటాయి. జీవితంతో పాటు మరణం, యవ్వనంతో పాటు వృద్ధాప్యం, బలంతో పాటు బలహీనత, ఆరోగ్యంతో పాటు రోగం, ఆనందంతో పాటు దుఃఖము, సౌఖ్యంతో పాటు ఆందోళన, సంతోషంతో పాటు విసుగు, పనులతో పాటు అలసట, అభివృద్ధితో పాటు సమస్యలు, స్నేహంతో పాటు వైరం, సమతుల్యమైన వాతావరణంతో పాటు విపరీతమైన వాతావరణం, వర్షంతో పాటు తుఫాను, చల్లని వేకువ జాము గాలితో పాటు వడగాల్పులు, నాగరికత (Civilization)తో పాటు కాలుష్యం (polution), విజయంతో పాటు అపజయం, ఇలా మొదలైనవి ఉంటాయి. ఈ ప్రపంచంలో ''పుష్పం''తో పాటు ఈ విధమైనటువంటి ''ముల్లు''లాంటి ఈ స్థలం, ఈ ప్రాపంచిక ఆనందాన్ని, అన్నిరకాల

సంతోషాలను అర్థరహితం చేసివేసింది. మనిషి ఇక్కడ అన్నీ ఉండి కూడా దేన్నీ అనుభవించజాలడు, మనిషి ఇక్కడ విజయాన్ని సాధించి కూడా దానిని ఆశ్వాదించజాలడు. చివరకు పరిస్థితి ఎంతవరకు వెళుతుందంటే, మనిషి తన ఆంతరంగిక ఆందోళన వల్ల మరియు బహిరంగ సమస్యల వల్ల ఈ ప్రపంచాన్ని దాని వాస్తవ రూపంలో చూసే స్థితిని కోల్పోతున్నాడు.

## C.తప్పకుండా సంభవించనున్న దానికి అనువుగా మారేవారు

ప్రళయం అనేది దేవుని యొక్క ప్రణాళికాబద్దమైన ఒక విస్పోటనం. అది ఎందుకు సంభవిస్తుందంటే, మనం గత పేజీలలో ప్రస్తావించుకున్న ఆ రెండు లోపాల నుండి ఈ భూమండలాన్ని శుభ్రపరచటానికి. దాని తరువాత దేవుడు ఈ భూమండల పరిపాలనను సరాసరి తన చేతులలో తీసుకుంటాడు. **"చివరకు మేమొక్కరమే భూమికీ, దానిపై ఉన్న సమస్తానికీ వారసులవుతాము. ఆపై అందరూ మావైపునకే మరలింపబడతారు"-19:40** తన ఈ భూమి నుండి దుర్మార్గులను తీసిపారేస్తాడు. **"అల్లాహ్, మాలిన్యాన్ని పరిశుద్ధతనుండి వేరుచేయటానికి, అన్నిరకాల మాలిన్యాల్ని కలిపి ఒకచోట పోగుచెయ్యటానికి, తరువాత ఆ కుప్పను నరకంలో పడవేయటానికి. అసలు దివాలా తీసేవారు వీరే"-8:37** ఆ తరువాత ఈ భూమిపై ఆ సజ్జనులను మాత్రమే వసింపజేస్తాడు, ఎవరైతే ఈ ప్రస్తుత పరీక్షా స్థలంలో, దేవుని స్వర్గంలో పౌరసత్వాన్ని పొందే అర్హతను సంపాదించుకున్నారో. ఈ విషయం ఖురాన్ గ్రంథంలో **"స్వర్గం భయభక్తులు కలవారికి చాలా దగ్గరగా తీసుకు రాబడుతుంది, ఏమాత్రం దూరంగా ఉండదు. ఇంకా ఇలా సెలవీయబడుతుంది: 'మీకు వాగ్దానం చేయబడతూ ఉండిన విషయం ఇదే, ఎక్కువగా అల్లాహ్‌వైపునకు**

**మరలేవాడూ, అల్లాహ్ హద్దులను పరిరక్షించేవాడూ, చూడకుండానే కరుణా మయునికి భయపడే వాడూ, ఏకాగ్ర హృదయంతో వచ్చినవాడూ అయిన ప్రతీ వ్యక్తికీ ఇది లభిస్తుంది. స్వర్గంలో ప్రవేశించండి, శాంతిసౌభాగ్యాలతో.' ఆ దినం శాశ్వత జీవిత దినం అవుతుంది. అక్కడ వారికి వారు కోరుకునేవన్నీ లభిస్తాయి. అవికాక మావద్ద వారికి ఇంకా ఎన్నో లభిస్తాయి. అత్యదికంగానూ లభిస్తాయి."-50:31-35** దేవుణ్ణి చూడనప్పటికీ, ఎవరైతే దేవుణ్ణి చూసినట్లుగానే భావిస్తూ, సదాచరణ చేసారో, అటువంటి సజ్జనులనే తన స్వర్గంలో నివశింపజేయాలని దేవుడు భావిస్తున్నాడు. దేవుని యొక్క ఔన్నత్యం, ఆయన మహిమలు మనిషి మదిలో ఏవిధంగా అల్లుకు పోవాలంటే, మనిషి వాటిని నిరంతరం స్మరిస్తూనే ఉండాలి. ఇంకా అతని హృదయం దేవుని మాటలతో నిండిపోవాలి. అతని జీవితం దేవుని చుట్టూ తిరుగుతూ ఉండాలి. ఏ పనివాడైతే తన యజమాని తన దగ్గర లేనప్పటికీ నమ్మకస్తునిగా ఉంటాడో, ఆ పనివాడంటే ఆ యజమానికి ఎంతో ప్రేమాభి మానాలు ఉంటాయి. ఇదేవిధంగా దేవుడు కూడా ఆ వ్యక్తినే అధికంగా ప్రేమిస్తాడు, ఎవడైతే దైవాన్ని చూడకుండానే భయభక్తులు కలిగి ఉంటాడో. ఇంకా దేవుని స్వర్గ-నరకాలను చూడనప్పటికీ వాటి విషయంలో ఆశా భయాలు కలిగి ఉంటాడో.

ఏ వ్యక్తిలోనైతే ఈ విధమైన లక్షణాలు ఉండవో, ఆ వ్యక్తి దైవ లక్షణాలతో నిర్మితమైన ఆ ప్రపంచంలో (స్వర్గం)లో ఇమడజాలడు. ఇంకా ఆ విశిష్ట లోకానికి తగిన వాడు కూడా కాజాలడు, ఏ లోకంలోనైతే ప్రతి వస్తువూ తనకు నిర్దేశింపబడినదాని ప్రకారం పనిచేసుకుంటూ పోతుందో. ఏ వ్యక్తి అయితే దైవాన్ని తన ఆరాధ్యునిగా చేసుకోవటమే జీవిత ధ్యేయంగా చేసుకుంటాడో, ఇంకా ఎవడైతే తననుండి తాను వేరై తన బుద్ధిని

ఉన్నతంగా ఉపయోగిస్తాడో, ఎవడైతే స్వయం ప్రతిపత్తి కలిగిఉండి కూడా నియమబద్ధమైన జీవితాన్ని గడుపుతాడో, ఇంకా ఎవడైతే సర్వస్వతంత్రుడై ఉండి కూడా తన స్వతంత్రాన్ని సమంజసమైన హద్దులలో ఉపయోగిస్తాడో, ఆ వ్యక్తి మాత్రమే ఆ సుందరమైన స్వర్గపు ప్రపంచానికి అర్హుడౌతాడు. ఈ విధమైన ఉన్నత దృష్టి, సత్యప్రియత్వం అనేవి ఏ స్థానాన్ని కలిగి ఉన్నాయంటే, మనిషి తన మానసిక తెరలనుండి బయటకువచ్చి అలోచిస్తాడు. ఇంకా అతను తనకుతాను తన వ్యక్తిగత దృష్టితో కాకుండా వాస్తవిక దృష్టితో చూడటం ప్రారంభిస్తాడు. ఇంకా అతడు నిస్సహాయుడు కానప్పటికీ, తనకుతాను ధైర్యంగా తన ప్రభువుకు సమర్పించుకుంటాడు. ఇంకా వ్యతిరేకతలతో కూడిన కుట్రలు సంభవిస్తున్నప్పటికీ, తనకుతాను దైవ నిర్దేశిత హద్దులలో ఉంటాడు. ఇంకా తన అహంకారం ప్రదర్శించే అవకాశాలు వచ్చినప్పటికీ, తన శిరస్సు వంచి సత్యం ముందు లొంగిపోతాడు. సర్వసృష్టికర్త అయిన దేవుణ్ణి గనుక చూసినట్లైతే ఒక మనిషి యొక్క పరిస్థితి ఏవిధంగా మారిపోతుందో, ఆ విధంగా దైవాన్ని చూడకుండానే అతని పరిస్థితి మారిపోతుంది. ప్రస్తుత ప్రపంచంలో సత్య సంధతకు, హేతుబద్ధతకు ఏవిధమైన విలువలేదు. కేవలం బలానికే ఉంది. కాని స్వర్గపు ప్రపంచంలోనైతే ఈ సత్యసంధులే, హేతుబద్దతలే నిజమైన విలువ కలిగి ఉంటాయి. కాబట్టి ఏవ్యక్తి అయితే ఈ ప్రపంచంలో సత్య సంధతను, హేతుబద్దతను పెంచి పోషిస్తాడో, ఆ వ్యక్తి మాత్రమే ఆ స్వర్గపు ప్రపంచంలో నివశించటానికి అర్హతను కలిగి ఉంటాడు. దేవునికి అయిష్టమైన వస్తువులు "నిషేధిత వృక్షం"లాంటివి. ఏ వ్యక్తి అయితే ఈ ప్రపంచంలో స్వతంత్ర నిర్ణయాధికారం కలిగిఉండి కూడా ఈ నిషేధిత వృక్షం (చెడు) దరిదాపులకు కూడా పోకుండా తన ఆచరణతో నిరూపించు

కుంటాడో, ఆ వ్యక్తికి మాత్రమే స్వర్గంలో నివశించటానికి అర్హతా పత్రం దొరుకుతుంది. ఏ వ్యక్తి అయితే ఈ పరీక్షాలోకం అయిన ఈ ప్రపంచంలో వ్యర్థమైన, పాపభూయిష్టమైన చేష్టలకు దూరంగా ఉంటాడో, ఆ వ్యక్తి మాత్రమే ఈ లోపాలు లేనటువంటి ఆ స్వర్గవనాలలో ఉండటానికి అర్హుడు అని ఆశించవచ్చు. ఏ వ్యక్తి అయితే మనస్సును తన ఆధీనంలో ఉంచుకోడో, మానవీయ విలువలను కలిగిఉండడో, ఇంకా ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండడో అటువంటి వ్యక్తి స్వర్గప్రవేశాన్ని పొందలేడు సరికదా, చాలా దూరంగా విసిరివేయబడతాడు. అక్కడ (నరకంలో) ఎల్లప్పుడూ ఏవిధమైనటువంటి సహాయసహకారాలు లభించకుండా శిక్షను అనుభవిస్తూనే ఉంటాడు. **"సత్యాన్ని ఒప్పుకోవటానికి నిరాకరించినవారు, తమ సంపదను ప్రజలు అల్లాహ్ మార్గంవైపునకు రాకుండా ఆపటానికి వ్యయపరుస్తున్నారు. ఇంకా వ్యయపరుస్తూనే పోతారు. కాని చివరకు ఈ ప్రయత్నాలే వారి దుఃఖానికి కారణభూతమౌతాయి. అప్పుడు వారు పరాధీనులౌతారు. తరువాత ఈ అవిశ్వాసులు పోగుచేయబడి నరకం వైపునకు తరుమబడతారు"-8:36**

## D. స్వర్గం యొక్క నిర్మాణం

ఖురాన్ ప్రకారం ప్రళయంనాడు చెడు వృక్షాలను (చెడ్డవారిని) ఈ భూమిపై నుండి పీకిపారవేయటం జరుగుతుంది. అలాగే కేవలం మంచి వృక్షాలను (మంచి వారిని) మాత్రమే ఈ భూమిపై ఉంచటం జరుగుతుంది. దేవుని ప్రత్యేక అనుగ్రహాలలో సదా తేలియాడుతూ ఉంటారు. భూలోకపు స్వర్గం నుండి చెడ్డ వారిని తొలగించి, మంచి వారిని నివశింపజేసే విషయంలో

బైబిల్ గ్రంధం ఈ క్రింది విధంగా చెబుతుంది...

**"చెడ్డవారిని చూసి నీవు వ్యసనపడకుము. దుష్కార్యములు చేయువారిని చూచి మత్సరపడకుము. వారు గడ్డివలే త్వరగా ఎండిపోవుదురు. పచ్చని కూరవలే వాడిపోవుదురు. యెహోవాయందు నమ్మికయుంచి మేలు చేయుము. దేశమందు నివసించి, సత్యము ననుసరించుము. యెహోవాను బట్టి సంతోషించుము. ఆయన నీ హృదయ వాంఛలను తీర్చును. నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము. నీవు ఆయనను నమ్ముకొనుము. ఆయన నీ కార్యము నెరవేర్చును. ఆయన వెలుగువలే నీ నీతిని, మధ్యాహ్నమువలే నీ నిర్దోషత్వమును వెల్లడిపరచును. యెహోవా ఎదుట మౌనముగా నుండి, ఆయన కొరకు కనిపెట్టుకొనుము. తన మార్గమున వర్ధిల్లువాని చూచి వ్యసనపడకుము. దురాలోచనలు నెరవేర్చుకొనువాని చూచి వ్యసనపడకుము.**

**కోపము మానుము. ఆగ్రహము విడిచిపెట్టుము. వ్యసనపడకుము. అది కీడుకే కారణము. కీడు చేయువారు నిర్మూలమగుదురు. యెహోవా కొరకు కనిపెట్టుకొనువారు దేశమును స్వతంత్రించుకొందురు. ఇక కొంత కాలమునకు భక్తిహీనులు లేకపోవుదురు. వారి స్థలమును బాగుగా పరిశీలించిననూ వారు కనబడకపోవుదురు. దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహు క్షేమము కలిగి సుఖించెదరు. భక్తిహీనులు నీతిమంతుల మీద దురాలోచన చేయుదురు. వారిని చూచి పండ్లు కొరుకుదురు. వారి కాలము వచ్చుచుండుట ప్రభువు చూచుచున్నాడు.**

**వారిని చూచి ఆయన నవ్వుచున్నాడు. దీనులనూ, దరిద్రులనూ పడద్రోయుటకై, యదార్ధముగా ప్రవర్తించువారిని చంపుటకై భక్తిహీనులు**

కత్తి దూసియున్నారు, విల్లుక్కు పెట్టియున్నారు. వారి కత్తి వారి హృదయములలోనే దూరును. వారి విండ్లు విరవబడును. నీతిమంతునికి కలిగినది కొంచెమైననూ బహుమంది భక్తిహీనులకున్న ధనసమృద్ధికంటే శ్రేష్టము. భక్తిహీనల బాహువులు విరవబడును. నీతిమంతులకు యెహోవాయే సంరక్షకుడు. నిర్దోషుల చర్యలను యెహోవా గుర్తించుచున్నాడు. వారి స్వాస్థ్యము సదాకాలము నిలుచును. ఆపత్కాలముందు వారు సిగ్గునొందరు. కరువు దినములలో వారు తృప్తి పొందుదురు. భక్తిహీనులు నశించిపోవుదురు.యెహోవా విరోధులు మేతభూముల సొగసును పోలియందురు. అది కనబడక పోవునట్లు వారు పొగవలే కనబడకపోవుదురు. భక్తిహీనులు అప్పుచేసి తీర్చకయుందురు. నీతిమంతులు దాక్షిణ్యము కలిగి ధర్మమిత్తురు. యెహోవా ఆశీర్వాదము నొందువారు భూమిని స్వతంత్రించుకొందురు. ఆయన శపించినవారు నిర్మూలమగుదురు. ఒకని నడత యెహోవా చేతనే స్థిరపరచబడును.

వాని ప్రవర్తన చూచి ఆయన ఆనందించును. యెహోవా అతని చెయ్యి పట్టుకొనియున్నాడు గనుక అతడు నేలను పడిననూ లేవలేక యుండడు. నేను చిన్నవాడనైయుంటిని. ఇప్పుడు ముసలివాడనై యున్నాను. అయిననూ నీతిమంతులు విడువబడుటగాని, వారి సంతానము భిక్షమెత్తుటగాని నేను చూచియండలేదు. దినమెల్ల వారు దయాళురై అప్పు ఇచ్చుచుందురు. వారి సంతానపువారు ఆశీర్వదింపబడుదురు. కీడు చేయుట మాని మేలు చేయుము. అప్పుడు నీవు నిత్యమూ నిలిచెదవు. ఏలయనగా యెహోవా న్యాయమును ప్రేమించువాడు. ఆయన తన భక్తులను విడువడు.

వారెన్నటెన్నటికీ కాపాడబడుదురుగాని భక్తిహీనుల సంతానము నిర్మూలమగును. నీతిమంతులు భూమిని స్వతంత్రించు కొందురు. వారు

**దానిలో నిత్యమూ నివశించెదరు. నీతిమంతుల నోరు జ్ఞానమునుగూర్చి వచించును. వారి నాలుక న్యాయమును ప్రకటించును. వారి దేవుని ధర్మశాస్త్రము వారి హృదయములలోనున్నది. వారి అడుగులు జారవు. భక్తిహీనులు నీతిమంతులకొరకు పొంచియుండి వారిని చంపజూతురు. వారిచేతికి యెహోవా నీతిమంతులను అప్పగింపడు. వారు విమర్శకు వచ్చినప్పుడు ఆయన వారిని దోషులుగా ఎంచడు. యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము. ఆయన మార్గమును అనుసరించుము. భూమిని స్వతంత్రించుకొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును."**

**-కీర్తనలు 37:1-34**

ప్రళయ విస్ఫోటనం తరువాత ఏ ప్రపంచమైతే నిర్మింపబడుతుందో, ఆ సుందర ప్రపంచం ప్రతీ లోటు నుండి, ప్రతీ అననుకూల పరిస్థితుల నుండి పరిశుద్ధ పరచబడుతుంది. ఒక హదీసులో ఈ విధంగా ఉంది. "ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) ఇలా ప్రవచించారు: ప్రళయంనాడు ప్రకటించేవాడు ఒకడు స్వర్గవాసులను ఉద్దేశించి ఈ విధంగా ప్రకటిస్తాడు "ఇప్పుడు మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యవంతులుగా ఉంటారు. ఎన్నడూ కూడా అనారోగ్యానికి గురికారు. ఎల్లప్పుడూ మీరు బ్రతికే ఉంటారు. మీకు మరణం రాదు. మీరు ఎల్లప్పుడూ యవ్వనస్తులుగానే ఉంటారు, మీకు వృద్ధాప్యం రాదు. ఇప్పుడు మీరు ఎల్లప్పుడూ అనుగ్రహాలలోనే ఉంటారు, మీకు దారిద్ర్యం సంభవిచనే సంభవించదు" -(ముస్లిం)

దుఃఖకరమైన, అననుకూలమైన ఏ బాధలైతే ఈనాడు మనకు చుట్టుముట్టి ఉన్నయో, ఆ నకరాత్మకమైన సమస్త విషయాలు కూడా ఆ ప్రపంచం (స్వర్గం) నుండి తొలగించబడతాయి. ఈ విషయం మనం ఖురాన్ హదీసు గ్రంథాలలో చాలా చూడగలం. ఈ ప్రస్తుత ప్రపంచంలో ఏదైనా

పొందాలంటే, మనిషి కష్టించి, శ్రమించి పొందాలి. కాని ఆ స్వర్గంలో కేవలం ఫలానా వస్తువు కావాలి అనే ఒక్క ఆలోచన మాత్రమే సరిపోతుంది. **"నా దాసులారా! ఈనాడు మీకు ఏ భయమూ లేదు, ఏ దుఃఖమూ కలుగదు. మీరూ మీ భార్యలు స్వర్గంలో ప్రవేశించండి, మిమ్మల్ని ఆనందింపచేయటం జరుగుతుంది.' వారి మధ్య బంగారు పళ్లాలూ, గిన్నెలూ త్రిప్పబడతాయి. మనస్సు ఇష్టపడే కళ్ళకు ఇంపుగా ఉండే ప్రతి వస్తువూ అక్కడ ఉంటుంది. వారితో ఇలా అనబడుతుంది: 'ఇక మీరు ఇక్కడ శాశ్వతంగా ఉంటారు..."-43:71** ఆ స్వర్గపు ప్రపంచం అన్ని విధాలైన దుఃఖాల నుండి, అన్నిరకాల అనుమానాల నుండి విముక్తి గావించ బడుతుంది. **"నిశ్చయంగా అల్లాహ్‌యే మా ప్రభువు అని ప్రకటించి, దానిపై స్థిరంగా ఉండిపోయిన వారికి ఏ భయమూ లేదు, వారు దుఃఖించటమూ జరుగదు"-46:13** ఈ దృశ్యాన్ని చూసిన వెంటనే స్వర్గ నివాశులు ఈ విధంగా వెలుగెత్తి చెప్పటం ప్రారంభిస్తారు.**"సమస్త కృతజ్ఞతలు సర్వేశ్వరునికే, అయన మా దుఃఖాన్ని తొలగించాడు. నిశ్చయంగా మా ప్రభువు క్షమించేవాడూ, విలువ నిచ్చేవాడూను"-35:34** ఈ విధంగా మరిన్ని అవకాశాలను పెంచటానికిగాను ఈ భూమిని మరింతగా పెద్దదిగా చేసి వేయటం జరుగుతుంది. బహుశా ఈ భూమిపై ఉన్న పర్వతాలను, సముద్రాలను తొలగించివేసి, ఈ మొత్తం భూమిని చదునైన మైదానంగా చేసివేయవచ్చు. దానికి సంబంధించిన సమాచారం మనకు ఖురాన్ గ్రంథంలో అనేక చోట్ల దొరుకుతుంది. అలాగే ఈ భూమి యొక్క వైశాల్యాన్ని కూడా పెంచటం జరుగుతుంది. ఈ విషయం ప్రస్తుత భౌగోళిక శాస్త్ర అధ్యయనం ద్వారా కూడా ధృవీకరింపబడుతుంది. ప్రస్తుతం ఈ భూమి నిరంతరం వ్యాపిస్తూ పోతుంది (Earth expanding theory) అనే పేరుతో ఒక సిద్ధాంతం నడుస్తుంది. భౌగోళిక శాస్త్రజ్ఞులు, గత రెండు

వందల మిలియన్ సంవత్సరాలలో మన ఈ భూమి సుమారు ఇరవై శాతం పెరిగిపోయిందని అంచనా వేస్తున్నారు. ఇంకా పెరుగుతూ, వ్యాపిస్తూనే ఉందని కూడా చెబుతున్నారు. (న్యూ సైన్‌టిస్ట్. లండన్, ఫిబ్రవరి 8, 1978, పేజి 389.) ఖురాన్ గ్రంధం ప్రకారం మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, 'స్వర్గం అనేది మన ఈ భూమిపైనే నిర్మింప బడుతుంది' అనేది. **"మాకు చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపిన, మమ్మల్ని భూమికి వారసులుగా చేసిన దేవునికి కృతజ్ఞతలు. ఇక మేము స్వర్గంలో ఎక్కడ కోరుకుంటే అక్కడ నివాసం ఏర్పరచుకోగలము"-39:74** ఈరోజు ఈ భూమి మానవుని ఆధీనంలో ఉంది. కాని ప్రళయంనాడు ఈ భూమిని దేవుడు తన ఆధీనంలో తీసుకుంటాడు. **"చివరకు మేమొక్కరమే భూమికీ, దానిపై ఉన్న సమస్తానికీ వారసులు అవుతాము. ఆపై అందరూ మా వైపునకే మరలింపబడతారు"-19:40** మంచి వాళ్ళను, చెడ్డ వాళ్ళను పరస్పరం వేరుచేయటం జరుగుతుంది. **"ఆ ఘడియ నెలకొన్న రోజున మానవులందరూ విభిన్న వార్గాలుగా చీలిపోతారు"-30:14** అప్పుడు దేవుడు ఈ భూమిని తన ప్రియమైన దాసులకు అప్పగిస్తాడు. **"మేము జబూర్ గ్రంథంలో హితబోధ చేసిన తరువాత సౌశీల్యవంతులైన మా దాసులే భూమికి వారసులవుతారని వ్రాసిపెట్టాము"-21:105** అప్పుడు ఈ భూమి దేవుని వెలుగుతో వెలిగిపోతూ ఉంటుంది. **"అప్పుడు భూమి తన ప్రభువు యొక్క తేజస్సుతో వెలిగి పోతుంది..."-39:69** ఈ భూమిపై స్వర్గపు వాతావరణాన్ని తీసుకురావటానికి చాలా మార్పులు చేయబడతాయి. **"భూమ్యాకాశాల రూపాలను పూర్తిగా మార్చటం జరిగే రోజును గురించి నీవు వారిని భయపెట్టు..."-14:48** భూమిపై ఉన్న పర్వతాలను తీసివేసి, చదునైన మైదానంగా చేసివేయటం జరుగుతుంది. **"భూమిని చదునైన ప్రదేశంగా చేస్తాడు. అందులో మీరు వంకరలు**

**గాని, మిట్లపల్లాలుగాని చూడరు..."-20:107** నదులనూ, సముద్రాలనూ భూమిలోపల ఇంకింపజేయుటం జరుగుతుంది. **"సముద్రాలు చీల్చబడినప్పుడు"-82:3** దాని తరువాత భూమిపై నీటి పారుదల వ్యవస్థను (మంచి మంచి కాలువలూ, కొలనులను మొ॥) ఏర్పాటు చేయటం జరుగుతుంది. (తర్‌జి మిన్ తహ్‌తిహల్ అన్‌హార్) ప్రస్తుత భూమి యొక్క ఏ నివాన స్థలమైతే ఉందో, దానిని మరింతగా అధికంగా విస్తరింపజేయబడుతుంది. **"భూమి విస్తరింపజేయబడినప్పుడు, అది తనలోపల ఉన్నదంతా బయటికి విసరివేసి ఖాళీఅయినప్పుడు"-84:3** ఈ సమస్త భూమి కూడా చదునైన మైదానంగా మార్చివేయబడుతుంది. **"ఆ రోజన మేము పర్వతాలను నడిపిస్తాము. భూమి అంతా బోసిపోయినట్లుగా మీరు చూస్తారు."-18:47** విపరీతమైన చలి, తీవ్రమైన వేడి, ఈ రెండు విధాలైన వాతావరణాలను సమతుల్యంలో ఉండేలా మార్చివేయటం జరుగుతుంది. **"వారిని ఎండ వేడీ బాధించదూ, చలి తీవ్రతా వేధించదు. స్వర్గచ్ఛాయలు వారిపైకి వంగి నీడను ఇస్తూ ఉంటాయి."-76:13** ఈ విధంగా భూమిని అనేక విధాల మార్పులతో అందమైన సుందర వనంగా గొప్పగొప్ప భవనాలతో, పూల ఫలాల వనాలతో అలంకరించటం జరుగుతుంది. **"...మిమ్మల్ని సెలయేళ్ళు ప్రవహించే వనాలలో ప్రవేశింపజేస్తాడు. అంతేకాదు శాశ్వతమైన ఆ స్వర్గ వనాలలో మీకు ఎంతో అందమైన గృహాలను ప్రసాదిస్తాడు. ఇదే గొప్ప సాఫల్యం."-61:12** అక్కడి వాతావరణం ఎంతో పచ్చదనంతో ఉండి, ప్రతి చెడు నుండి వ్యర్థ మూఢనమ్మకాల నుండి పరిశుభ్రం చేయబడి ఉంటుంది. **"అక్కడ వారు పనికి మాలిన విషయాలు గానీ, పాప విషయాలు గానీ వినరు"-56:25** అక్కడ దేవుని గొప్పతనం తప్ప ఇతరుల గొప్పతనం యొక్క ప్రస్తావనే ఉండదు. **"దైవ సింహాసనం చుట్టూ దైవదూతలు వలయంగా ఏర్పడి తమ ప్రభువును స్తుతించటాన్నీ, ఆయన పవిత్ర నామాన్ని కొనియాడుతూ ఉండటాన్నీ నీవు**

**చూస్తావు..."-39:75** అక్కడ అన్ని చోట్ల కూడా సుఖశాంతుల వాతావరణమే ఉంటుంది. **"వారి ముందు రకరకాల రుచికరమైన పండ్లను ఉంచుతారు. ఇష్టమైన దానిని తీసుకోవటానికి."-56:20** అక్కడ అందమైన అనేక అంతస్తుల భవనాలు ఉంటాయి. **"తమ ప్రభువుకు భయపడుతూ ఉండేవారికి అంతస్తు పై అంతస్తుగా కట్టబడిన ఎత్తైన భవనాలు ఉన్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి."-39:20** అక్కడ స్వర్గనివాసులకు అన్ని రకాలైన అనుగ్రహాలు, గౌరవం లభిస్తాయి. **"అక్కడ మీరు ఎటుచూసినా దైవాను గ్రహాలే మీకు కనిపిస్తాయి. ఇంకా ఒక మహత్తరమైన సామ్రాజ్య వైభవం కనిపిస్తుంది."-76:20** అక్కడ స్వర్గ నివాసులకు కావలసిన హోదాలు, రకరకాల రుచులు అధికాధికంగా లభిస్తాయి. **"...అక్కడ మీరు కోరినదల్లా మీకు లభిస్తుంది. మీరు ఆశించే ప్రతి వస్తువూ మీదవుతుంది."-41:31** అక్కడ కార్యకలాపాలన్నీ ఆనందింపజేసేవిగాఉంటారు. **"...వారూ, వారి సతీమణులు చల్లని నీడలలో, మెత్తని పీఠాలపై విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. వారు తినటానికి, త్రాగటానికి రుచికరమైన పదార్థాలు లభిస్తాయి"-36:55** ఎప్పుడైతే భూమి ఈవిధంగా అన్ని విధాలుగా కూడా సరిక్రొత్త వ్యవస్థగా తీర్చిదిద్ద బడుతుందో, అప్పుడు దుర్మార్గులను/చెడ్డవాళ్ళను పీకిపారవేయటం జరుగుతుంది. **"అపరిశుద్ధవాక్కును ఒక చెడుజాతి చెట్టుతో పోల్చవచ్చు. అది భూమి ఉపరితలం నుండి పీకిపారవేయబడుతుంది. దానికి స్థిరత్వం అనేదే లేదు."-14:26** స్వర్గపు భూమిపై కేవలం ఆ వ్యక్తులు మాత్రమే వశింపజేయ బడతారు ఎవరైతే ప్రస్తుత జీవితంలో విలువైన వారుగా/మంచి వారుగా నిరూపింపబడ్డారో, **"అల్లాహ్ ఆకాశం నుండి నీళ్ళను కురిపించాడు. ప్రతి నదీ, ప్రతి కాలువా తన శక్తికొలదీ దానిని గ్రహించి బయలుదేరింది. వరద వచ్చినప్పుడు నీళ్ళ ఉపరితలంపైకి నురుగులు కూడా వచ్చాయి. అటువంటి నురుగులే నగలూ, పాత్రలూ మొదలైనవి చెయ్యటానికి ప్రజలు కరిగించే లోహాలపై కూడా లేస్తాయి.**

**ఇటువంటి ఉదాహరణ ద్వారా అల్లాహ్ సత్యమేదో, అసత్యమేదో సుస్పష్టం చేస్తాడు. నురుగంతా ఎగిరిపోతుంది, మానవులకు లాభం కలిగించే వస్తువు భూమిలో ఉండి పోతుంది. ఈవిధంగా అల్లాహ్ ఉదాహరణల ద్వారా తన మాటలను వివరిస్తాడు."-13:17** ఇంకా ఎవరైతే తమ పూర్వపు జీవితంలో (భూలోక జీవితంలో) ఉత్తమమైన దాసులుగా జీవితం గడిపారో. **"మేము జబూర్ గ్రంథంలో హితబోధ చేసిన తరువాత సౌశీల్యవంతులైన మా దాసులే భూమికి వారసులు అవుతారని వ్రాసిపెట్టాము."-21:105** అసలైన స్వర్గం బహాశా ఇదే భూమిపై నిర్మించటం జరుగుతుంది. కాని స్వర్గనివాసులు మొత్తం విశ్వాన్ని దర్శించగలరు. **"...ఆకాశాలంత, భూమియంత విశాలమైన స్వర్గం వైపునకు పరుగెత్తండి. అది అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించిన వారికొరకు సిద్ధం చేయబడింది..."-57:21** అలాగే వారు ఈ మొత్తం విశ్వంలో ఎక్కడ పడితే అక్కడ చూడగలరు, ఇంకా ఎవరితోనైనా సరే మాట్లాడగలరు. **"...ఇప్పుడతను ఎక్కడ ఉన్నాడో, మీరు చూడదలచుకున్నారా? ఇలా చెప్పి అతను తొంగి చూడగానే , అతనికి నరకంలోని ఒక అగాధంలో అతను కనిపిస్తాడు..."-37:55** వారు ఎక్కడికి వెళ్ళాలనుకుంటే సునాయాసంగా అక్కడకు వెళ్ళగలరు. **"మాకు చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపిన, మమ్మల్ని భూమికి వారసులుగా చేసిన దేవునికి కృతజ్ఞతలు. ఇక మేము స్వర్గంలో ఎక్కడ కోరుకుంటే అక్కడ నివాసం ఏర్పరచుకోగలము..."-39:74** ఏ విధంగానైతే ఈ ప్రపంచంలో మానవుని అవసరాలైన గాలి, నీరు, వెలుతురు ఇంకా అనేకమైన లెక్కలేనన్ని వస్తువులు నిరంతరంగా దేవుని తరుపున సరఫరా చేయబడుతున్నాయో, అదేవిధంగా మానవునికి కావలసిన సమస్త వస్తువులు కూడా అక్కడ దేవుని తరుపు నుండి పుష్కలంగా అందించ బడతాయి.

న్యూ ఇంగ్లాండ్ యొక్క 'జర్నల్ ఆఫ్ మెడిసిన్' అనే పత్రికలో ఒక రిపోర్ట్ ప్రచురింపబడింది. అందులో పరిశ్రమల వలన ఏర్పడిన వ్యర్థాలు, అమెరికా పౌరులను రకరకాల ఆరోగ్య సమస్యలకు గురిచేసాయి. అని చెబుతూ..."Industrial pollution has raised the lead content in the bodies of Americans to 500 times the human body's ratural level." *-The times of India, April 29, 1979.* మానవ శరీరంలో సాధారణంగా ఏ పరిమాణంలోనైతే కాలుష్యం ఉంటుందో, దానికి 500 రెట్లు అధిక కాలుష్యం ఈ అమెరికన్‌ల శరీరాలలో ఉంటుంది. దీనికి కారణం ఈ పారిశ్రామిక వ్యర్థాల సాంద్రత మాత్రమే. దీని ద్వారా ప్రస్తుత ప్రపంచంలో అనేకనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. ఏ యాంత్రిక పరిశ్రమలైతే మనకు కావలసిన అనేక వస్తువులను తయారు చేస్తున్నాయో, అవే పరిశ్రమలు నీటి కాలుష్యానికి, వాతవరణ కాలుష్యానికి కారణభూతం అవుతున్నాయి. అయితే మనిషి ఇప్పటి వరకు కూడా ఇటువంటి వ్యర్థాలు ఉత్పన్నం కాకుండా చేసే ఏవిధమైన యంత్రాన్ని కూడా కనిపెట్టలేక పోయాడు.

అయితే ఈ ప్రకృతి (దేవుని సృష్టి) మానవజాతికి కావలసిన అన్ని వస్తువులను అపరిమితంగా సరఫరా చేస్తుంది. దానికోసం లెక్కలేనన్ని పరిశ్రమలను నడుపుతుంది. వృక్షాల నుండి సజీవ శరీరాల వరకు, అణువు నుండి మొదలు సూర్య-చంద్ర-నక్షత్రాల సమూహాల వరకు, ప్రతీ వస్తువూ పకడ్బందీగా ఉండి, ఎంతో క్లిష్టతరమైన పరిశ్రమతో కూడిన ఒక వ్యవస్థ మన జీవితాలకు కావలసినవన్నీ సమకూర్చుతుంది. కాని ఇంత భారీ ఎత్తున ఈ ప్రకృతి పరిశ్రమ చేస్తున్నప్పటికీ మానవ జాతికి ఏ మాత్రం

సమస్యాత్మకంగా మారటం లేదు. ఇక్కడ చలనం ఉంది, కాని కుదుపు లేదు. ఇక్కడ వస్తువులు తయారవుతున్నాయి, కాని కాలుష్యం లేదు. ఇక్కడ పాత వస్తువులు కొత్తవిగా చేయబడుతున్నాయి, కాని ఎక్కడా కూడా అశుద్ధం లేదు. దేవుని యొక్క ఈ మహోన్నత కర్మాగారంలో కేవలం కొన్ని నాగరిక వస్తువులు మాత్రం మానవుడు తయారు చేసుకోవటానికి గాను విడిచిపెట్టివేయటం జరిగింది. ఉదాహరణకు ఇల్లు కట్టుకోవటం, వాహనాలు, దుస్తులు, వంట సామాగ్రి, అలాగే ఫర్నీచర్ మొదలైనవి. దేవుడు అన్నిరకాల ముడి సరుకులను తయారుచేసి, వాటితో తమకు అనుకూలమైన, తమకు నచ్చిన వస్తువులను తయారుచేసుకోవటానికి కూడా అవకాశాలు ప్రసాదించాడు. ఈవిధంగా మానవుడు తన నాగరిక జీవితాన్ని సుఖమయం చేసుకొనే బాధ్యతను అతని మీదనే పెట్టేసాడు.

ఈ విశ్వవ్యవస్థలో మానవుని యొక్క ఈ చిన్నపాటి ప్రమేయం భూమినీ, నీటినీ కాలుష్యాలతో నింపివేసింది. పరలోకంలోనైతే దేవుడు ఈ విధమైన నాగరికతా పురోభివృద్ధి కార్యక్రమాలను తన ఆధీనంలో తీసుకుంటాడు. ఈరోజు మనం మన ‘‘ఇండ్లను’’ స్వతహాగా తయారు చేసుకుంటున్నాము. కాని పరలోకంలో మాత్రం ముందుగానే నిర్మింపబడియున్న భవనాలు మనకు ప్రసాదించబడతాయి. **“తమ ప్రభువుకు భయపడుతూ ఉండేవారకి అంతస్తు పై ఆంతస్తుగా కట్టబడిన ఎత్తైన భవనాలు ఉన్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి...”-39:20** ఈ ప్రపంచంలో కూడా చాలా వస్తువులు మనకు ముందుగానే దేవునిచే నిర్మింపబడి ఇవ్వబడుతున్నాయి. ఇంకా ఆ లోకంలో అతివేగంగా (బహుశా గంటకు వేయి మైళ్ళ వేగంతో నడిచే) వాహనాలు ప్రసాదించబడతాయి. అవి ఏ మాత్రం అలచడి

సృష్టించవు. అక్కడ అభివృద్ధితో కూడుకున్న పరిశ్రమలు ఏర్పాటు చేయబడతాయి. కాని అవి కాలుష్యాన్ని వెదజల్లేవి కాకుండా, ఏవిధంగానైతే చెట్లు ఆక్సిజన్ ను ఇస్తాయో, ఆ విధంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇస్తాయి. అక్కడ మనిషి తింటాడు, త్రాగుతాడు కాని అతని శరీరం నుండి ఏవిధమైన వ్యర్ధాలు కూడా ఉద్భవించవు. ఏవిధంగానైతే పుష్పాలు తమ సువాసనలను వెదజల్లుతాయో. ఆ విధంగా మన శరీరంలోని వ్యర్థ వస్తువులు సువాసనలను వెదజల్లుతాయి. అక్కడ అన్నిరకాల వ్యవహారాలు (యాక్టివిటీస్) ఉంటాయి. అవి ఏమాత్రం ఎవరికి కూడా ఏవిధమైన ఇబ్బందినీ కలిగించవు.

## E. స్వర్గపు పౌరసత్వం ఎవరికి లభిస్తుంది?

సుందరమైన, రుచికరమైన ఆ స్వర్గం ఏదైతే ప్రళయం తరువాత నిర్మింప బడనున్నదో, దాని పౌరులు ఎవరంటే, వారు దైవంపై విశ్వాసముంచిన దైవ దాసులు. ఈ ప్రస్తుత ప్రాపంచిక జీవితం దానిని పొందటానికి ఒక పరీక్షా స్థలం. ఇక్కడ ప్రజల యొక్క పనులు ప్రవర్తనను బట్టి, వారి ఎంపిక చేయటం జరుగుతుంది. ఎవరైతే సుందరమైన, సున్నితమైన ఆ స్వర్గాన్ని పొందటానికి అర్హతను సంపాదించు కుంటారో వారికి ఆ స్వర్గం యొక్క పౌరసత్వం లభిస్తుంది. స్వర్గవాసుల హృదయం నుండి ఏ మాట వచ్చినా అది ''ఓ దేవా! నీ అస్థిత్వం ఎంతో పవిత్రమైనది'' అని. ఇంకా వారు పరస్పరం దీవించుకుంటుంటారు (సలాం అని). ఇంకా వారి మాట యొక్క ప్రతీ ముగింపూ **"సమస్త శుభాలు కేవలం అల్లాహ్ కొరకే"-10:10** అని ఉంటుంది. దీనిని బట్టి అర్థమయ్యే విషయం ఏమిటంటే, స్వర్గంలో

అన్నివైపులా దేవుని ఔన్నత్యపు స్తోత్రం, అలాగే అతనికి కృతజ్ఞతలు తెలిపే వాతావరణం ఉంటుంది. ఒకవైపు స్వర్గవాసులు తమ ప్రభువు కొరకు మహోన్నతమైన ఉద్వేగానికి అంకితమై ఉంటారు. రెండవ వైపున వారిమధ్య శాంతి, సుహృద్భావంతో పాటు ప్రేమానురాగాల వాతావరణం ఉంటుంది. మంకుపట్టు తనం, వంచనలు అక్కడ ఉండవు. ఇటువంటి సందర్భంలో ఏ వ్యక్తి అయితే ఈ విధమైన భావోద్వేగాలు మరియు ప్రవర్తనలు దేవునిపట్ల అలాగే మానవులపట్ల కూడా కలిగి పరీక్షా స్థలమైన ఈ భూమిపై తన అర్హతను నిరూపించుకుంటాడో, ఆ వ్యక్తి మాత్రమే ఆ స్వర్గంలో ప్రవేశింపబడతాడు. ఏ వ్యక్తి అయితే ఆవగింజంత అహంకారం కూడా తన మనస్సులో కలిగి ఉన్నా, ఆ వ్యక్తి స్వర్గంలో ప్రవేశింపజాలడు అని హదీసు (ప్రవక్త ముహమ్మద్ వారి ప్రవచనం)లో చెప్పటం జరిగింది. అప్పుడు ప్రవక్త వారి శిష్యులు ''కిబ్ర్'' (అహంకారం) అంటే ఏమిటి అని అడిగారు. దానికి ఆయనగారు సమాధానం ఇసూ్త... ''సత్యాన్ని మరుగుపరచటం, ప్రజలను నీచంగా చూడటం'' అని చెప్పారు. దీనినిబట్టి తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఆ స్వర్గంలో సత్యాలను ధృవపరచటం, అలాగే ప్రతీ దైవదాసుణ్ణి గౌరవించటం వంటి వాతావరణం ఉంటుంది. కాబట్టి ఏవ్యక్తి అయితే పరీక్షా లోకం అయిన ఈ ప్రపంచంలో సత్యాన్ని గ్రహించేవాడిగా, దానికి తల వంచేవాడిగా నిరూపించుకుంటాడో (ఆ సందర్భంగా ఎన్ని కష్టాలు ఎదుర్కోవలసి వచ్చినా సరే). ఇంకా అతడు ఎంతటి ధనవంతుడైనప్పటికీ, ఎంత గొప్ప అధికారం కలిగి ఉన్నప్పటికీ, మానవులను గౌరవభావంతో చూస్తాడు ఆ వ్యక్తిని మాత్రమే ఆ స్వర్గంలో నివశింపజేయటం జరుగుతుంది. ఏ వ్యక్తులు నరకంలో త్రోయబడతారో, ఇంకా ఏ వ్యక్తులు స్వర్గంలో ప్రవేశింపజేయబడతారో అనే ఈ అన్ని

విషయాలు కూడా ఖురాన్ మరియు హదీసులలో చాలా స్పష్టంగా వివరించటం జరిగింది. ఇస్లాం యొక్క ఆరాధనలు, వ్యవహారాలు మొత్తం అంతా కూడా మానవుని యొక్క ప్రక్షాళన చేసి, అతనిని స్వర్గపు వాతావరణానికి అనువుగా ఉండే విధంగా మలచటమే దాని ప్రధాన ఉద్ధేశ్యము.

ఒక భారతీయ విలేఖరి ఒకసారి టోక్యో (జపాన్) వెళ్ళాడు. అక్కడ మాటల సందర్భంగా తన జపాన్ స్నేహితుడు ''మేము మా జపాన్‌లో కేవలం మూడింట రెండు వంతులు మాత్రమే పాలన ప్రజలకు అందించగలుగుతున్నాము'' అని. అప్పుడు మన భారతీయుడు ''మీరు చాలా సునాయాసంగా ప్రజలందరికీ పాలను సరఫరా చేయగలరు'' అని చెప్పి, పాల కొరత ఎంతైతే ఉందో అంత నీళ్ళను పోసి సరిపెట్టేయండి అని చెప్పాడు. అప్పుడు ఆ జపాన్ వ్యక్తి చాలా వినమ్రతతో, మన భారతీయ్యుని చెవిలో నెమ్మదిగా ఇలా సెలవిచ్చాడు. ''ఇటువంటి విషయాలు నాకు చెబితే చెప్పావుగాని, ప్రజలందరిలో మాత్రం చెప్పకు. ఎందుకంటే వారు ఈ విషయాన్ని విని నిన్ను నరికి పాడేస్తారు'' అని. "Do not pronounce such remedies here. they will murder you" (Weekned review, new delhi, Oct 14th, 1967) ఎందుకంటే, ఏ వ్యక్తి అయితే తినే ఆహారంలో ఈ విధంగా కల్తీచేసే గుణాన్ని కలిగి ఉంటాడో, అటువంటి వ్యక్తి జపాన్ పౌరునిగా ఉండజాలడు. జపాన్ సమాజం ఇటువంటి వాణ్ణి స్వీకరించజాలదు. ఈ చిన్న ఉదాహరణ ద్వారా స్వర్గపు వాతావరణాన్ని కూడా మనం అంచనా వేయగలం. ఎందుకంటే స్వర్గం అనేది సహృదయాలు, **"ఏ వ్యక్తిఅయినా మంచి మనస్సుతో అల్లాహ్ సాన్నిధ్యంలో**

**హాజరైతే తప్ప"-26:89** తృప్తిచెందిన హృదయాలు **"తృప్తి చెందిన ఓ మనసా! పద నీ ప్రభువు సన్నిధికి (నీకు లభించిన సత్ఫలానికి) ఆనందిస్తూ..."-89:27** కలిగిన వారి యొక్క కాలనీ అది. అది సమస్త మానసిక రోగాల నుండి విముక్తి కాబడినవారి యొక్క సమాజం. అందులో ఈ మానసిక రోగాల నుండి పూర్తిగా విముక్తి కాబడిన వారు మాత్రమే నివశింపజేయబడతారు. (Complex free soul)

స్వర్గపు వాతావరణం అంతా కూడా కేవలం దేవుని నామస్మరణతోనే మారుమోగుతుంది. దేవుని గొప్పదనం తప్ప మరొకరి గొప్పదనం ఏ మాత్రం చెల్లదు. కాబట్టి ఈ పరీక్షా లోకంలో ఎవరైతే దైవనామ స్మరణలో అంకితమై ఉన్నారో, ఇంకా ఎవరైతే తమ గొప్పదనాన్ని కాంక్షించరో, వారే ఆ స్వర్గ లోకంలో ప్రవేశించటానికి అర్హతను పొందుతారు. ఆ స్వర్గలోకంలో చెప్పు చేతలలో బేధం ఉండదు. అక్కడ ఎవరూ ఎవరినీ బాధించరు. ఒకరు ఇంకొకరిని దోచుకోవటం ఉండదు. అక్కడ ఎవరూ ఎవరికీ చికాకు తెప్పించరు. కాబట్టి ఎవరైతే ఈ భూలోకంలో ఒక పౌరునిగా ఉన్నతమైన నడవడికను కలిగి ఉంటారో, ఆ వ్యక్తి మాత్రమే ఆ స్వర్గలోకానికి పౌరుడు అవుతాడు. ఆ స్వర్గలోకం సంపూర్ణంగా ఎల్లప్పుడూ అనుకూల పనులతోనే నిండి ఉంటుంది. కాబట్టి ఎవరైతే ఈ పరీక్షా లోకంలో అనుకూల ప్రవర్తనను కలిగి ఉంటారో, ఇంకా ఎవరైతే ప్రతికూల విధ్వంసకర పనులకు దూరంగా ఉంటారో, వారే ఆ స్వర్గలోకపు పట్టణాలలో వసింపచేయటానికి అర్హతను సంపాదించుకుంటారు. ఆ స్వర్గలోకంలో ఉన్నవారు ఇతరుల నుండి ఏవిధమైన ఘర్షణలుగాని, పనికిమాలినవారి నుండిగాని ఎటువంటి ఇబ్బందులు కూడా ఎదుర్కొనరు. కాబట్టి ఎవరైతే ఈ పరీక్షా లోకంలో

ఇతరులను తమ చర్యలతో బాధపెట్టరో, వారే ఆ స్వర్గలోకపు నివాసులుగా నిర్ణయింపబడతారు. ఆ స్వర్గలోకం మూఢనమ్మకాలకూ, అశుద్ధతలకూ, పనికిమాలిన వస్తువులకూ దూరంగా ఉంటుంది. కాబట్టి స్వర్గానికి అర్హత సంపాదించాలంటే, పరీక్షాలోకమైన ఈ ప్రపంచంలో మనిషి పైన చెప్పిన ఈ చెడులకు దూరంగా ఉండాలి.

## F. స్వర్గనివాసుల ఉపమానం

ప్రస్తుత ప్రపంచంలో వృక్షాలు, స్వర్గ నివాసులకు ఉపమానాలు. ఖురాన్ గ్రంథంలో దేవుడు, విశ్వాసాన్ని ఈ వృక్షాలతో పోల్చటం జరిగింది. **"పరిశుద్ధ వాక్కును అల్లాహ్ ఏ వస్తువుతో పోల్చాడో మీరు గమనించటం లేదా? దాని పోలిక ఇలా ఉంది: ఒక మేలుజాతి చెట్టు ఉంది. దాని వేరు భూమిలో లోతుగా నాటుకు పోయింది. కొమ్మలు ఆకాశాన్నంటాయి. ప్రతిక్షణం అది తన ప్రభువు ఆజ్ఞానుసారం తన పండ్లను ఇస్తుంది."-14:24** మనిషి ఉనికిని భూమితో పోల్చటం జరిగింది. దేవుని ఏకత్వాన్ని అంగీకరించటాన్ని ఒక విత్తనంతో పోల్చటం జరిగింది. ఎప్పుడైతే ఒక వ్యక్తి దేవుని ఏకత్వాన్ని అంగీకరిస్తున్నాడో, అప్పుడు అతడు ఈ భూమిలో ఒక మంచి వృక్షం యొక్క విత్తనాన్ని నాటుతున్నట్లు భావించాలి. ఒకవేళ భూమి సారవంతమైనది అయివుంటే, అప్పుడు ఆ విత్తనం మొలకెత్తటం ప్రారంభిస్తుంది. అప్పుడు దాని వేర్లు మనిషి యొక్క అస్థిత్వంలో ప్రవేశించటం ప్రారంభిస్తాయి. అలాగే దాని కొమ్మలు అతని అస్థిత్వపు నలువైపులా ఉద్భవించటం ప్రారంభిస్తాయి. ఎవరైతే ఈ విధంగా పరిపూర్ణ వృక్షంగా తయారౌతారో, వారు ఇక్కడ (స్వర్గంలో) శాస్వతంగా వెలుగొందుతారు. అలాగే ఏ వృక్షాలైతే కేవలం

పొదల మాదిరిగా ఉండిపోతాయో, వాటిని పీకిపారవేయటం జరుగుతుంది. (అంటే అవిశ్వాసులను నరకంలో పారవేయటం జరుగుతుంది అని అర్థం)

ఇతరులకు వ్యతిరేకంగా రచనల, ఉపన్యాసాల ఉధ్యమం నడిపి, ఈ బాహ్య ప్రపంచంలో వృక్షాల వ్యవస్థను స్థాపించే నిమిత్తం విధ్వంసపు తుఫాను లేపటం అనేది ఒక వృక్షానికి (ధర్మపరాయణునికి) తగిన పనికాదు గాడిదలూ, తోడేళ్ళు బహుశా అలా చేయగలవేమో, కాని వృక్షాల పని మాత్రం ఇది కాదు. వృక్షం దానికదే ఒక ఏకీకృత విషయం (Unit). అది ఒక నిశ్శబ్ద ప్రపంచం కలిగి ఉంటుంది. ఒక వృక్షం యొక్క మొత్తం లక్ష్యం ఏమిటంటే, తన నైజంలో దాగి ఉన్న సమస్త అవకాశాలను సద్వినియోగ పరచటం. ఆ వృక్షం భూమి నుండి, గాలి నుండి, సూర్యుని నుండి అలాగే ఈ విశ్వంలో ఉన్న అనేక వాటినుండి దాని ఆహారాన్ని సంపాదించుకుంటుంది. తరువాత తన ఉనికిని ఎంత ఉన్నతంగా స్థాపిస్తుందంటే, దాని వేర్లు భూమి లోతుల్లోకి చొచ్చుకుపోయేలా చేసి, దాని కొమ్మలు ఆకాశాన్ని అంటేలా చేసి, ఒక అర్థవంతమైన నిరుపమాన ఉనికిగా మారిపోతుంది. దాని వేర్లలో కోటానుకోట్ల బ్యాక్టీరియా చేరి, గాలి నుండి (Nitrogen) నత్రజని వాయువును దానికి ఆహారంగా అందిస్తాయి. కాని దానికి ఏమాత్రం కూడా పనివాళ్ళ (Labour) సమస్య తలెత్తదు. ఇంకా ఆ వృక్షం కర్రనూ, ఆకులనూ, పుష్పాలనూ, ఫలాలనూ ఉత్పన్నం చేయటానికిగాను ఒక మహోన్నతమైన కర్మాగారాన్ని తయారు చేసుకుంటుంది. కాని దాని వలన వాతావరణంలో ఏమాత్రం కాలుష్యం ఏర్పడదు సరికదా తిరిగి దాని ‘‘చిమ్నీలు’’ మన ఈ వాతావరణానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను సరఫరాచేసి, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. వృక్షం

అనేది భూమికి అలంకరణలాంటిది. అది అన్ని కాలాలలో తన ఫలాలను ఇస్తుంది. వర్షాలు కురవటానికి కారణం అవుతుంది. భూమి చీలిపోకుండా ఉంచుతుంది. ఇంకా నీడను, కర్రను, ఎరువులను ఇస్తుంది. ఇవన్నీ ప్రసాదించి కూడా ఆ వృక్షం ఏమాత్రం గర్వాన్నిగాని, తలబిరుసుతనాన్ని గాని ప్రదర్శించదు. అది ఈ విశ్వవ్యవస్థలో ఎంత సామరస్యంగా ఉంటుందంటే, తన వలన ఎవ్వరికైనా సరే లాభం మాత్రమే జరగాలి, ఏమాత్రం నష్టం జరగకూడదు అని తపిస్తూ ఉంటుంది. మనిషి ఆ వృక్షంపై రాళ్ళను విసురుతాడు. దానికి బదులుగా ఆ వృక్షం అతనికి తన ఫలాలను కురిపిస్తుంది. మనిషి దానికి కార్బన్‌డయాక్సైడ్ ఇస్తాడు. దానికి బదులు అది జీవవాయువు అయిన ఆక్సిజన్ ప్రసాదిస్తుంది. అది బలంగా నిలబడి ఉన్న గౌరవప్రదమైన ఒక ఉనికి. కాని అది తన నీడను భూమిపై పడవేసి, తన యజమాని అయిన దేవుని యొక్క గొప్పదనాన్ని చాటుతుంది. అది తన ఫలాలను కేవలం తనను ఇష్టపడేవాళ్ళకు మాత్రమే కాకుండా, తనను ద్వేషించేవాళ్ళకు కూడా ప్రసాదిస్తుంది. వృక్షం అనేది తన పసితనంలో ఒక సామాన్యమైన భౌతిక వస్తువు మాత్రమే. కాని దేవుని ఈ సృష్టి నుండి తన ఆహారాన్ని స్వీకరించి, తనకుతాను దైవ నిదర్శనాలలో ఒక నిదర్శనంగా ఈ భూమిపై విరాజిల్లుతుంది.

ఈ ప్రాపంచిక జీవితంలో వృక్షం స్వర్గనివాసులను పోలిఉంది. స్వర్గానికి అర్హులైన సున్నితమైన మనసులు ఎలా ఉండాలో ఆ వృక్షం తెలుపుతుంది. ఆ సున్నితమైన మనసులు కేవలం సర్వేశ్వరుడైన అల్లాహ్ నామస్మరణతో తప్ప మరెవ్వరి నామస్మరణతో కూడా నిండి ఉండవు. వారు గర్వానికి బదులు విధేయతను తమ గొప్పతనంగా భావిస్తారు. వారు ఇతరులకు

లాభదాయకమే తప్ప హానికరం మాత్రం కారు. వారు ప్రతీ నకరాత్మకమైన భావాలకు దూరంగా ఉంటూ, దేవుని భూమిపై ప్రసాంతంగా తిరగాడుతూ ఉంటారు. ఇటువంటి ప్రజలు మాత్రమే ఆ స్వర్గలోకపు కాలనీలలో వశింపజేయబడతారు. ఇటువంటి వారి కొరకు మాత్రమే నాజూకైన, సొగసైన ఆ స్వర్గపు ప్రపంచం నిర్మించబడింది.

పరలోకంలో ఒకవైపు ఈ భూలోకాన్నుండి అన్నిరకాల పరిమితులను తొలగించటం జరుగుతుంది. మరోవైపు అన్నిరకాల చెడు వృక్షాలను (దుర్మార్గులను) ఇక్కడి నుండి తొలగించటం జరుగుతుంది. తరువాత కేవలం మంచి వృక్షాలను (సజ్జనులను) మాత్రమే ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం ఇవ్వటం జరుగుతుంది. అప్పుడు ఈ ప్రపంచం దేవుని యొక్క అనేకనేక అనుగ్రహాలతో స్వర్గపు ప్రపంచంగా మారిపోతుంది. ఒకవైపు భయభక్తులు, మరోకవైపు చెడు వృక్షాల తొలగింపు. దాని తరువాత ఏ ప్రపంచమైతే ఉనికిలోనికి వస్తుందో, అది పచ్చని తోటలతో నిండి ఉంటుంది. దానిని చూసి మనిషి ఏమని భావిస్తాడంటే, అయ్యో! నా ఆస్తినంతటినీ పెట్టుబడిగా పెట్టి దీనిని నేను సంపాదించుకుంటే ఎంత బాగుండునురా దేవా!! అని చాలా బాధపడతాడు.

## 4.ధర్మానికి మూలం ఖురాన్ సున్నత్‌లే గాని చరిత్ర కాదు

ఒకవ్యక్తి బీదల వంశంలో జన్మించాడు. అతడు జీవించటానికి చేయ వలసిన పని ఏమిటంటే, తాను చేసే ప్రయత్నాలపై నమ్మకం ఉంచి, సమాజంలో తన నిజాయితీని, నమ్మకాన్ని ఏర్పరచుకుని తన స్థానాన్ని

నిలుపుకోవాలి. అతడు శ్రమను, నిజాయితీని తన విధానంగా చేసుకున్నాడు అలాగే అతడు విజయాన్ని సాధించాడు. అతడు తన చేతలద్వారా అసాధారణమైన అభివృద్ధిని సాధించాడు. అతడు తన కొరకు చాలా పెద్ద భవనాన్ని నిర్మించుకున్నాడు. పొలాలు, వనాలు సంపాదించుకున్నాడు. వ్యాపారాన్ని స్థాపించాడు. పనివాళ్ళనూ, సహాయకులనూ ఏర్పాటు చేసుకున్నాడు. ఏ వ్యక్తి అయితే తన జీవితాన్ని ఒక సాధారణ శ్రమ, కూలీ పనులతో ప్రారంభించాడో, అదేవ్యక్తి తన జీవితపు చివరి దినాలలో ఒక గొప్పవ్యక్తిగా, సమాజంపై తన ప్రభావం వేసిన వ్యక్తిగా మారిపోయాడు. అతడు తన సంతానానికి హితబోధ చేస్తూ... 'మీరు కూడా నా మార్గంపై నడవాలి' అని చెప్పగా ఆ సంతానం కూడా... 'మీరు చెప్పినట్లుగానే మేము మీ మార్గంపై నడుస్తాము' అని ప్రమాణం చేసారు. అతడు ఒక శాంతి కాముకుడు, నిర్మాణాత్మక స్వభావం కలిగిన వ్యక్తి. అయితే అతని వృద్ధాప్యంలో కొందరు అవినీతిపరులు అతనిని ఒక వాజ్యము (కోర్టు కేసు)లో ఇరికించేసారు. అయితే అతడు ఈ సివల్ మరియు క్రిమినల్ కేసులు నడుస్తుండగానే మరణించాడు.

అప్పుడు అతని పిల్లలు వారసులయ్యారు. ఎక్కడి నుండి అయితే వారి తండ్రి విడిపోయాడో, అక్కడి నుండి వారి ప్రయాణం ప్రారంభమౌతుంది. వారు తమ తండ్రి అనంతర కాలానికి మాత్రమే వారసులయ్యారు తప్ప, తమ తండ్రి యొక్క ప్రారంభపు జీవిత సూత్రాలకు కాదు. శ్రమ మరియు నిజాయితిలు అనేవే జీవితం అనే అర్థం తండ్రి కలిగి ఉండేవాడు. కాని అతని పిల్లలు మాత్రం కేసులను వాదించటం, ప్రత్యర్థులను ఢీకొనటం మాత్రమే జీవితం అని భావించారు. తండ్రి సానుకూల, నిర్మాణాత్మక

పనులలో జీవిత రహస్యాన్ని కనుగొంటే, పిల్లలు మాత్రం ఇతరుల విధ్వంసమే జీవిత పరమార్ధమని భావించారు. తండ్రి మంచి పనులలో, అభివృద్ధి కార్యక్రమాలలో తన మొత్తం జీవితాన్ని గడిపితే, పిల్లలు మాత్రం తాము శత్రువులుగా భావిస్తున్న వారితో జగడమాడుతూ తమ జీవితాన్ని గడిపేస్తున్నారు. చివరికి తండ్రి ఆస్తిని కూడా ఈ పనులలో తగలబెట్టేసారు. చివరకు "మేము తండ్రి యొక్క అడుగుజాడలలో నడవటంలో భాగమే మేము చేసే ఈ ప్రతి కదలిక కూడా" అని భావించటం ప్రారంభించారు.

ఇంచుమించు ఇదే పరిస్థితి ప్రస్తుత కాలపు ఇస్లామియా ఉధ్యమాలది కూడా అయిఉంది. ఇస్లాం యొక్క ప్రారంభం ఏడవ శతాబ్దంలో జరిగి నప్పుడు, ఇస్లాం అంటే దేవునితో సంబంధం, పరలోక భీతి, దైవప్రవక్త యొక్క జీవితాన్ని ఆదర్శంగా భావించి జీవించటం, తమ జీవితాలను పవిత్రంగా తీర్చిదిద్దటం (అంటే దైవదూతల వంటి జీవితం గడపటం) నరకం అంటే భయం, స్వర్గం అంటే ఆశ కలిగి ఉండటం, దైవ దాస్యం, ప్రజలతో న్యాయంగా, వారి శ్రేయోభిలాషిగా ఉండటం అని అర్ధం. ఈ విధంగా ఇస్లాం ఒక చారిత్రక ఘట్టంగా మారి, మొత్తం ప్రపంచంలో ఒక తిరుగులేని శక్తిగా ఆవిర్భవించింది. సుమారు ఒక వేయి సంవత్సరాలు తన సత్తా చాటుతూ కొనసాగింది. అయితే దాని తరువాత దృశ్యం తారుమారు అయింది. ఇతర జాతులు క్రొత్తక్రొత్త శక్తులతో ముందుకు వచ్చి, ముస్లిం సమాజంపై విజయాన్ని సాధించారు. చివరకు ముస్లిం సమాజాన్ని అన్ని రంగాలలో కూడా ఓడించి, పరాజితులను చేసివేసారు.

ఈ దృశ్యం ముస్లింలను ఒక కుదుపు కుదిపేసింది. (షాక్‌కు గురయ్యారు)

దానికి ప్రతిఘటనగానే 19వ శతాబ్దంలో ముస్లిం దేశాలలో ఉధ్యమాలు ఉధ్భవించటం ప్రారంభమయ్యాయి. ఇవి బాహ్యంగానైతే వివిధ పేర్లతో ప్రారంభమయ్యాయి. అలాగే వారి కార్యాచరణ కూడా చాలా వరకు వేరువేరుగానే ఉంది. కాని ఒక విషయం మాత్రం వారందరిలో ఏకాభిప్రాయం కలిగి ఉంది. చాలా వరకు అన్ని ఉధ్యమాలు కూడా ప్రతిఘటనా నైజం ప్రకారమే ఏర్పడ్డాయి. వారందరి లక్ష్యం కూడా ఏదో విధంగా తమ ప్రత్యర్ధులతో ఢీ కొనటమే. ఒకవిధంగా చెప్పాలంటే, వారందరు కూడా "తండ్రి" యొక్క ప్రారంభపు పరిస్థితుల నుండి ప్రభావితమై ఉధ్యమించిన వారు కాదుగాని, "తండ్రి" యొక్క చివరి పరిస్థితుల నుండి ప్రభావితమై ఉధ్యమించిన వారు మాత్రమే. వాళ్ళలో సానుకూల ధృక్పథం జన్మనివ్వలేదు. కాని ప్రతికూల భావోద్వేగాలు వారు ఉధ్యమించటానికి కారణభూతమయ్యాయి. ప్రారంభ కాలపు ముస్లింలు ఇస్లాం అంటే తమ జీవితాలను దైవఇష్ట ప్రకారం నడిపి, మరణానంతర జీవితంలో దేవుడు ప్రసాదించే స్వర్గాన్ని పొందటమే అని భావించేవారు. దానికి బదులుగా ఈనాటి ముస్లింలు ఇస్లాం అంటే, తమ హక్కుల కోసం, డిమాండ్‌ల కోసం ఇతరులతో పోరాడటమే అని భావిస్తున్నారు. ఒకరి దృష్టి ఆకాశ వస్తువులపై ఉండెడిది, మరొకరి దృష్టి ప్రాపంచిక వస్తువులు, ప్రాపంచిక ప్రత్యర్ధులవైపునకు ఉంది. వారిలో కొందరు ఎంత హేతుబద్ధతను పాటించారంటే, ఈ బేధాన్ని ఒప్పుకుంటూనే వారి ఉధ్యమం ముస్లిం సమాజాన్ని రక్షించటానికి ఏర్పడిన ఉధ్యమంగా ప్రకటించారేగాని, ప్రవక్తల ఉధ్యమాన్ని (Mission) పునఃరుజ్జీవంపజేసే ఉధ్యమం అని స్పష్టంగా ప్రకటించలేక పోయారు. అయితే కొందరు ధైర్యవంతులు కూడా ఉన్నారు. వారు ఇంత అధమ స్థితిని ఆమోదించలేదు. వారు ఏ "విప్లవ"

లక్ష్యంతో బయలుదేరారో, అదే ఇస్లాం యొక్క అసలైన శాశ్వతమైన లక్ష్యం అని, సమస్త ప్రవక్తలు కూడా అసత్య బలగాలతో పోరాడి, ఇస్లామీ రాజ్యం స్థాపించటానికి వచ్చారు అని ప్రకటించటం ప్రారంభించారు. ఈ విధంగా శాంతియుతమైన ధర్మం ఈ క్రొత్త నిర్వచనపు చట్రంలో పడి, యుద్ధాల ధర్మంగా మారిపోయింది. స్వీయ సంస్కరణపై ఉండవలసిన ఆతృత, బాహ్య విప్లవం కోసం ఉండే ఆతృతగా మారిపోయింది. అందుకే ఆ ‘‘తనయులకు’’ సమయానుకూలమైన, సందర్భానుసారంగా అనుస -రించవలసిన ‘‘తండ్రి’’ యొక్క ఆ మాట కనుమరుగై కేవలం వాజ్యం (కోర్టు కేసు వాదించటం) మాత్రమే వారి జీవిత ధ్యేయంగా మారిపోయింది. చివరకు ఇదే అసలైన ధర్మంగా కూడా మారిపోయింది. దేనిపైనైతే దేవుని వద్ద స్వర్గ-నరకాల తీర్పు ఆధారపడి ఉన్నదో.

ఇస్లాం ప్రస్తుత చరిత్ర యొక్క పెద్ద సమస్య ఏమిటంటే, ముస్లింలు ఇస్లాం పేరుమీద ఆత్మాహుతి చేసుకుంటున్నారు, కాని వారు ఇస్లాంకు చాలా దూరంగా ఉన్నారు. వారు దేవుని పేరుమీద జేజేలు కొడుతున్నారు. కాని వారు ఇంకనూ దేవుని పరిచయాన్నే తెలుసుకోలేదు. ఇస్లాం పేరుతో ఎన్నో ఉధ్యమాలు ఉనికిలోనికి వచ్చాయి. వచ్చి, ఏదో ఒక ఊహాత్మకమైన శత్రువును తయారుచేసుకుని, దానితో పోరాడటమే అసలైన పని అని భావిస్తున్నాయి. ఈ విధంగా పోరాడటాన్ని ధర్మానికి మరియు సంఘానికి సంబంధించిన కర్తవ్యంగా భావిస్తున్నాయి. ఒకడు అంతర్జాతీయ వలసవాద (కొలనియలైజేషన్‌కు )వ్యతిరేక ఘర్షణలో మునిగి ఉంటే, మరొకడు అధిక సంఖ్యాక ముస్లిమేతరులకు వ్యతిరేకంగా నిరసనా రాజకీయ్యాలు నడుపు తున్నాడు. మరొకడు తన దేశపు ముస్లిం పాలకులను అధికారం నుండి

తొలగించి వారినీ, వారి సహచరులను కాల్చిపారవేయటం ద్వారా స్వర్గపు సువాసనలను పీలుస్తున్నాడు. పోరాటయుతమైన ధర్మం అయితే అందరికీ అర్థమౌతుంది. కాని సరియైన, సత్యమైన ధర్మం దేన్నయితే దేవుడు తన ప్రవక్త ద్వారా పంపించాడో, అది మాత్రం ఎవ్వరికీ అర్థం కావటంలేదు. దీనికి కారణం ఏమిటంటే, పైన ప్రస్తావించుకున్న ఉదాహరణ ప్రకారం-ప్రజలు తమ ధర్మపరిజ్ఞాన ఆరంభాన్ని "వాజ్యాన్ని (కోర్టు కేసును) వాదించటం" అనే వేదిక నుండి ప్రారంభించారే గాని, శ్రమ మరియు నిజాయితీ అనే వేదిక నుండి తమ ఆలోచనను (ధృక్పధాన్ని) ప్రారంభించ లేకపోయారు. ఇదీ! ఆధునికి కాలంలో ఇస్లాంకు అసలైన ఒక పెద్ద సమస్యగా తయారయ్యింది.

ఈ పరిస్థితి యొక్క అన్నిటికంటే పెద్ద నష్టం ఏమిటంటే, మనిషి ధర్మాన్ని అనుసరిస్తున్నప్పటికీ, ఆ ధర్మం అసలు ఏదైతే కోరుకుంటుందో దానినే అతడు పొందలేకపోతున్నాడు. దాని పర్యావసానంగా ధర్మపరాయణత అనేది ఒక బాహ్యాపరమైన మార్పుకు సంబంధించిన ప్రక్రియగా మారిపోయింది. వాస్తవానికి ధర్మ పరాయణత అనేది ఒక అంతర్గత మార్పునకు సంబంధించిన ప్రక్రియ (స్వయం ప్రక్షాళన/వ్యక్తిత్వ వికాశం), మంచి నడవడిక అని అర్థం. అలాగే చాలా మంది తమ ఆత్మపరిశీలన చేసుకోవాలని భావించటం లేదు. కాని ఇతరుల విషయంలోనైతే వాడివేడి చర్చలు మాత్రం జోరుగా సాగిస్తారు. ఇంకా తన ప్రక్కనే ఉన్న ఒకవ్యక్తిపై దౌర్జన్యం జరుగుతుంటే, కనీసం దాని సమాచారం కూడా ఉండదు. కాని ఎక్కడో దూరంగా జరిగే సంఘటనల సమాచారమైతే చాలా వరకు తెలుసు కుంటాడు. ఇంకా అక్కడి వారితో ఫోనులో సంబంధాలను కలుపుకొని,

విమానం ఎక్కి అక్కడ వాలిపోతాడు. ఇలాంటి వారికి ఆత్మ ప్రాధాన్యత గల పనులలో ఏమాత్రం శ్రద్ధ ఉండదు. కేవలం పత్రికల ద్వారా తమ పేరు ప్రతిష్టలు వచ్చే పనులలోనే శ్రద్ధ చూపుతారు. ఈ విషయంలో ఒకరిని మించి మరొకరు పోటీ పడతారు. అంతేగాని తమలో దాగిఉన్న చెడుతో పోరాడాలని వారికి ఏమాత్రం స్పృహ ఉండదు. కాని బయట జరుగుతున్న చెడుల విషయంలో మంచి మంచి ప్రసంగాలు, ప్రకటనలు ఇవ్వటానికైతే మాత్రం ఏమాత్రం వెనకాడరు. దానంతటికీ కారణం, కేవలం వారు ధర్మాన్ని సరిగా అర్థం చేసుకోకపోవటమే.

## 5. ఇస్లామీ జిహాద్ అంటే ఏమిటి?

జిహాద్ అనే దానిని ఇస్లాంలో గొప్ప ఆరాధనగా పేర్కొనటం జరిగింది. అందుకే ప్రతి ఒక్కడు కూడా తమ పరిశ్రమను మహోన్నత కార్యంగా చెప్పుకోవటానికిగాను జిహాద్ అనే పేరును వాడుకుంటున్నాడు. ఒకడు ముస్లిం సమాజపు భౌతిక హక్కుల కోసం ఇతర జాతులతో నిరసన ప్రదర్శనల, డిమాండ్ల పోరాటం చేస్తూ, దానికి ఇస్లామీ జిహాద్ అని అంటే, మరొకడు తన జాతి స్వతంత్రానికి మరియు దేశాన్ని విడిపించటానికి ఇస్లామీ జిహాద్ అని అంటాడు. అలాగే ఇంకొకడు దేశంలో ఇస్లామీ పరిపాలనను స్థాపించటానికిగాను ముస్లింలలో హత్యలు, రక్తపాతం సృష్టించడాన్ని జిహాద్ అంటాడు. ఇంకొకడు ధర్మవిరుద్ధ (బిద్అత్) కార్యాలకు, దైవేతరారాధనా పద్ధతులకు వ్యతిరేకంగా వాదోపవాదాలు, నినాదాలు చేయటమే జిహాద్ అని అంటాడు. ఇంకొకడు పర్యటనలు, ఉపన్యాసాల ప్రదర్శన చేస్తూ, ముజాహిదే ఇస్లాం (ఇస్లాం కొరకు పాటు

పడేవాడు)గా బిరుదును పొందుతున్నాడు. అలాగే మరొకడు ఇస్లాంను ప్రాపంచిక హంగామాలకు మకుటంగా చేసి దానిని జిహాద్ అంటున్నాడు. కాని పైన చెప్పిన ఈ సమస్త నిర్వచనాలు కూడా జిహాద్ అనే పదానికి తప్పుడు అర్థాన్ని ఇచ్చి స్వంత ప్రయోజనాల కొరకు ఉపయోగించుకుంటున్న పరిస్థితులే. ఇవి ఏమాత్రం ఇస్లామీ జిహాద్ కావు. కాని జిహాద్ పేరుతో ఇస్లాంను హత్య చేయటం మాత్రమే. ఇది స్వతహాగా దైవ మార్గానికి వ్యతిరేకంగా చేసే జిహాద్ మాత్రమే తప్ప, దైవ మార్గంలో జిహాద్ మాత్రం కాదు.

జాతుల, దేశాల యొక్క పిలుపు ఇస్లాం దృష్టిలో అజ్ఞానపు పిలుపుగా పరిగణింపబడుతుంది. అటువంటప్పుడు దానిని ఇస్లామీ జిహాద్ అని ఎలా చెప్పగలం? ముస్లింల కొరకు ఇతర జాతులు సందేశ గ్రహీతల స్థానాన్ని కలిగి ఉన్నారు. అలాంటప్పుడు సందేశ గ్రహీత జాతులతో ప్రాపంచిక ప్రయోజనాలను అర్థించటం సరాసరి ప్రవక్తల సాంప్రదాయానికి పూర్తిగా విరుద్ధమైన విషయం. ఇటువంటి సందర్భంలో ఈ విధమైన హక్కుల పోరాట ఉధ్యమాలను నడపటం ఎలా జిహాద్ అవుతుంది? వాదోపవాదాలు, అరోపణలు ఇస్లాం ధర్మంలో స్పష్టంగా నిషేధించబడ్డాయి. కేవలం వివేకంతో, హితోపదేశంతో మాత్రమే సందేశాన్ని ఇచ్చే ఆజ్ఞ ఇవ్వబడింది. అటువంటప్పుడు వాదోపవాదాల, ఆరోపణల ఒరవడిని స్థాపించటం ఏవిధంగా దైవ సమ్మతమైన జిహాద్ అవుతుంది? ఇస్లాం పేరుతో సదస్సులు, ర్యాలీల హంగామా సృష్టించటం, అలాగే ప్రాపంచిక ప్రయోజనాల కోసం ఉధ్యమాలు నడపటం ప్రవక్త మరియు ప్రవక్త అనుచరుల పద్ధతికి పూర్తి వ్యతిరేకమైన విషయం. అటువంటప్పుడు ప్రవక్త

ఆచరణకు వ్యతిరేకమైన పనులు ఏవిధంగా ఇస్లామీ జిహాద్‌గా పిలువబడుతుంది? ముస్లింల మధ్య పరస్పర ఝగడం ఎట్టి పరిస్థితులలో కూడా ఆమోదయోగ్యం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఏకాభిప్రాయం ఏమిటంటే, ముస్లిం పాలకులకు వ్యతిరేకంగా కుట్రలు పన్నటం, మరియు వారిని అధికారం నుండి తొలగించి, యుద్ధం చేయటం అనేది నిషేధం. ఒకవేళ వారి కట్టడం (ప్రభుత్వం) ప్రజలపై బలవంతంగా రుద్దబడిందైనా సరే. అలాగే ముస్లిం పాలకులు దుర్మార్గులు, దుష్టులు అయినా సరే. (ఇమాం నూరి, షరే ఇస్లాం). ఇటువంటి పరిస్థితులలో ''దుష్ట'' పరిపాలకులను తొలగించే పేరుతో ముస్లిం సమాజాన్ని రెండు వర్గాలుగా చీల్చి, పరస్పరం ఒకరికి వ్యతిరేకంగా మరొకరిపై యుద్ధం చేయటం ఏవిధంగా దైవమార్గంలో జిహాద్ చేయటం అవుతుంది? ఒక హదీసు ప్రకారం ''దుర్మార్గపు రాజు సమ్ముఖములో సత్య వచనాన్ని (కలిమాయే హఖ్) చెప్పటాన్ని ఉన్నతమైన జిహాద్‌గా పేర్కొనటం జరిగింది. అంటే ఆ పాలకుని ముందు ఒక సత్యవాక్కు చెప్పాలేగాని, అతనిని పరిపాలన నుండి తొలగించటానికిగాను ఒక ఉధ్యమాన్ని నడపమని కాదు.

జిహాద్ అంటే అరబీ భాషలో ఈ విధంగా ఉంది: సంపూర్ణంగా కృషి చేయుట, మొత్తం బలాన్ని ఉపయోగించుట. ఈ పదం సాధారణంగా ఎప్పుడు చెప్పబడుతుందంటే, ఒక లక్ష్యసాధన కోసం తన మొత్తం కృషిని ధారపోసినప్పుడు. ఖురాన్‌లో *''అఖ్‌సమూ బిల్లాహి జహ్‌ద ఐమానుహుం''* జహద (అంటే, చాలా బలంగా ప్రమాణం చేయటం/ఒట్టు వేయటం) అలాగే, 31:15లో *''వఇన్ జాహదాక అలా అన్ తుష్‌రిక బి''* జహద (అంటే దైవేతరారాధన పద్ధతిపై స్థిరంగా ఉండటానికి తీవ్ర కృషిచేయటం)

ఇంకా 29:69లో “జాహదూ ఫీనా” (అంటే దేవుని కొరకు విపరీతమైన శ్రమలను సహించటం) ఇంకా 9:79లో “లా యజిదూన ఇల్లా” (జుహ్'ద అంటే కష్టార్జితం) ఈవిధమైన పదప్రయోగాల నుండి ఇస్లామీ జిహాద్ లేక దైవమార్గంలో జిహాద్ యొక్క అర్థాన్ని తెలుసుకోగలం. దీని అర్థం ఏమిటంటే, దైవ దర్మాన్ని అనుసరించిన తరువాత దైవధర్మానికి అవసరమైన మొత్తం శ్రమను బలాన్ని అతని మార్గంలో ధారపోసెయ్యాలి.

దైవ ధర్మం అంటే ఏమిటి? అంటే, మనిషి దైవాన్ని సృష్టికర్తగా, తన యజమానిగా మరియు తన ఆరాధ్యునిగా అంగీకరించాలి. ఇంకా తన ప్రేమలో, ఈ విశ్వంలో దేవునితో పాటు ఇతరులెవ్వరినీ సాటి కల్పించ కూడదు. కేవలం దేవునితోనే భయము కలిగి అతని మీదనే అన్ని రకాల నమ్మకాలను కలిగి ఉండాలి. ఈవిధంగా ఎప్పుడైతే మనిషి తన మనస్తత్వం లోనే దైవాన్ని ప్రతిష్టించుకుంటాడో, అప్పుడు ఆ మనిషిలో ఒక క్రొత్త తరహా జీవితం ఉనికిలోనికి వస్తుంది. అప్పుడు అతను ఏదైతే దైవ ప్రవక్త ద్వారా పొందాడో ఆ ఆజ్ఞలను అన్నిటికంటే అధికంగా శిరసావహించటానికి సిద్ధమయిపోతాడు. ఇంకా అతడు దైవం తరుపున లభించే గౌరవాన్ని, అలాగే సంతోషాన్ని మాత్రమే అసలైన విజయంగా బావిస్తూ, ప్రాపంచిక విజయం అప్రధానంగా మారిపోతుంది. దైవం మరియు అతని ప్రవక్త చూపించిన మార్గంపై నడవటాన్ని స్వర్గం వైపునకు నడవటంగా భావిస్తాడు. దైవం మరియు ఆయన ప్రవక్త చూపించిన మార్గానికి వ్యతిరేకంగా ఉండే మార్గంపై నడవటం నరకం యొక్క అగ్నిజ్వాలల వైపునకు పరుగెత్తటం లాంటిది అని భావిస్తాడు. అతని ప్రాధాన్యతల కేంద్రం దేవుడు అయిపోతాడు. అతని ఆరాధనలు కేవలం దైవం కొరకు అయిపోతాయి.

అతడు తన ఆలోచనలలో మరియు వ్యవహారాలలో దేవుడు నిషేధించిన, అనుమతించిన వాటికి ప్రాధాన్యత ఇస్తాడు. అప్పుడు దేవుడు తన కీర్తితో మరియు శక్తితో అతని సంరక్షకునిగా మారిపోతాడు. అతని సంరక్షణలోనే అతడు తన పూర్తి జీవితాన్ని గడుపుతూ చివరకు మరణానంతరం దేవుని సన్నిధికే చేరిపోతాడు.

ఈ ప్రపంచం పరీక్షా స్థలం. ఇక్కడ మనిషి ఎల్లప్పుడూ తీవ్రమైన మానసిక ప్రేరణలకు ప్రభావితుడవుతూనే ఉంటాడు. అంతే కాకుండా ఈ ప్రపంచంలో చాలా మంది దుష్టుల, అసత్యవాదుల ప్రభావం కూడా ఉంటుంది. ఇటువంటి పరిస్థతులలోనే ఒక బలమైన అవసరం ఏర్పడుతుంది. ఆ అవసరమే జిహాద్ అంటే. మనిషికి అన్నిరకాల (దుష్ట) ప్రేరణలనుండి, అడ్డంకుల నుండి ఎదురీదుతూ, ధర్మంపై స్థిరంగా ఉండవలసి వస్తుంది. ఇంకా అతనికి దైవరాహిత్యమైన ప్రపంచంలో ఉంటూ, దైవభక్తి పరాయణతతో జీవితం గడపవలసి ఉంటుంది. తనకు తాను ధర్మపరాయణునిగా మారటానికి ముజాహిద్‌గా (తనతోతాను ఘర్షణ పడేవానిగా) మారవలసి ఉంటుంది. ధర్మంపై స్థిరంగా ఉండటానికి అసాధారణమైన ప్రయత్నాల యొక్క పేరే జిహాద్ అంటే.

ఖురాన్‌లో ఇస్లామీ జిహాద్ యొక్క పదం మూడు సందర్భాల కొరకు వాడబడింది. 1.స్థిరంగా ఉండటం, 2.సందేశ పరిశ్రమ, 3.దైవ మార్గంలో యుద్ధం. మొదటి రకం జిహాద్‌లో వచ్చే విషయాలు ఏవంటే, దైవధర్మాన్ని అనుసరించటంలో ఏ బాధలైతే వస్తాయో, వాటిని సహిస్తూ, దైవధర్మంపై స్థిరంగా ఉండటం, ఆస్తిపాస్తులు, ధనం మొదలైనవి పోయినప్పుడు దానిని

సహించటం, గౌరవంగాని, హోదాగాని పోతున్నప్పటికీ, దానిని ఒప్పుకోవటం శారీరక బాధలు వస్తే, వాటిపై సహనం వహించాలి. మనస్సుని ఆపాలన్నా, లేక దానిని అణచి ఉంచాలన్నా సంకోచించకూడదు. పరిస్థితుల ప్రభావం ఎంత ఉన్నప్పటికీ మనిషి సత్యమార్గం నుండి ఎట్టిపరిస్థితులలో కూడా తప్పిపోకూడదు. ఈ విషయం ఖురాన్‌లో **"ఎవడైనా అల్లాహ్‌ను కలిసే ఆశను కలిగి ఉంటే, (అతడు తెలుసుకోవాలి) అల్లాహ్ నిర్ణయించిన సమయం త్వరలోనే రానున్నదనీ, అల్లాహ్ అన్నీ వింటాడనీ, అన్నీ ఎరుగుననీ, ఏ వ్యక్తి అయినా అల్లాహ్ మార్గంలో తీవ్రంగా పరిశ్రమిస్తే అతడు తన మేలు కొరకే అలా చేస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ సకల లోకాలలోని వారి అక్కర ఎంతమాత్రం లేనివాడు. విశ్వసించి, మంచి పనులు చేసేవారి పాపాలను మేము వారినుండి తొలగిస్తాము. వారికి తాము చేసిన ఉత్తమ కర్మలకు ప్రతిఫలం ఇస్తాము"-29:5-7**

ఈ జిహాద్‌కు యుద్ధ మైదానంతో ఏమాత్రం సంబంధం లేదు. ఈ జిహాద్ జీవితపు అన్ని రంగాలలో, అన్ని వేళలా చేసే జిహాద్. ఈ సందర్భంగా హసన్ బస్రీ ఇలా అన్నారు: *"మనిషి ఎల్లప్పుడూ ముజాహిద్‌గా ఉంటాడు. వాస్తవానికి అతడు ఏనాడూ ఎవరిపై కూడా కత్తి ఎత్తడు"*

-(తఫ్సీర్ ఇబ్నె కసీర్, సంపుట 3, పేజి:29)

జిహాద్ యొక్క రెండవ రకం ఏమిటంటే, దైవ సందేశాన్ని ప్రజల వద్దకు చేర్చటం. ఈ జిహాద్ కష్టతరమైన కార్యం. ఇంకా దానిని తీవ్రమైన పరిశ్రమతో నిర్వర్తించవలసి ఉంటుంది. అందుకే ఈ సందేశ కార్యాన్ని జిహాద్ అని చెప్పటం జరిగింది. ఈ విషయంలో ఖురాన్ **"ఒకవేళ మేము కోరినట్లైతే, ఒకొక్క ఊరిలో ఒకొక్క హెచ్చరిక చేసేవాణ్ణి ప్రభవింపజేసి ఉండేవారమే. కనుక ప్రవక్తా! అవిశ్వాసుల మాటను ఎంతమాత్రం నమ్మకు. ఈ**

**ఖురాన్ ద్వారా వారితో మహత్తరమైన పోరాటం జరుపు"-25:51-52**

ఈ సందేశ ప్రచారం ముస్లిం సమాజం యొక్క అసలైన బాధ్యత. ప్రవక్త ముహమ్మద్ వారు చివరి దైవ ప్రవక్త. ఆయన తరువాత ఇక దైవ ప్రవక్తలు ఎవరూ రారు కాబట్టి, ఆ దైవ సందేశ బాధ్యత ముస్లిం సమాజంపై పెట్టబడింది. కాబట్టి ముస్లిం సమాజం ఈ ప్రపంచంలో ఉన్న సమస్త జాతులకు దైవ సందేశాన్ని అందించాలి. ఈ సందర్భంగా అన్ని రకాల శ్రమలను సహిస్తూ, సమయాన్ని, ధనాన్ని మొదలు తమ అస్తిత్వాలను, ప్రాణాలను కూడా ఈ మార్గంలో సమర్పించుకోవాలి. ఈ విషయంలో ఖురాన్ **"అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయండి, జిహాద్ చేయవలసిన విధంగా. ఆయన మిమ్మల్ని తన సేవకై ఎన్నుకున్నాడు. ధర్మంలో మీకు ఏ ఇబ్బందినీ ఉంచలేదు. మీ తండ్రి ఇబ్రాహీం ధర్మంపై స్థిరంగా ఉండండి పూర్వం కూడా అల్లాహ్ మీకు "ముస్లిం" (విధేయుడు) అనే పేరునే పెట్టాడు. ఇందులో (ఖురాన్‌లో) కూడా (మీ పేరు ఇదే). దైవ ప్రవక్త మీ విషయంలో సాక్షిగా ఉండటానికి మరియు మీరు ప్రజల విషయంలో సాక్షిగా ఉండటానికి. కనుక నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి, అల్లాహ్‌తో గట్టి సంబంధం కలిగి ఉండండి. ఆయన మీకు సంరక్షకుడు, ఎంతో మంచి సంరక్షకుడు, ఎంతో మంచి సహాయకుడు"-22:78**

జిహాద్‌లో మూడవ రకం, దైవ మార్గంలో యుద్ధం (ఖితాల్). దైవ విశ్వాసులు సత్యతిరస్కారుల నుండి ఎదురయ్యే అనేక బాధలను సహిస్తారు. వారు అన్ని రకాల శ్రమలను ఓర్చుకుంటూ దైవ సందేశ కార్యక్రమాన్ని కొనసాగుస్తూ ఉంటారు అయితే కొన్ని సందర్భాలలో ఈ సత్యతిరస్కారులు తాము పెట్టే ఇబ్బందులనూ, బాధలనూ అధికం చేయటమే కాక, యుద్ధ వాతావరణాన్ని తెచ్చి నిలబెట్టేస్తారు. ఈ విధంగా

ఎప్పుడైతే యుద్ధం వారి తరుపునుండే ముందుగా ప్రారంభమౌతుందో, **"తొలిసారి మీపై కయ్యానికి కాలు దువ్వింది కూడా వారేకదా!"-9:12** జిహాద్ అనగా అవిశ్వాసులతో యుద్దం చేయటం, ఎప్పుడైతే వారు హద్దులు మీరి వస్తారో, అప్పుడు (అల్ తరరీద్) ఈ ఇస్లాం అనుయాయులు తమ బలాన్ని, సామాగ్రిని, అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, విజయాన్ని సాధిస్తామని భావించిన తరువాత అవిశ్వాసుల సవాలును స్వీకరించి, యుద్ధమైదానంలో వారికి జవాబు ఇవ్వటం జరుగుతుంది. ఈ యుద్ధం విశ్వాసుల కొరకు సామాన్యమైన యుద్ధం కాదు. ఇది వాస్తవానికి విశ్వాసులు సహనం, స్థిరత్వం కలిగి ఉంటారో లేదో అని పరీక్షించే నిమిత్తం పరిస్థితులకు అనుగుణంగా ఎప్పుడైనా ఏర్పడే ఒక విషయం మాత్రమే. విశ్వాసులు తమ విశ్వాసంపై స్థిరంగా ఉంటూ అలాగే తమ సందేశ బాధ్యతను నిర్వర్తిస్తూ, ప్రారంభం నుండి కూడా ఒక ''యుద్ధం'' చేస్తూనే ఉన్నారు. ఈ యుద్ధం ప్రాధమికంగా తమ మనస్సులో ఉద్భవించే చెడులతో, షైతాన్ ప్రేరేపిత ఉద్రేకాలతో, అలాగే చుట్టుప్రక్కలా ఉత్పన్నమయ్యే వ్యతిరేకతలతో జరుగుతూనే ఉంటుంది. సాధారణ మాటల్లోనైతే దానిని సహనం అంటారు. ఈ సహనం మరియు పరస్పర సహనోపదేశం ఎప్పుడైతే ఒక సందర్భంలో తీవ్రరూపం దాల్చుతాయో, దానినే జిహాద్ అంటారు. ఇది విశ్వాసానికి, మరియు సత్య మార్గంపై స్థిరత్వానికి అగ్ని పరీక్షలాంటిది. అందుకే ప్రవక్త (సఅసం) వారు ఇలా అన్నారు: ''శతృవుతో యుద్ధం చేసే కాంక్షను కలిగి ఉండకండి. ఒకవేళ యుద్ధమే గనుక తప్పని పరిస్థితులలో చేయవలసి వస్తే, అప్పుడు సంపూర్ణ సన్నాహాలతో ఎదుర్కోండి'' అని.-(బుఖారీ) యుద్ద రంగంలో జరిగే జిహాద్ విషయంలో ఖురాన్ ఈ విధంగా చెబుతుంది. **"బయలు దేరండి, తేలికగానైనా**

**సరే, బరువుగానైనా సరే. అల్లాహ్ మార్గంలో పోరాడండి మీ సంపదలతోనూ, మీ ప్రాణాలతోనూ. ఇదే మీకు శ్రేయస్కరం, మీరు గనుక తెలుసుకుంటే”-9:41**

హదీసు ప్రకారం అయిష్టములతో కప్పి వేయటం జరిగింది. ఒకవ్యక్తి స్వర్గం వైపునకు తన ప్రయాణాన్ని ప్రారంభించినట్లైతే, అతనికి ఎన్ని ప్రతికూల పరిస్థితులు అలాగే అడ్డంకులు ఎదురవుతాయి. ఇటువంటి కష్టాలను, అయిష్టాలను దాటి, తన ప్రయాణాన్ని సాగించే సందర్భంలో ఏ శ్రమనైతే ధారపోయాలో దాని పేరే జిహాద్ అంటే. ఒకవ్యక్తి ఎప్పుడైతే తాను రూపొందించిన రూపాన్ని (డిజైన్ను) పగలగొట్టి, సత్యాన్ని అనుసరించినట్లైతే అప్పుడు అతడు జిహాద్ చేస్తున్నట్లు. ఎప్పుడైతే అతను తనకు బదులుగా ఇతరుల శ్రేయాన్ని కాంక్షించే సందర్భంలో తన అహాన్ని చిదగ్గొడతాడో, అప్పుడు అతను జిహాద్ చేస్తున్నట్లు. ఎప్పుడైతే అతను అగోచర లాభాన్ని పొందే సంతోషంలో బాహ్యాపరమైన గౌరవాన్ని మరియు లాభాన్ని త్యాగం చేస్తాడో, అప్పుడు అతను జిహాద్ చేస్తున్నట్లు. ఎప్పుడైతే అతడు ఒక గొప్ప మాటకారి అయినప్పటికీ, దేవునిపై ఉన్న నిష్టతో తన నోటిని అదుపులో ఉంచు కుంటాడో అప్పుడు అతడు జిహాద్ చేస్తున్నట్లు. ఎప్పుడైతే అతడు దేవుని కొరకు కీర్తి ప్రతిష్టల మార్గాలను విడిచిపెట్టి సామాన్య మార్గాలను తన కొరకు ఇష్టపడతాడో, అప్పుడు అతడు జిహాద్ చేస్తున్నట్లు. ఈ విధంగా మనిషి తన మొత్తం జీవితాన్ని సౌకర్యాలకు, సౌఖ్యాలకు బదులు కష్టనష్టాలకు ప్రాధాన్యతను ఇస్తాడు. అతడు తన అహానికి ఆహారం ఇవ్వటానికి బదులు దానిచే ఉపవాసం పెట్టిస్తాడు. అతడు నష్టాలను లెక్కచేయటానికి బదులు వాటిని దాటిపోవటానికి (సహించటానికి) తన పూర్తి బలాన్ని ఉపయోగిస్తాడు. ఇదే అసలైన జిహాద్. దీనిని ఒక విశ్వాసి తన మొత్తం జీవితంలో కొనసాగిస్తాడు. ఈ విధమైన

-టువంటి తీవ్ర పరిశ్రమలో సందర్భానుసారమైన ఒక ఘటన మాత్రమే దైవమార్గంలో యుద్ధం అనేది. అయితే జిహాద్ మరియు యుద్ధంలో ఉన్న వ్యత్యాసం ఏమిటంటే, జిహాద్ అనేది ప్రతి సందర్భంలోనూ, ప్రతి దైవ దాసుడూ తన జీవిత కాలం మొత్తంలో కొనసాగించవలసిన కార్యం. యుద్ధం అయితే ఒక ప్రత్యేక సందర్భంలో అలాగే కొన్ని ప్రత్యేకమైన షరతుల నిర్ణయంతో చేయబడుతుంది. ఇటువంటి ప్రత్యేక సందర్భాలు, ప్రత్యేకమైన షరతులు ఏవీలేకుండా జిహాద్ పేరుతో చేసే ఏ యుద్ధం అయినా సరే అది జిహాద్ అవ్వదు సరికదా, అది కేవలం కల్లోలం మాత్రమే అవుతుంది. ఇటువంటి కల్లోలంతో దేవునికి గాని, అతని ప్రవక్తకు గాని ఏమాత్రం సంబంధం లేదు.

దైవభక్తి పరాయణత లేని ప్రపంచంలో, దైవభక్తి పరాయణతగల వారిగా మారే కృషినే జిహాద్ అంటారు. ఒకవైపు తన మనస్సు అలాగే షైతాన్ యొక్క దుష్ట ప్రేరణలనుండి రక్షింపబడి, మరొకవైపు తనకు బాహ్యంగా ఎదురయ్యే అడ్డంకులను ప్రతిఘటిస్తూ, తన ప్రభువు వైపునకు తన ప్రయాణాన్ని కొనసాగించటమే జిహాద్ అంటే. ఉపద్రవాలతో నిండివున్న ఈ ప్రపంచంలో ఒక దైవ దాసుడు తన ప్రభువు యొక్క మార్గంలో నడవటానికి ఏ కృషి అయితే చేస్తాడో, ఆ కృషినే జిహాద్ అంటారు. ఆ ఉపద్రవం అనేది బహుశా ఒకప్పుడు స్వతహాగా ఆ మనిషి యొక్క ఆంతర్యం నుండి అయిన సరే రావచ్చు, లేదా మరోకప్పుడు అతనికి బయటి నుండైనా సరే రావచ్చు.

కొందరి దృష్టిలో జిహాద్ అంటే, తమ కాలపు పరిపాలకులతో యుద్ధం

చేసి పరిపాలనా పగ్గాలను వారినుండి స్వాధీనం చేసుకొని ఈ భూమిపై ఇస్లాంను ఒక "సంపూర్ణ రాజ్య వ్యవస్థగా" స్థాపించటమే అని అర్థం. కాని ఈ విధమైనటువంటి భావనకు ఇస్లాంతోగాని, జిహాద్‌తోగాని ఎటువంటి సంబంధం లేదు. ఖురాన్ మరియు హదీసుల మొత్తం భాండాగారంలో కనీసం ఒక్కగాని ఒక్క వాక్యమైనా సరే ఈవిధమైన విప్లవాత్మక జిహాద్‌కు సంబంధించినది మనకు దొరకదు. ఖురాన్ గ్రంథం ప్రకారం దేవుడు కోరుకునేది ఏమిటంటే, మనిషి అనేవాడు దైవంపై విశ్వాసాన్ని, అలాగే సద్వర్తననూ తన జీవితంలో పాటించాలి అనేదే. ఎప్పుడైతే ఈవిధమైన సచ్ఛీలుర యొక్క ఒక సమాజం ఏర్పడుతుందో, అప్పుడు వారికి బహుమాన రూపంలో ఈ భూమిపై అధికారాన్ని కూడా ప్రసాదించటం జరుగుతుంది. ఈ విషయం ఖురాన్‌లో **"మీలో విశ్వసించి మంచి పనులు చేసేవారికి అల్లాహ్ చేసిన వాగ్దానం ఏమిటంటే, ఆయన వారిని, వారికి పూర్వం గతించిన ప్రజలను చేసిన విధంగా భూమిపై ఖలీఫాలు (ప్రతినిధులు)గా చేస్తాడు..."-24:55** కాని ఈ సిద్ధాంతం (ఇస్లామీ రాజ్యస్థాపనే జిహాద్ అని భావించే సిద్ధాంతం) తాను (ఒక విశ్వాసి) నిర్వర్తించవలసిన పనిని విడిచిపెట్టి, దేవుడు నిర్వర్తించవలసిన పనిలో వ్రేలు పెట్టాలని భావిస్తుంది.

ఈ సిద్ధాంతం ఇస్లాం యొక్క మొత్తం వ్యావహారాన్నే తిరగ గొట్టేస్తుంది. ఇది ఇస్లాంను ఆచరణాత్మకంగా ఒకవిధమైన రాజకీయ చర్యకు మకుటంగా మార్చివేస్తుంది. ఉదాహరణకు కమ్యూనిజం. వాస్తవానికి ఇస్లాం కాంక్షించేది - మానవుని యొక్క సమస్త కృషి, పరిశ్రమ యొక్క దృష్టి కేవలం పరలోకంపై మాత్రమే ఉండాలనేది. మానవులందరూ రాబోయే ఆ ప్రపంచం వైపునకు శ్రద్ధ చూపాలనేదే. కాని ఈ సిద్ధాంతం మానవుల కృషి, పరిశ్రమను ఈ ప్రస్తుత ప్రపంచం వైపునకు శ్రద్ధ చూపేలా

చేసేస్తుంది. దీని పర్యావసానంగా పరలోకపు దృష్టిగల జీవితానికి బదులు ప్రాపంచిక లేదా రాజకీయ దృష్టిగల జీవితంగా మారిపోతుంది. మనిషి పరలోకపు శిక్షలనుండి విముక్తి పొందటానికి పడవలసిన ఆందోళనకు బదులు ప్రాపంచిక రాజకీయ విప్లవం తేవటాన్ని తన శ్రద్ధాభక్తులకు కేంద్రంగా చేసుకుంటాడు. ఈ ధృక్పథం పర్యవసానంగా స్వీయ జవాబుదారీ తనానికి/స్వీయ ప్రక్షాళన(Introspection)కు బదులు పర జవాబు దారీతనం (intorregation)తన జీవిత ధ్యేయంగా మారిపోతుంది. మనిషి చేసే ప్రయత్నాల లక్ష్యం తన వ్యక్తిగతానికి బదులు బాహ్య ప్రపంచం కోసంగా మారిపోతుంది. అతడు తన వ్యక్తిగత ప్రక్షాళన కొరకు పడవలసిన ఆందోళనకు బదులు తన కాలపు పరిపాలకులతో పోరాడటాన్ని చాలా పెద్ద పనిగా, గొప్ప పనిగా భావిస్తాడు. తద్వారా వారి నుండి “పరిపాలనా పగ్గాలను” లాగుకొని, జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో కూడా ఇస్లాంను స్థాపించాలని భావిస్తాడు.

ఈ “సంపూర్ణ ఇస్లాం” ఎంత లోపభూయిష్టమైన ఇస్లాం అంటే, ఇస్లాం యొక్క ఏఒక్క భాగం కూడా అందులో ఏమాత్రం సజావుగా ఇమడ జాలదు. వ్యక్తులలో రాజకీయ మనస్తత్వాన్ని నూరిపోసి, వారిని దేవుని మహోన్నత అనుగ్రహం (దేవుని సామీప్యం) నుండి దూరం చేస్తుంది. ఇటువంటి వ్యక్తుల బుద్ధి అర్థరహితమైన రాజకీయ వాదోపవాదాలలో తనమునకలై, దేవుని నామస్మరణకు దూరంగా ఉంటుంది. ఇటువంటి వ్యక్తుల లక్ష్యం, తమ నైజం ప్రకారం “కేవలం పరిపాలన మాత్రమే”గా మారిపోతుంది. ఎప్పుడైతే వారికి ఆ అవకాశం లభిస్తుందో, వెంటనే వారు “పాలక వర్గాలకు” వ్యతిరేకంగా పోరాటానికి ప్రతిపక్షాలైపోతారు. తరువాత

ముస్లిం సమాజాన్ని రెండు యుద్ధ యోధుల వర్గాలుగా చీల్చి, దేశాన్ని హత్యలతోనూ, కల్లోలాలతోనూ నింపివేస్తారు. ఈవిధమైన “నామ మాత్రపు సంపూర్ణ ఇస్లాం” ద్వారా ఏ చేదు ఫలాలైతే ఉత్పన్నమౌతాయో, వాటిద్వారా అసలైన ఇస్లాం అపకీర్తి పాలవుతుంది. దైవధర్మం దైవదాసుల కొరకు కారుణ్యం అయిఉంది. అది మానవునికి స్వర్గపు వాతావరణాన్ని రుచి చూపించ టానికి వచ్చింది. కాని ఈ దృక్పథం (ఇస్లాం రాజకీయ దృక్పథం) ద్వారా ధర్మానికి ఏర్పడే దృశ్యం ఎటువంటిదంటే, ధర్మం అంటే పరస్పరం ఘర్షించుకోవటం, ప్రాపంచిక హంగామాలను సృష్టించటం, ఇంకా కొరడా దెబ్బల రాజకీయం, తుపాకీ గుళ్ళ ప్రభుత్వం అని. ఈ చిత్రం ఎంతటి జుగుప్సాకరమైందంటే, ప్రజలు- “ఒకవేళ ఇస్లాం అంటే ఇదే అన్నట్లైతే, మాకు ఈ ఇస్లాంకు బదులు ఇస్లామేతర జీవన వ్యవస్తే చాలా శ్రేయస్కర -మైనది” అని ఎలుగెత్తి చాటుతున్నంతటి జుగుప్సాకరమైనది.

సుమారు 30 సంవత్సరాల క్రితం రచయిత అనే నేను  ఒక ముస్లిం పత్రికలో ఒక ఫొటో చూడటం జరిగింది. ఆ ఫోటో బైతుల్ ముఖద్దిస్ (జెరూసలం మసీదు) ఫోటొ. దానిక్రింద  పెద్దపెద్ద అక్షరాలలో “ఈ పవిత్ర భూమిపై నలభై కోట్ల మంది ముస్లింల ప్రాణాలు త్యాగం చేయబడ్డాయి” అని ఉంది. ముస్లింలు గత సంవత్సరాలలో లెక్కలేనంత సంఖ్యలో ఈ పవిత్ర భూమిపై తమ ప్రాణాలను త్యాగం చేసారు. ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదు. కాని కార్యాచరణలోనైతే ఫలితం చాలా భిన్నంగా వచ్చింది. గత 30 సంవత్సరాల క్రితం ఎంత భూభాగమైతే యూదుల ఆధీనంలో ఉండిందో, దానికి ఎన్నోరెట్ల అధిక ప్రాంతంలో వారు తమ అధికారాన్ని స్థాపించగలిగారు. మరింత ఆశ్చర్యకరమైన

విషయం ఏమిటంటే, ఈ 30 సంవత్సరాల వ్యవధిలో ముస్లింల సంఖ్య మొత్తం ప్రపంచంలో నలభై కోట్ల నుండి ఎనభై కోట్లకు చేరుకుంది. కాని తమ "శతృవులకు" ప్రత్యామ్నాయంగా వారు ఎక్కాడా కూడా ఏవిధమైన వాస్తవ విజయాన్ని సాధించలేక పోయారు. సంఖ్యాబలం మరియు ఉధ్యమాల ప్రభంజనం కలిగిఉండి కూడా ముస్లింలు ఎందుకు అపజయం పాలవుతున్నారు? దానికి కేవలం ఒకేఒక్క కారణం ఉంది. అది ఏమిటంటే, వారు తమ అసలైన బాధ్యతా స్థానాన్ని సవ్యంగా నిర్వర్తించటం లేదు. ముస్లిం సమాజంతో దేవుడు సమిష్టిగా చేసిన వాగ్దానాలు ఏవైతే ఉన్నాయో, అవి ఒక షరతుపై చేయబడ్డాయి. ఆ షరతు ఏమిటంటే, వారు ఏ పనికోసమైతే ఎన్నుకోబడ్డారో, ఆ "పనిని ఈ ప్రపంచంలో సమిష్టిగా నిర్వర్తించాలి". ఒకవేళ వారు ఈ పనిని గనుక చెయ్యకపోతే అప్పుడు వారు దేవుని దృష్టిలో నేరస్తులు అవుతారు. ఈ ప్రపంచంలో కూడా అలాగే పరలోకంలో కూడా.

అయితే ఆ పని ఏమిటంటే, వారు దైవ సందేశాన్ని ఈ మొత్తం మానవాళికి అందించాలి. సందేశ ప్రచార కార్యక్రమం "ఏదో ఒక జాతికి" మేలుచేసే కార్యక్రమంగాని, లేక రాజకీయ, ఆర్థిక లావాదేవీలకు సంబంధించినది గాని ఎంత మాత్రం కాదు. ఇది కేవలం "దైవానికి మరియు పరలోకానికి" సంబంధించిన కార్యక్రమం. దేవుడు మానవాళిని పరీక్ష నిమిత్తం పుట్టించాడు. ఈ ప్రపంచంలో ఒక గడువు వరకు జీవించే అవకాశం ప్రసాదించిన తరువాత మొత్తం మానవాళిని పరలోకంలో సమావేశ పరుస్తాడు. అక్కడ వారి కర్మలను బట్టి శాస్వీత స్వర్గమో లేక శాస్వీత నరకమో ప్రసాదిస్తాడు.

దేవుడు తన దాసుల యొక్క ప్రవర్తనలతో బాగా పరిచయం ఉన్నప్పటికీ, తన న్యాయస్థానం కొరకు ఒక పద్ధతిని నిర్ణయించాడు. ఆ పద్ధతి ఏమిటంటే ప్రతి యుగంలో కూడా దేవుడు స్వయంగా మానవులలో నుండి కొంత మందిని ఎన్నుకొని, వారిద్వారా రాబోయే ఆ తీర్పుదినం గురించి హెచ్చరిక చేయించేవాడు. ఈవిధంగా ఎవరైతే ఈ ప్రపంచంలోని జాతులకు దైవ సందేశాన్ని అందించారో, వారే రేపు పరలోకంలో ఈ జాతులపై దైవం తరుపున సాక్షులుగా మారుతారు. ఎవరు దైవ సందేశాన్ని స్వీకరించారో, ఎవరు స్వీకరించలేదో అనే విషయాన్ని వారు ఆనాడు సాక్ష్యమిస్తారు. వారి సాక్ష్యం ప్రకారం దేవుడు ప్రతి ఒక్కరిపై తన తీర్పును జారీచేస్తాడు.

ముస్లిం సమాజం యొక్క అసలైన నేరం ఏమిటంటే, వారు తమ ఈ స్థానాన్ని మరచిపోయారు. వారు ఈ ప్రపంచ జాతులపై దేవుని సాక్షులుగా ఉండటంలేదు. దేవునికి తన సాంప్రదాయం ప్రకారం తన న్యాయస్థానంలో సాక్షుల అవసరం ఉంది. ఈ విషయం ఖురాన్‌లో **"...మీలో నిజమైన విశ్వాసులెవరో అల్లాహ్ చూడదలిచాడు. సత్యానికి నిజమైన సాక్షులు ఎవరో ఏరదలిచాడు..."-3:140** కాని మొత్తం ముస్లిం ప్రపంచం ఈ బాధ్యతను మరచిపోయింది. వారు దేవుని ఈ ప్రణాళికలో పాలుపంచుకోవటం లేదు. కాబట్టి వారు నేరస్తుల బోనులో నిలబడవలసి వస్తుంది. అలాంటప్పుడు వారు దేవుని అనుగ్రహాలకు ఎలా పాత్రులు కాగలరు?

గత కాలంలో పెట్రోల్ అనే దేవుని సహాయం ముస్లిం ప్రపంచానికి చాలా ఆశ్రయం ఇచ్చింది. వాస్తవం ఏమిటంటే, దైవ ప్రసాదమైన ఈ ఖజానా గనుక బయట పడకపోయినట్లైతే, ముస్లింలు ఈ దశాబ్దాలలో చేసిన

అసంఖ్యాక అపరాధాలవల్ల అంతర్జాతీయ స్థాయిలో అంటరానివారిగా మారిపోయి ఉండేవారే. మన నామమాత్రపు విప్లవ ఉద్యమాలు ఏవిధంగా కూడా మనలను రక్షించేవిగా నిరూపణ అవ్వి ఉండేవి కావు.

## 6. ఇస్లాం మరియు రాజకీయం

ధర్మంలో కల్పితాలు చేరిపోయే అనేక పద్ధతులలో ఒక పద్ధతి ఏమిటంటే, రూపకాలు. ఈ విషయం ఖురాన్‌లో **"...ఉజైర్ అల్లాహ్ కుమారుడు అని యూదులు అంటారు. మసీహ్ అల్లాహ్ కుమారుడు అని క్రైస్తవులు అంటారు..."-9:30** రూపకము అంటే అర్ధం సారూప్యత అని. అరబిలో దీనిని హౌజహీక్ (అతడు మీ పోలికలో ఉన్నాడు) అని అంటారు. మార్గభ్రష్ట జాతుల యొక్క ధృక్పధాలతో, విశ్వాసాలతో ప్రభావితమై, ధర్మోపదేశాలను వాటితో పోల్చి బోధించటం. అదెలాగంటే, ఉదాహరణకు యూదులు ఉజైర్‌ను దేవుని కుమారుని లాంటివాడు అని అంటే, క్రైస్తవులు యేసు దేవుని పరిశుద్ధ కుమారుడు అని అంటారు. దైవేతరారాధకులలో దేవుని అవతారం అనే భావన పూర్వకాలం నుండి కూడా వస్తుంది. భారత దేశంలో కూడా దీని భావన ఉంది. అంటే దేవుడు మానవ రూపంలో అవతరించాడు అని. యూదులు మరియు క్రైస్తవులు తమ ప్రవక్తలను గొప్పగా పొగడటానికి ఏవిధంగానైతే దైవేతరారాధకులు తమ పెద్దలను పొగడటానికి ఏ పదాలనైతే ఉపయోగించేవారో, అవే పదాలను ఈ యూదులు మరియు క్రైస్తవులు ఉపయోగించేవారు. ఈ జాతులు తమ పెద్దలను, రాజులను ఉన్నతంగా చూపించటానికిగానూ వారిని దేవుని అవతారాలు(incarnation)గా చిత్రీకరించేవారు. యూదులు, క్రైస్తవులు

కూడా ఉజైర్‌ను, యేసును కూడా దేవుని కుమారులుగా అభివర్ణించారు. ఇంకా దేవుడు వారి రూపంలో ఈ ప్రాపంచిక జీవితంలో అవతరించాడు అని.

## A. ఇస్లాం యొక్క రాజకీయ నిర్వచనం

దైవధర్మంలో విచ్ఛిన్నతలు ప్రతికాలంలో కూడా సంభవించాయి. ఇప్పుడు కూడా సంభవిస్తూనే ఉన్నాయి. ఎవరైతే ధర్మాన్ని దేవుని గొప్పతనాల ప్రాతిపదికపై కనుగొనలేకపోతున్నారో, వారు ఆ దైవ ధర్మాన్ని ప్రాపంచిక గొప్పదనాల ప్రాతిపదికపై నివేదించటానికి ప్రయత్నిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కమ్యూనిష్టు సిద్ధాంతాలు బాగా ప్రాచుర్యంలో వచ్చినప్పుడు కొందరు ఇస్లాంను ఈ కమ్యూనిష్టు సిద్ధాంతాలతో పోల్చి దాని గొప్పదనాన్ని చూపించదలిచారు. ఆ సందర్భంగానే ‘‘ఇస్లామీ సోషలిజం’’ అనే నిర్వచనం పుట్టుకొచ్చింది. చివరకు చెప్పబడిన విషయం ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ వారు అందరికంటే మొట్టమొదటి కమ్యూనిష్టు అని.

ఏ వ్యక్తులైతే ఒక సత్యాన్ని దాని గుణ (నైజం) ప్రాతిపదికపై చూడలేక పోతున్నారో, వారు ఆ సత్యాన్ని పరిమాణాత్మక (సీజ్డ్ లాంగేజ్) భాషలో ప్రవచించి, దానిని తమ కొరకు వివేకవంతమైన చర్యగా భావించటానికి ప్రయత్నిస్తున్నారు. ఇస్లాంను రాజకీయ కోణంలో వివరించటం కూడా దానికి ఒక ఉదాహరణే. ప్రస్తుత కాలంలో ఎప్పుడైతే రాజకీయ సిద్ధాంతాలు బాగా ప్రాచుర్యంలో వస్తున్నాయో, అప్పుడు కొందరు వ్యక్తులు ఇస్లాంను

ఒక సంపూర్ణ రాజకీయ వ్యవస్థగా పరిచయం చేసి, ఇస్లాం యొక్క గొప్ప తనాన్ని ప్రపంచానికి చూపించటానికి ఇదే మంచి అవకాశంగా భావించారు. ఏవిధంగానైతే గతకాలపు క్రైస్తవులలో త్రిత్వసిద్ధాంతానికి ఆదరణ లభించిందో, అదేవిధంగా ఈ వర్తమాన కాలం ఈ చివరి సిద్ధాంతానికి (ఇస్లాంకు) కూడా ఆదరణ లభించింది. గతంలో క్రైస్తవ పండితులు యూనానీయుల యొక్క త్రిత్వసిద్దాంతానికి జవాబుగా ఈ త్రిత్వ సిద్ధాంతాన్ని ప్రాచుర్యంలోనికి తెచ్చారు. ప్రస్తుత కాలంలో ఈ ఇస్లాం రాజకీకరణ సిద్ధాంతం ఆమోదయోగ్యం కావటానికి రెండు బలమైన కారణాలు ఉన్నాయి. దానిలో మొదటిది: ఈ నిర్వచనం ఇస్లాం కొరకు ఆ కాలపు గౌరవ ప్రదమైన/మహోన్నతమైన ధృక్పథంగా కనబడటమే. రెండవ కారణం: ప్రతిస్పందించే నైజం ప్రజలలో ఉండటం. ప్రస్తుత కాలపు ముస్లింలకు వివిధ జాతులతో ఏ రాజకీయ పోటీ ఏర్పడిందో, దానికి జవాబుగా వారిలో రాజకీయ స్వభావం సహజంగా ఏర్పడింది. దాని పర్యవసానంగా ఈ ముస్లిం సమాజంలో వివిధ అంశాల ఆధారంగా రాజకీయ ఉధ్యమాలు పుట్టుకొచ్చాయి. ఇస్లాం యొక్క రాజకీయ వ్యవస్థకు సంబంధించిన ధృక్పథం ఈ అన్ని ఉధ్యమాలకు కూడా సైద్ధాంతిక ఊతంగా మారిపోయింది. ప్రస్తుత కాలపు చాలా మంది యొక్క దృష్టిలో ఇస్లాం యొక్క ఈ రాజకీయ ధృక్పథం, ఇస్లాం కొరకు అవసరమైన ఒక **ఖసీదా** (జోలపాటగా) కూడా అయిఉంది. అలాగే, వారి ప్రతిస్పందనా నైజానికి తృప్తినిచ్చే సిద్ధాంతంగా కూడా పనికొస్తుంది.

ప్రస్తుత కాలపు ముస్లిం చరిత్ర యొక్క అతిపెద్ద విషాదం ఏమిటంటే, ఏ ఉధ్యమాలైతే ఈ ముస్లిం సమాజంలో జనించాయో, అవన్నీ కూడా చాలా వరకు బాహ్యాపరమైన పరిస్థితులకు -ముఖ్యంగా రాజకీయ పరిస్థితులకు-

ప్రతిస్పందనగా జనించినవే. దీని పర్యావసానంగా ఇస్లాం అనుయాయుల యొక్క సమస్త ప్రయత్నాలు కూడా రాజకీయ పోటీతత్వానికి అనుకూలంగా మారిపోయాయి. ఈవిధమైన ఆచరణాత్మక తప్పిదానికి ఆజ్యం పోస్తూ, సైద్ధాంతిక తప్పిదం సమస్యను మరింతగా ఝటిలం చేసివేసింది.

ఏవిధంగానైతే 19వ శతాబ్దంలో యూరప్‌లో పారిశ్రామిక కార్మికుల సమస్యలను పరిష్కరించటానికి గాను ఏ ప్రయత్నాల ఫలితంగానైతే మార్క్సియిజం యొక్క ఆర్థిక నిర్వచనం ఉనికిలోనికి వచ్చిందో, అదే విధంగా ఇస్లాంను (ధర్మాన్ని) కాలానుగుణంగా మలచి ప్రచారం చేసే ప్రయత్నాలలో భాగమే ఈ ఇస్లాం రాజకీయకరణ అనే సిద్ధాంతం ఉనికిలోనికి వచ్చింది. దేవునికి మరియు దాసునికి మధ్య ఉన్న సంబంధం, వాస్తవంగా ఒక ఆధ్యాత్మిక/దూతల స్వభావం గల సంబంధం లాంటిది. అయితే, అది ఒక విధమైన రాజకీయ సంబంధంగా మారిపోయింది. ఇస్లాం రాజకీయ హంగామాలకు మకుటంగా మారిపోయింది. ఇస్లాం వాస్తవికత ఏమిటంటే, దైవానికి, దాసునికి మధ్య ఆత్మీయ సంబంధం ఏర్పడటం. అది ఎటువంటిదంటే ఎప్పుడైతే దాసుడు తన ప్రభువు యొక్క సన్నిధిలో జీవిస్తూ ఉంటాడో, అలాగే పరలోకపు వాతావరణంలో శ్వాస తీసుకుంటూ ఉంటాడో, ఇంకా అతనిలో దూతల స్వభావంగల మనస్తత్వం జనిస్తుందో, అతడు ఆ స్వర్గం యొక్క శాస్వత లోకానికి పౌరునిగా ఎంచబడతాడు.

కాలానుగుణంగా ధర్మాన్ని పరిచయం చేయటం ఎంత అవసరమో, అదే కాలంలో చెలామణిలో ఉన్న ఒక ధృక్పధానికి అనుగుణంగా ధర్మాన్ని

మలచటం కూడా అంతే పాపం (తప్పు). మొదటిది "ధర్మ పునరుద్ధరణ" (తజ్‌దీదె దీన్) అయితే, రెండవది "ధర్మ వక్రీకరణ"(తహ్‌రీఫే దీన్). ప్రతి కాలంలో కూడా ఒక భాష ఉంటుంది. ప్రతి కాలంలొ కూడా కొన్ని పదాలు, కొన్ని పద్ధతులు/శైలులు ఉంటాయి. వాటి ప్రకారం మనిషి ఆలోచిస్తాడు. అలాగే తన అభిప్రా- యాలను వ్యక్తపరుస్తాడు. ఎప్పుడైతే కాలం మారుతుందో, అప్పుడు ఈ పదాలకు మెదడుతో/మదితో ఉన్న సంబంధం తెగిపోతుంది. ఒక పదం ఏదైతే గత కాలంలో మానవుని భావోద్వేగాలను చురుకుగా ఉంచిందో, ఈ ఆధునిక కాలంలో అదే పదం తన విప్లవాత్మక బలాన్ని కోల్పోతుంది. అటువంటప్పుడు ఈ మేధస్సు మరియు పదాలమధ్య ఉన్న సంబంధాన్ని పునరుద్దరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అయితే ఈ "ఆవిష్కరణ" కేవలం పదాల మరియు పద్దతుల/శైలుల వరకే తప్ప ధృక్పధాల, సిద్ధాంతాల కొరకు మాత్రం కాదు.

## B. ఇస్లామీ ఉధ్యమం అంటే ఏమిటి?

ఇస్లామీ ఉధ్యమం అంటే, మానవులు అనబడే ఒక తోటలో, తోటమాలి పనిచేసే ఒక చైతన్యవంతమైన కొంత మంది యొక్క సమూహం అని అర్థం. ఏవిధంగానైతే తోటమాలి ఒకొక్క మొక్కపై కూడా తన వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని, ఆ మొక్కను ఒక పెద్ద వృక్షంగా చేయటానికి కృషి చేస్తాడో, అదేవిధంగా ఈ ఇస్లామీ ఉధ్యమం కూడా ప్రతి వ్యక్తిని తన లక్ష్యంగా చేసుకొని, వారిని నిజమైన దైవదాసులుగా మలచి, అలాగే వారు ఆ రాబోయే స్వర్గలోకంలో నివశించటానికి కావలసిన లక్షణాలను తమలో జనింపచేసుకునే వారిలా తీర్చిదిద్దుతుంది. ఇస్లామీ ఉధ్యమం యొక్క

విజయం ఎందులో ఉందంటే, అది ప్రజలను దేవునిలో జీవించే వారుగా, దేవునిలో తమ శ్వాసను పీల్చేవారుగా, ఇంకా మానసిక రోగాల (గొంతెమ్మ కోరికల) నుండి విముక్తి పొందిన వారిగా తీర్చిదిద్దటంలోనే. ఎవరైతే ఈ విధంగా తీర్చిదిద్దబడ్డారో, వారు మరొక క్రొత్త జన్మను పొందినట్లే. మొదటి సారిగానైతే వారు తమ తల్లుల గర్భాల నుండి జన్మించారు. ఇప్పుడు వారు రెండవసారి ఇస్లాం ఒడి నుండి జన్మించినవారు. ఈ క్రొత్తగా జన్మించినవారు సత్యాన్ని స్వీకరించే విషయంలో దేనికీ భయపడరు (తమ గౌరవ మర్యాదలు దెబ్బతింటాయేమో అని భయపడరు). వారు "అన్నం తింటూ, బజారులలో తిరిగే" సామాన్య మానవుని స్థితి నుండి బయటపడి, వారిలో దాగిఉన్న మనిషిని (మానవత్వాన్ని) దర్శిస్తారు. దాని తరువాత దేవుని తరుపునుండి ఆహారాన్ని (దైవ సందేశాన్ని) పొంది, దేవుని ఈ భూమిపై సంచారం చేసి, దైవ సందేశాన్ని ప్రజలకు అందిస్తారు. అలాగే వారు, ఒక సామాన్య మానవునిలో దాగిఉండే, అసాధారణమైన గొప్ప తనాలను అనుభవించటం ప్రారంభిస్తారు. వారు అప్రయత్నంగా ఇలా ప్రకటిస్తారు: "ఓ దేవా! మేము నీ పిలుపును అర్థం చేసుకొని, దానిని విశ్వసించాము, మమ్మల్ని క్షమించు, మమ్మల్ని నీ కారుణ్యంలో చేర్చుకో" దేవుని స్మరణతో వీరి హృదయాలు ఏవిధంగా స్వచ్ఛంగా, తాజాగా మారిపోతాయంటే, ఎప్పుడైతే వర్షం కురవగా ఒక వృక్షంపై ఉన్న మలిన మంతా కొట్టుకుపోయి, ఆ వృక్షం నిగనిగలాడుతుందో, ఆవిధంగా వీరి హృదయాలు నిగనిగలాడుతాయి. ఏ విశ్వాసమైతే దేవుని భయాన్ని (నిష్టను) జనింపజేయదో, ఆ విశ్వాసం అబద్ధపు విశ్వాసం అవుతుంది. అడవిలో సింహం గర్జిస్తే, చెట్లపై ఉన్న కోతులు భూమిపై ఎలా రాలిపోతాయంటే, శరదృతువులో చెట్లపై ఉన్న ఆకులు రాలిపోయినట్లు. సింహాన్ని చూసి

కోతులకు ఉన్న భయంలాంటి భయం ఒకవేళ మనిషికి దైవం విషయంలో లేకపోతే, అతడు దేవుణ్ణి తెలుసుకున్నట్లు ఎలా అవుతుంది?

ఇస్లాం సందేశం నిమిత్తం ఏ ప్రయత్నాలైతే జరుగుతున్నాయో, వాటికి కేంద్ర బిందువు ఇస్లామీ "రాజ్య స్థాపన" కాదుగాని, వ్యక్తులకు స్వర్గనరకాల తీర్పు జరగటమే ప్రధాన లక్ష్యం అయివుంది. దేవుని న్యాయస్థానంలో "రాజ్యాన్ని" నిలబెట్టడం జరుగదు. కాని వ్యక్తులు నిలబెట్టబడతారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా లెక్క చూపవలసి ఉంటుంది. ఇస్లాం సందేశ దాత యొక్క ఆతృత ఏమైఉండాలంటే, అతడు మానవులను రాబోయే ఈ ప్రమాదం నుండి రక్షించాలి. వాస్తవానికి ఇస్లాం సందేశ లక్ష్యం రాజ్య ప్రక్షాళన కాదుగాని, మనిషి ప్రక్షాళన మాత్రమే అయివుంది. ఈ విధానం కేవలం వ్యక్తులు మాత్రమే ఒక వ్యవస్థను నిర్మిస్తారు అలాగే విచ్ఛిన్నం చేస్తారు అనే ప్రాతిపదికపై మాత్రమే ప్రాముఖ్యతను కలిగిలేదు, -వ్యక్తులు లేకుండా మనం ఏ వ్యవస్థనూ ఊహించలేము. దానికి మించి ఈ విధానం యొక్క ప్రాధాన్యత ఏమిటంటే, మనిషి జీవితానికి అసలు సమస్య స్వర్గ నరకాల సమస్య. అలాగే ఎవరు స్వర్గానికి అర్హులు, ఎవరు నరకానికి బలౌతారు? అనేది.

ఈ తీర్పు ప్రతి వ్యక్తికీ వ్యక్తిగతంగానే ఉంటుంది తప్ప ఉమ్మడిగా ఉండదు. ఈ కారణం చేతనే ఇస్లామీ సందేశం వ్యక్తిని తన లక్ష్యంగా నిర్ణయిస్తుంది. ఇంకా దాని ప్రయత్నం ఏమిటంటే, ఒక్కొక్క వ్యక్తిని ఏవిధంగా తీర్చి దిద్దుతుందంటే, అతడు మరణించిన తరువాత తన ప్రభువు సన్నిధిలో చేరినప్పుడు, అతని ప్రభువు అతనిని నరకంలో వేయకుండా, అతని

అదృష్టంలో స్వర్గాన్ని రాసేయాలి. ఇస్లాం అనేది శాస్వితమైన ఒక సిద్ధాంతం మరియు సానుకూల వాస్తవం. ఏ దేవుడైతే ప్రారంభం నుండి ఉన్నాడో, శాస్వితుడో, ఆ దేవుని తరుపు నుండి వచ్చినది ఈ ఇస్లాం. ఇది మనిషి యొక్క మార్చసఖ్యం కాని నైజానికి ప్రతిబింబం అయివుంది. ఇది ఈ సృష్టిలో మొదటి రోజు నుండి నిరంతరంగా కొనసాగుతున్నటువంటిది. మనిషి ఇస్లాంను గనుక ఈ ప్రాతిపదికపై స్వీకరించినట్లైతే అప్పుడు అతడు దైవదూతల సముహంలో చేరిపోతాడు. అతడు దేవుని శాస్వీత లోకంలో పౌరునిగా మారిపోతాడు. అతడు నశించిపోయే ప్రపంచాన్నుండి దాటిపోయి, ఎల్లప్పుడూ ఉండే ప్రపంచంలో చేరిపోతాడు. ఎప్పుడైతే ఒక వ్యక్తి ఈ అతీంద్రియ అనుభవాన్ని పొందుతాడో, అప్పుడు అతనిలో ఒక క్రొత్త వ్యక్తి జన్మిస్తాడు. అప్పుడు అతడు దేవుడు ప్రసాదించినది తిని, తనకు లభించిన దైవ దర్శనంతో తన కళ్ళను చల్లబరచుకుంటాడు. ఇంకా దేవుని సమక్షంలో ఉంటూ తన రాత్రింబవళ్ళు గడుపుతాడు. ఈవిధమైన టువంటి ఆత్మీయ అనుభూతి పేరే విశ్వాసమంటే. ప్రస్తుత ప్రపంచంలో ఈ అనుభూతి పొందిన వ్యక్తి దీనిని ఆత్మీయ అనుభూతి పరంగా పొందుతాడు. మరణం తరువాత వచ్చే ప్రపంచంలోనైతే భౌతికంగానూ, వాస్తవ రూపంలో లభిస్తుంది. దాని రెండవ పేరే స్వర్గం అంటే.

## C. ఇస్లాంను రాజకీయ నినాదాలతో వాడుకోవటం

ఎప్పుడైతే ఇస్లాం రాజకీయంగా మారిపోయిందో, అప్పుడు అది మనిషిని అసలైన ఇస్లాంతో దూరం చేసివేస్తుంది. తద్వారా ఇస్లాం యొక్క అసలైన లక్ష్యం కనుమరుగైపోతుంది. ఈ విధంగా ఇస్లాం ప్రాపంచిక హంగామాలకు

మకుటంగా మారిపోయి, సోషలిజం, కమ్యూనిజం మాదిరిగా తయారౌ తుంది. అంతేకాదు, ఈ విధమైన రాజకీయ ఇస్లామీ సంస్థల ద్వారా అసలైన ఇస్లామీ వ్యవస్థాపనా అవకాశాలు కూడా అడుగంటిపోతాయి. ఎందుకంటే ఇస్లామీ వ్యవస్థను ఇస్లామీ వ్యక్తులు స్థాపిస్తారు. అయితే ఈ రాజకీయ ఇస్లామీ సంస్థల వల్ల నిజమైన ఇస్లామీ వ్యక్తులు తయారయ్యే తలుపులే మూసివేయబడుతున్నాయి.

''గరీబీ హటావో'' (పేదరికాన్ని నిర్మూలించండి) అనే నినాదంతో ఒక ఉధ్యమం ఉద్భవించింది. కాని దాని కార్యకర్తలు ఎవనిచుట్టూ గుమిగూడుతారో, ఆ వ్యక్తి ఏమాత్రం పేదవాడు కాడు సరికదా అతడు ఒక ధనవంతుడైన నాయకుడై ఉంటాడు. మరికొందరైతే కార్మికుల సమస్యలపై స్పందిస్తారు. అయితే వారు ఒక సంఘంగా ఏర్పడటానికి ఒక గొప్ప జమిందారుని తమ నాయకునిగా చేసుకుంటారు. ఈ విధమైన సంఘటనలకు కారణం ఏమిటంటే, ''పేదవాడు'' ప్రజల దృష్టిలో ఎంత నీచుడంటే, వాడు వీళ్ళ దృష్టికే కనబడడు. వాడు ప్రజల దృష్టిని ఆకర్షించ లేడు. ఎవడైతే గొప్పవాడుగా, నాయకునిగా కనబడతాడో అతని చుట్టూనే జనాలు పోగౌతారు. బహుశా అతనికి పేదరికంతోగాని, కూలీ పనితోగాని ఏమాత్రం సంబంధం లేకపోయినా సరే.

ఇదే పరిస్థితి మత వ్యవస్థలో కూడా కనబడుతుంది. మతం అంటే ఏమిటి? తనకొరకు ఒక ఆశ్రమాన్ని, ఆశ్రయాన్ని, పొందటమే. ఎప్పుడైతే అగోచరమైన విషయాలపై విశ్వాసముంచే కొందరు మతం పేరుతో ఏకమౌతారో, వారు దేవుణ్ణి చూడనప్పటికీ చూసినట్లు ప్రవర్తిస్తూ, అలాగే ప్రపంచంలో

ఉంటూనే, పరలోకంలో జీవిస్తూ ఉంటారో, అటువంటి వారియొక్క ఆశ్రమం, ఆశ్రయం దేవుడు అయిపోతాడు. ఇటువంటి వారికి అన్నిటి కంటే పెద్ద వాస్తవం కేవలం దేవుడే. వారు కేవలం దేవుని చుట్టూ మాత్రమే జమ అవుతారు. అలాగే కేవలం దేవుణ్ణి మాత్రమే తమ కేంద్రంగా, ఆశ్రయంగా చేసుకుంటారు.

ఎప్పుడైతే అగోచర విషయాలపై విశ్వాసం లేనివారు ఈ మత వ్యవస్థ చుట్టూ చేరిపోతారో, ఇంకా ఎవరైతే దేవునికన్నా అధికంగా ఈ ప్రాపంచిక వస్తువులవైపు ఆకర్షితులవుతారో, అటువంటి వారియొక్క పరిస్థితి ఏమాత్రం కూడా, బీదల గురించి కార్మికుల ఉద్ధరణ గురించి ఎవరైతే బయలుదేరారో వారికి భిన్నంగా ఉండదు. వారు దేవుని పేరు చెప్పుకొని జనాలలోనికి వస్తారు. కాని తమ గొప్పతనాన్ని (బడాయిని) ప్రదర్శించే నిమిత్తం దైవేతరునికి అంటిపెట్టుకుపోతారు. వారు పరలోక వ్యవస్థ గురించైతే ఉపన్యాసాలు ఇస్తారు. కాని ఆచరణారిత్యా వారు ప్రాపంచిక వ్యవస్థపై తమ నమ్మకాన్ని కలిగి ఉంటారు. వీరి ఇస్లాం మరణానికి ముందే ఈ లోకంలో గౌరవోన్నతులను సాధించటానికే మకుటంగా ఉంటుంది తప్ప, మరణానంతర జీవితంలో గౌరవం మరియు సాఫల్యం పొందటానికి మాత్రం కాదు.

## D. ఇస్లాం అంటే జుడీషియల్ క్రిమినల్ లా కాదు

ప్రస్తుత కాలంలో కొన్ని ఉధ్యమాలు బయలుదేరి, ఇస్లాం యొక్క హద్దుల మరియు శిక్షలను జారీచేయటమే ఇస్లామీ వ్యవస్థ స్థాపనగా అభివర్ణి స్తున్నారు. ఇది చాలా పెద్ద నేరం అవుతుంది. ఈ క్రిమినల్ లా ఇస్లాం

యొక్క అసలైన లక్ష్యాన్ని నీరుగార్చేస్తుంది. ఒక పాఠశాలలో బెత్తంతో దండించే విధానం కేవలం క్రమశిక్షణా నిమిత్తమే ఉంటుంది తప్ప ఆ దండించే విధానం పాఠ్యాంశాలలో ఒక భాగం మాత్రం కాదుకదా! అదేవిధంగా ఇస్లాంలో కూడా ఏ శిక్షలైతే నిర్ణయించబడ్డాయో, అవి కేవలం ముస్లిం సమాజంలో ఉన్న వ్యవస్థకే తప్ప ఇస్లాం యొక్క అసలైన లక్ష్యం ఇది మాత్రం కాదు. ప్రారంభపు కాలంలో ఎప్పుడైతే మదీనాలో ఇస్లామీ రాజ్యం ఏర్పడిందో, - ఒకవిధంగా చెప్పాలంటే అక్కడ ఇస్లామీ ప్రభుత్వం ఏర్పడే ఉంది - అప్పుడు కొందరు కపట ముస్లింలు (మునాఫిఖూన్) కూడా ఉన్నారు. వారి విషయంలో ఖురాన్ ఏమని చెబుతుందంటే, "**ఈ కపటులు నరకంలో అతిక్రింది భాగంలోపడి ఉంటారు.**" అని. అంటే వారు నేరస్తులు అయినప్పటికీ ఆ ఇస్లామీ ప్రభుత్వం వారికి శిక్షలు విధించలేదు అని. వాస్తవానికి ఇస్లాం యొక్క లక్ష్యం ఏమిటంటే, వ్యక్తుల యొక్క ప్రక్షాళన చేసి వారిని స్వర్గానికి అర్హులుగా చేయటమే తప్ప వారిని కొరడాలతో కొట్టడంగాని, లేక ఉరికంబంపై ఎక్కించటం గాని మాత్రం కాదు. ఒకవ్యక్తి నేరం చేస్తే, అతని గురించి ఇస్లామీ వ్యవస్థను స్థాపించాలని ఉబలాటపడే వ్యక్తి, ఆ నేరస్తుని విషయంలో దేవునితో ప్రార్థించడు, రహస్యంగా అతనిని కలిసి ప్రేమపూర్వకంగా హితోపదేశం చేయడు, ఏవిధంగానైతే ఒక తండ్రి తన తనయుని కొరకు శ్రేయోభిలాషిగా మారి కొడుకు సంస్కరణ కొరకు కృషిచేస్తాడో, ఆ విధంగా ఈ నేరస్తుని విషయంలో కృషిచేయడు. కేవలం కొరడా దెబ్బలు కొట్టడం లేదా ఉరి కంబంపై వ్రేలాడదీయటానికి ముందుకు రావడం తప్ప. ఇటువంటి వ్యక్తులు ఇస్లామీ వ్యావస్థా స్థాపనా అనే పేరుతో సైనికా వ్యవస్థాపకులుగా మారుతున్నారు. ఎవరైతే దైవదాసులను స్వర్గార్హులుగా చేయటానికి కృషి

చేస్తారో, వారే ఇస్లామీ వ్యవస్థాపనకు నిజమైన అర్హులు. వారు వివేకం మరియు శ్రేయోభిలాష యొక్క ఏఏ ఆవశ్యకతలు (డిమాండ్స్) ఉన్నాయో, వాటన్నింటినీ పాటిస్తూ, ప్రజల యొక్క సంస్కరణకు తీవ్ర కృషి చేస్తారు. ఇంకా వారు, బదులు తీర్చుకోవాలి అనే తాపత్రయంతో కాకుండా సంస్కరించాలి అనే తపనతో వారిపై దైవ శాసనాన్ని అమలు చేస్తారు. బహుశా ఆ సంస్కరింపబడేవారు బయటి వ్యక్తి అయినా కావచ్చు లేదా స్వతహాగా తన సొంత కొడుకైనా కావచ్చు.

## E.చట్టాల/శాసనాల లక్ష్యం సామాజిక వ్యవస్థ కొరకే

ప్రస్తుత కాలంలో ఏ ఉధ్యమాలైతే ఇస్లాం పేరుతో ఉనికిలోనికి వచ్చాయో, వాటిలో చాలా వరకు ప్రతిస్పందనగా ఉనికిలోనికి వచ్చినవే తప్ప వాస్తవంగా సార్వత్రిక ఆమోదిత ఇస్లామీ ఉధ్యమాలు మాత్రం కావు. గత శతాబ్ధాలలో పశ్చిమ జాతులు క్రొత్త బలాలతో బయలుదేరి మొత్తం ముస్లిం ప్రపంచాన్ని ఆధీనం చేసుకున్నారు. కేవలం వారు వీరి రాజ్యాలపై మాత్రమే కాకుండా వీరి ధృక్పథాలపై మరియు వీరి జ్ఞానపరమైన విభాగాలపై (శాస్త్ర-సాంకేతికతలపై)కూడా తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రతిస్పందించటం సహజం. చాలా మంది ఈ క్రొత్త శత్రువులతో పోరాడేందుకు లేచి నిలబడ్డారు. ఇది రక్షణకు సంబంధించిన ఒక విషయం. ఒకవేళ దానిని రక్షణకు సంబంధించిన విషయంగానే చూసి ఉంటే, అది ఆక్షేపణీయం కాదు. కాని బదులు తీర్చుకోవాలని అనే అత్యుత్సాహంలో పడి, దానినే ధర్మం యొక్క అసలైన అంశంగా చెప్పటం ప్రారంభించారు. చివరకు కొందరైతే దాని పునాదిపైనే

ధర్మం యొక్క నిర్వచనాన్ని నిర్మించేసారు. ఇంకా వారు ఖురాన్ మరియు హదీసుల వ్యాఖ్యానం ఏవిధంగా చేసేసారంటే, బహుశా ప్రపంచ జాతులతో పోరాడటం మరియు వారిపై తమ రాజకీయాన్ని స్థాపించటమే ముస్లిం సమాజం యొక్క మిషన్ (నిరంతర పరిశ్రమ)గా మార్చివేసారు. ఈ పోరాటం అనేది ప్రాధమికంగా ముస్లిమేతర జాతులతో ఉండేది. కాని ఎప్పుడైతే రెండవ ప్రపంచ యుద్ధం జరిగి, ముస్లిం రాజ్యాలు ముస్లిమేతర జాతుల నుండి స్వతంత్ర్యాన్ని పొందాయో, అప్పుడు వీరి సైనిక చర్యకు ముస్లిం పాలకులు లక్ష్యంగా మారిపోయారు. ఎందుకంటే వారు ముస్లిం సమాజం యొక్క అసలు ధ్యేయాన్ని (ఇస్లాం రాజ్య స్థాపనను) అమలు పర్చటంలేదు కాబట్టి. అందుకే వారితో పోరాడి, వారిని తొలగించి, ప్రభుత్వ పాలనపై ఆధిపత్యాన్ని సంపాదించి ఇస్లామీ రాజ్య స్థాపనను పూర్తిచేయటం వారికి విధిగా మారిపోయింది.

పర్యవసానంగా ఏ రాజకీయం అయితే ధర్మంలో కేవలం ఒక ''అదనపు అంశంగా'' ఉందో, అదే ధర్మానికి విశ్వాస సిద్ధాంతంగా మారిపోయింది. ఇస్లాం యొక్క సామూహిక చట్టాలు వాస్తవానికి ముస్లిం సమాజపు సామూహిక వ్యవస్థ కొరకు ఉన్నాయి. వాటిని ఆ సామాజిక సామర్థ్యాల ఆధారంగా విధించబడతాయి. కాని ధర్మానికి ఆపాదించబడిన ఈ నిర్వచనం స్వర్గనరకాల సమస్యగా మార్చిపడేసింది. ఇస్లామీ ''చట్టాన్ని స్థాపించటానికి'' ధనప్రాణాలను అర్పిస్తేనే స్వర్గానికి అర్హులు అవుతారు. లేదంటే నరకానికి బలి అయిపోతారు అని ఈ నిర్వచనం చెబుతుంది. ఇదే తప్పిదాన్ని హిజ్రీ శకపు మొదటి శతాబ్దంలో షియా సోదరులు చేసారు. వారు ఖిలాఫత్ (ప్రభుత్వ పీఠం) హోదాపై ఎవరో ఒక బనీహాషిమ్ యొక్క

వ్యక్తిని నిలబెట్టాలని భావించారు. ఈ విధమైన తమ రాజకీయ కాంక్షను ధార్మికీకరణ చేయటానికి గాను, వారు వంశపారంపర్య ఖిలాఫత్ (పరిపాలన) యొక్క విశ్వాస సిద్ధాంతాన్ని ముందుకుతెచ్చి, ఒక రాజకీయ సమస్యను ధార్మిక విశ్వాస సమస్యగా మార్చివేసారు. ఇదే తప్పిదాన్ని రెండవసారి "సమకాలీన సంఘ సంస్కర్తలు" చేసారు. ఇస్లామీ చట్ట స్థాపన ఏదైనా ఒక ముస్లిం "సామాజిక వ్యవస్తిక అవసరం ( )=ఖిలాఫత్ మాత్రమే ఏవిధంగానైతే నమాజీల యొక్క ఏదైనా ఒక సమూహానికి మస్‌జిద్ అనే ఒక కట్టడం ఎలా అవసరమో. కాని దానిని వారు ముస్లింల యొక్క విశ్వాసపరమైన ఆవస్యకతగా మార్చివేసారు. దాని పర్యావసానంగా ఆధునిక ఇస్లామీ చరిత్రలో అతిపెద్ద చెడు ఉనికిలోనికి వచ్చింది. ప్రతి ముస్లిం దేశంలోని ముస్లింలు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఒకటి: పాలకులు మరియు వారి అనుయాయుల వర్గంగా, రెండవది: ఇస్లామీ రాజకీయ ధ్వజవాహకుల వర్గంగా. ఈ రెండు వర్గాలు కూడా ఎప్పుడూ అంతంకాని యుద్ధంలో తలమునకలై ఉన్నారు. ఒక ముస్లిం యొక్క ధనప్రాణాలు మరొక ముస్లిం కొరకు హరాం (నిషేధం)గావించబడినప్పుడు, వీరిరువురూ దానిని ఒకరికొరకు ఒకరు ధర్మ సమ్మతం చేసుకున్నారు. వారు తమ మనస్సుతో లేక దైవ తిరస్కారులతో చేయవలసిన యుద్ధాన్ని పరస్పరం భారీఎత్తున తమలో తాము చేసుకుంటున్నారు. చాలా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వారిలోని ప్రతిఒక్కడూ తాము చేసేదే ధర్మయుద్ధం అని భావిస్తున్నాడు. నిజానికి వారు చేసేది అధర్మయుద్ధం మాత్రమే.

## F. పునరుద్ధరింపబడిన కల్లోలం

ఇస్లాంను రాజకీయం చేయటం వలన కలిగిన అతిపెద్ద నష్టం ఏమిటంటే, ఏ కల్లోల్లాన్నైతే (Religious persecution) ప్రవక్త ముహమ్మద్ వారు మరియు ఆయనగారి అనుయాయులు అవిశ్రాంత త్యాగాలు చేసి, కూకటి వ్రేళ్ళతో పెకిలించి పాడేసారో, అదే కల్లోలం తిరిగి ఇస్లామీ చరిత్రలో పునరుద్ధరింపబడటం. గత శతాబ్దాలలో రాజకీయం మరియు దైవేతరా -రాధన ఈ రెండూ పరస్పరం కలిసి ఉండేవి. అగ్రవర్ణాలవారు తాము దేవతల సంతానమని, తాము దైవత్వంలో భాగస్వాములమనీ, భూలోకంలో అవతరించిన ఆకాశ దేవతలము అనే సిద్ధాంతాన్ని ప్రజలలో వ్యాపింపజేసి, వారు రాజ్యాన్ని ఏలుతుండేవారు. ఇటువంటి సందర్భంలో ఎప్పుడైతే ఏకేశ్వరోపాసనా నినాదం జన్మిస్తుందో అప్పుడు ఈ దైవేతరారాధనా విధానంపై రాజ్యమేలుతున్న వారు తమ జన్మహక్కుగా భావిస్తున్న పెద్దరికం ప్రమాదంలో పడుతున్నట్లు గ్రహించేస్తారు. కాబట్టి వారు ఈ ఏకేశ్వరోపాసనా విధానాన్ని త్రుంచివేయటానికి తమ శక్తిసామర్థ్యాలను ధారపోస్తారు. ఈవిధంగా ఏకేశ్వరోపాసనా సందేశం తన ప్రాథమిక దశలోనే పాలకులకు ప్రత్యర్థిగా మారి అష్టకష్టాలు పాలవుతుంది. అందుకే ఖురాన్ గ్రంథంలో ఈ విధంగా ఆదేశించటం జరిగింది. **"వారితో పోరాడండి, కల్లోలం అంతమయ్యే వరకు, మరియు ధర్మం కేవలం అల్లాహ్ కొరకే అయ్యేంత వరకు"-8:39** అంటే దైవేతరారాధకుల యొక్క ఔన్నత్యం, ఆధిపత్యం అంతమయ్యే వరకు వారితో పోరాడండి, ఎందుకంటే వారు దైవదాసుల కొరకు ఒక కల్లోలంగా మారిపోయి, ఏకేశ్వరోపాసనను (Monotheism) అడ్డుకుంటున్నారు కాబట్టి. ఆధ్యాత్మిక వ్యవస్థను బలవంతంగానైనా సరే

రాజకీయ వ్యవస్థ నుండి వేరుచేసి వేయండి. తద్వారా ధర్మం అనే వ్యవహారం కేవలం దైవిక వ్యవహారంగా మారి, రాజకీయ వ్యవహారం నుండి విముక్తి పొందాలి. ఇంకా రాజకీయ వ్యవస్థ నుండి ధార్మిక వ్యవస్థ యొక్క సంబంధం తెగిపోవాలి. ఎప్పుడైతే ఈ ఫిత్నా (కల్లోల) (మనిషిని మరొక మనిషి పరీక్షించే) వ్యవహారం అంతమైపోతుందో, అలాగే వాటి (మతం-రాజకీయం) మధ్యన ఏవిధమైన సంబంధం ఉండదో, అప్పుడు ధర్మం అనేది కేవలం దేవుని కొరకే పరిమత మౌతుంది.

దైవ ప్రవక్త మరియు అతని సహచరుల ద్వారా ఏ చారిత్రాత్మక విప్లవమైతే వచ్చిందో, అది విరుచుకుపడే దైవేతరారాధనా వ్యవస్థ (షిర్క్)ను అధికార పీఠం నుండి తప్పించి వేసింది. అలాగే మత విశ్వాసాల మరియు రాజకీయ వ్యవహారాల మధ్యనున్న “దైవిక భావన” సంబంధాలను శాస్వత ప్రాతి - పదికపై తుడిచివేసింది. ఈ విధంగా చరిత్రలో మొట్టమొదటి సారిగా రాజకీయ వ్యవస్థతో ఢీకొనే ప్రమాదం లేకుండానే ఏకేశ్వరోపాసనా సందేశాన్ని (ఇస్లామిక్ మిషన్) నిర్వహించుకునే సదవకాశం లభించింది. కాని ముస్లింలు ఈ క్రొత్త మకుటంతో (ఇస్లాం రాజ్యస్థాపనా మకుటంతో) తిరిగి రెండవసారి ఈ సందేశ కార్యక్రమంలో కష్టాలను కొనితెచ్చుకున్నారు. హిజ్రీ మొదటి శతాబ్దంలో అహ్లె బైత్ (ప్రవక్త ముహమ్మద్ వారి వంశస్తుల)యొక్క ఖిలాఫత్ (దైవ ప్రాతినిధ్యపు పాలన)ను సిద్ధాంత పరమైన/ విశ్వాస పరమైన సమస్యగా మార్చివేయటం మొదటి ఉదాహరణ. ఇక రెండవ ఉదాహరణ ఏమిటంటే, ఇప్పుడు ఈ ప్రస్తుత కాలంలో “సంపూర్ణ దైవ చట్టం” నిర్వర్తిం -చటం ముస్లిం సమాజం యొక్క **ధార్మిక విధి** అని ప్రకటించి వేయటం. (అంటే తాడోపేడో తేల్చి వేయటం అని) ఈ నిర్వచనం రాజకీయ

పరిశ్రమను సిద్ధాంత/విశ్వాస పరమైన సమస్యగా మార్చివేసింది. ఇప్పుడు ప్రతి దేశంలో ఉన్న ముస్లింలు “సంపూర్ణ ఇస్లాం రాజ్యస్థాపన” అనే పేరుతో తమ దేశపు పరిపాలకులతో పోరాటం ప్రారంభించారు. అలాగే ఈ రాజకీయ వ్యవస్థ రెండవసారి క్రొత్త నినాదంతో ఇస్లాంకు ప్రత్యర్థిగా మారిపోయింది. ఎలాగైతే గత వెయ్యిన్నర సంవత్సరాల క్రితం ఇస్లాంకు ప్రత్యర్థిగా ఉందో.

ఒక హదీసు ప్రకారం నిరూపించబడిన విషయం ఏమిటంటే, ప్రవక్త ముహమ్మద్ వారు తన తరువాత ఈ ముస్లిం సమాజం తనలోతాను విబేధించుకొని పోట్లాడుకుంటుందనే ప్రమాదాన్ని పసిగట్టారు అనేది. గత చరిత్రను చూసినా అలాగే నేటి ఈ పరిస్థితిని చూసినా ఈ విషయం ధృవీకరించబడుతుంది. ముస్లింలు తమలోతాము పోట్లాడుకోవటంలో ఎంత నిమఘ్నమై ఉండేవారో, అలాగే ఇప్పుడు కూడా నిమఘ్నమై ఉన్నారో, అటువంటి ఉదాహరణ మరే ఇతర జాతులలో కూడా మనకు కనబడదు. ఇతరులతో పోరాడే విషయంలో ఇతర జాతులు మనకన్నా ముందుగా ఉన్నాయి. కాని తమ సొంత జాతి ప్రజల హత్యాకాండలో వారి రక్తపాతంలో ముస్లింలే అందరికంటే చాలా ముందున్నారు. దీనంతటికీ ప్రధాన కారణం కేవలం ‘‘రాజకీయాన్ని’’ (అఖీదా/మూలవిశ్వాసం) ధార్మిక ధృక్పథంగా మార్చివేయటమే.

గతంలో ఏ యుద్ధాలైతే ముస్లింలలో పరస్పరం జరిగాయో దాని వెనుక, ‘‘దైవ రాజ్య పరిపాలన (ఖిలాఫత్) కేవలం ఒక ప్రత్యేకమైన వంశస్తులకు మాత్రమే చెందిన హక్కు’’ అనే దైవిక సిద్ధాంతాన్ని ఎవరైతే తయారు

చేసారో, వారి హస్తం ఉన్నట్లు చాలా స్పష్టంగా కనబడుతుంది. వారు తప్ప ఇతరులెవ్వరు కూడా ముస్లింలపై అధికారాన్ని చెలాయించే హక్కు షరియత్ ప్రకారం లేదు అని కూడా వారు భావించేవారు. ఈ ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్య మరియు శాస్త్రీయ విప్లవాలు ఈ విధమైన మత రాజకీయ ధృక్పథాన్ని పనికిమాలిన సిద్ధాంతంగా కొట్టిపడేసాయి. కాని ఇదే కీలకమైన సమయంలో "ఇస్లామియా రాజ్య స్థాపన" ముస్లింల ధార్మిక విధి అనే ఒక నిర్వచనం పురుడు పోసుకుంది. ఇంకా ఈ నిర్వచనం ముస్లింల ఈ పరస్పర కలహాలను క్రొత్త మకుటంతో ముస్లిం సమాజంలో పునరుజ్జీవింపబడింది.

## G. ఇస్లామీ వ్యవస్థ ఏవిధంగా స్థాపించబడుతుంది.

"రాజకీయ ఇస్లాం" అనే ధృక్పథం వలన మరింత నష్టం ఏమిటంటే, అది అసలైన ఇస్లామీ రాజకీయాన్ని స్థాపించే విషయంలో ఎప్పుడూ విజయం సాధించజాలదు. ఈ సిద్ధాంతం ఎటువంటిదంటే, బండిని గుర్రానికి ముందు కట్టడంలాంటిది. ఇంకా వృక్షం అనేది సారవంతమైన నేలమీదే మొలుస్తుంది తప్ప రాతిబండపై మాత్రం కాదు. ఇదేవిధంగా ఇస్లామీ వ్యవస్థ అనేది కూడా ఎల్లప్పుడూ వాస్తవ ఇస్లామీ సమాజంలోనే స్థాపించబడుతుంది. ఎక్కడైతే ఇస్లామీ సమాజంలేదో, అక్కడ రాజకీయ ఉధ్యమాన్ని నడిపటం ద్వారాగాని, లేదా ఉరితీతల ద్వారాగాని, తుపాకీ గుళ్ళ శిక్షల ద్వారాగాని ఇస్లాం యొక్క రాజకీయ్య వృక్షాన్ని మొలకెత్తించటం

సాధ్యం కాదు. ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా ఒక హోదాను కాంక్షిస్తున్నట్లైతే, ఇస్లాం ప్రకారం అతడు ఆ హోదాకు ఏమాత్రం కూడా పనికిరాడు. షరియత్ చూపించే ఈ విధానం హదీసుల ఆధారంగా మనం చూడగలం. ఇక్కడ కొన్ని ప్రవచనాలను పొందుపరచటం జరిగింది.

1. ఎవడైతే హోదాను కాంక్షిస్తున్నాడో, అతడు మా దృష్టిలో అన్నిటికంటే కూడా అసమర్ధుడు. -(అబూ దావూద్)

2. దైవ సాక్షిగా -మేము పరిపాలనా పీఠంపై ఆ వ్యక్తిని ఎట్టి పరిస్థితులలో కూడా కూర్చోబెట్టము ఎవడైతే దానిని అడుగుతున్నాడో, ఇంకా హోదాను కాంక్షిస్తున్నాడో. -(బుఖారీ ముస్లిం)

3. మేము ప్రభుత్వ పనిపై అటువంటి వ్యక్తిని అస్సలా నియమించము ఎవడైతే దానిని కాంక్షిస్తాడో. -(బుఖారీ ముస్లిం)

4. మీలో అందరికంటే మంచి వ్యక్తి ఎవడంటే, ఎవడైతే పరిపాలనా పగ్గాలను ఏ మాత్రం కాంక్షించకుండా, దాని విషయంలో అయిష్టంగా ఉంటాడో. ఒకవేళ అతడు అనివార్య పరిస్థితులలో ఆ స్థానంలో ఉన్నా సరే. -(బుఖారీ ముస్లిం)

దీనినిబట్టి తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఎటువంటి సమాజంలో ఇస్లామీ వ్యవస్థను స్థాపించాలో అనేది. అంటే ఆ సమాజంలో వ్యక్తులలో ఎంతమాత్రం కూడా అధికార పగ్గాలను పొందాలి అనే ఆశ ఉండదు.

ఇంకా ఆ సమాజంలో ప్రతి ఒక్కడు కూడా "నేను ఈ హోదాకు పని చేయను. నాకంటే ఫలానా వ్యక్తే దానికి అర్హుడు" అని భావిస్తుంటాడు. ఇంకా వారు ఎంత ఉన్నత ఆలోచన కలిగి ఉంటారంటే, ఈ హోదాల విషయంలో తమకుతాము నిరాకరించుకొని ఉంటారు. ఎప్పుడైతే ఇటువంటి వ్యక్తుల మధ్య నాయకత్వ నియామకపు విషయం వస్తుందో, అప్పుడు అందరికంటే ఎక్కువ సమర్థుడైన వ్యక్తిని అందరూ కనిపెడతారు. అప్పుడు వారందరూ అతనిని తమ నాయకునిగా నియమించి సంతోష పడతారు. ఒకవేళ దానికి బదులుగా ఆ సమాజంలోని వ్యక్తులు తమతమ సామర్థ్యాలను ప్రకటించుకునేవారైతే, అప్పుడు ఆ సమాజంలో కేవలం పరస్పర యుద్ధాలే జరుగుతాయి తప్ప ఇస్లామీ వ్యవస్థ ఏమాత్రం స్థాపించ బడదు.

ప్రవక్త ముహమ్మద్  వారి కాలంలో ఆయన సహచరులు తమనుతాము నిరాకరించుకుని ఆలోచించేవారు. కాబట్టే ఆయనగారి కాలంలో విజయవంతంగా ఇస్లామీ వ్యవస్థ స్థాపించబడి, కొనసాగింది. మొదటి ఖలీఫా, రెండవ ఖలీఫాల కాలంలో ఇటువంటి వ్యక్తులే ముస్లిం సమాజంపై నేతలుగా ఉండేవారు. అందుకే వారికాలంలో కూడా ఇస్లామీ వ్యవస్థ విజయవంతంగా కొనసాగింది. కాని మూడవ, నాలుగవ ఖలీఫాల కాలంలో పరిస్థితి మారిపోయింది. అప్పుడు ఇస్లామీ సమాజంలో తమను తాము నిరాకరించుకొని ఆలోచించేవాళ్ళు కనుమరుగైపోయారు. (అంటే, హోదాలు పొందే విషయంలో తమకన్నా ఇతరులకు ప్రాధాన్యత ఇచ్చేవాళ్ళ కంటే, తామే హోదాను పొందాలనే వాళ్ళ సంఖ్య పెరిగిపోయింది) కాబట్టి హోదాలను మరియు ఖిలాఫత్ (పరిపాలన)ను కాంక్షించేవాళ్ళు  పోటీలో

దిగిపోయారు. అప్పుడు పరస్పర పోట్లాటల పరంపర ప్రారంభమయి పోయింది. తద్వారా అసలైన ఇస్లామీ వ్యవస్థ చిన్నాభిన్నమయిపోయింది.

ఏ సమాజంలోనైతే ప్రజలు తమ వ్యక్తిత్వాన్ని మినహాయించి ఆలోచించరో, (అంటే హోదాల గురించి ప్రాకులాడకూడదు అని భావించరో) అక్కడ ఇస్లామీ ఉధ్యమం చేయవలసిన పని ఏమిటంటే, హోదాలను కాంక్షించ కుండా విధులను నిర్వర్తించే వ్యక్తులను తయారుచేసే కృషి చేయటం. ఇస్లామీ వ్యవస్థను స్థాపించటానికి ఇదే ఏకైక మార్గం. ఇది తప్ప హర్తాళ్ళ ద్వారా, నినాదాల ద్వారా ఇస్లామీ వ్యవస్థను స్థాపించాలనుకోవటం వ్యర్ధమైన శ్రమేగాని, దానివల్ల కేవలం గొడవలు జన్మిస్తాయి తప్ప, మరో ప్రయోజనం ఏమాత్రం ఉండదు. ఇటువంటి సమాజంలో ఈవిధమైన ఉధ్యమం, ఝగడాలతో కూడుకున్న ప్రభుత్వాల సంఖ్యలో పెరుగుదలకు కారణం అవుతాయి. ఇంకా దానివల్ల గొడవలు పెరుగుతాయి తప్ప సమాజంలో ప్రక్షాళన జరుగదు.

మనిషికి అధికారాన్ని పొందాలనే ఆతృత అన్నిటికంటే ఎంతోపెద్ద ఆతృత. ఈ కారణం చేతనే ప్రతీ యుగంలో కూడా ఈ అధికార పోరాటాలు జరిగాయి. సమాజంలో ఎల్లప్పుడూ కూడా ఏదోవిధంగా అధికారాన్ని, గొప్ప హోదాలను కాంక్షించేవాళ్ళ సంఖ్య అధికంగానే ఉండింది. చారిత్రక వాస్తవం ఏమిటంటే, మానవ సమాజం ఎల్లప్పుడు కూడా అధికారాన్ని, హోదాను కాంక్షించేవాళ్ళ యొక్క అంగడిగానే ఉండింది. ఇటువంటి సందర్భంలో ఏదైనా ఒక సంస్కరణా ఉధ్యమం యొక్క పని ఏమిటంటే, అది ప్రజల యొక్క హృదయాలలో ప్రవేశించి, వారిలో ఉన్న అధికార

కాంక్షను తగ్గించటానికి కృషిచేయాలి. ఈవిధమైన ప్రాధమిక చికిత్సలాంటి ప్రక్షాళనా కార్యక్రమాన్ని సమంజసమైన పద్ధతిలో గనుక నిర్వర్తించకుండా ఎవరైతే మన ప్రస్తావిత “ఇస్లామీ వ్యవస్థ” యొక్క ఉధ్యమాన్ని తీసుకొని రంగంలో దిగినట్లైతే, అప్పుడు వారు కేవలం భూమిలో కల్లోలం రేకెత్తించటంలో తప్ప దేనిలోకూడా అభివృద్ధిని సాధించజాలరు.

ఎందుకంటే ఈ విధమైన ఉధ్యమాలవల్ల అధికార కాంక్షాపరుల సంఖ్య అధికం చేయటంలో సహాయపడుతుంది. ఎలాగంటే, గతంలో అయితే ఈ పరిపాలనా పరమైన రాజకీయ గొడవలు కేవలం ప్రాపంచిక పరమైన వ్యక్తులలో మాత్రమే పరిమితమై ఉండేది. కాని ఇప్పుడు ఈ రంగంలో ధార్మికులు కూడా వచ్చిచేరిపోయారు. అలాగే గతంలోనైతే ఈ అధికార పోరాటాలు కేవలం రాజకీయ్యం పేరుతో జరిగేవి. అయితే ఇప్పుడు ఇవే అధికార పోరాటాలు ధర్మం పేరుతో జరగటం ప్రారంభమయినాయి. దైవ ధర్మం కూడా ఆశయం అనే బజారులో ఒక రాజకీయ వస్తువుగా మారిపోయింది.

## H. ఉద్రిక్త రహిత నిర్ణయాలు తీసుకునే సామర్ధ్యం

ఇస్లామీ ఉధ్యమాన్ని రాజకీయ ఉధ్యమంగా మలచటం, మొత్తం ముస్లిం సమాజాన్ని ఉద్రిక్తులుగా చేసిఉంచటం. ఎప్పుడైతే ఇస్లాంను స్థాపించాలని అనుకుంటున్నారో అప్పుడు ఉద్రిక్త రహిత వ్యక్తుల యొక్క ఒక సమూహం ఉండటం చాలా అవసరం. ఒకవేళ ఇటువంటి ఒక ఉధ్యమం ఏదైనా ఒక ప్రభుత్వాన్ని అంతమొందించటంలో విజయం సాధించినా, అప్పుడు

కూడా ఉత్తమమైన ఒక క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటంలో విజయం సాధించజాలరు. ఎందుకంటే, ఆ ఉధ్యమం యొక్క నైజం కూడా ఏదైనా ఒక వ్యవస్థను ఇస్లాం పద్దతి ప్రకారం నడిపే సామర్ధ్యమే అంతరించి పోయింది కాబట్టి.

ఒకరోజు నేను అనుకోకుండా ఒక కర్మాగారానికి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ ఒక యంత్రాన్ని చూసాను. ఎప్పుడైతే దాని యజమాని ఒక మీటను (Button) నొక్కాడో, వెంటనే ఒక చక్రం చాలా వేగంగా తిరగటం ప్రారం -భించింది. ఈ చక్రం వేగంగా తిరుగుతూనే ఉంది, ఆ యజమాని మరొక మీటను నొక్కాడు. అంతే, వెంటనే ఆ చక్రం తన తిరిగే గమనాన్ని మార్చుకొని, దాదాపు ఆగకుండానే వెంటనే అదే వేగంతో తిరగటం ప్రారంభించింది. ఈ విధమైన సామర్ధ్యం ఎదైతే ఒక యంత్రానికి విజయాన్ని చేకూర్చుతుందో, అదే సామర్ధ్యం ఇస్లామీ రాజకీయానికి కూడా చాలా అవసరం అయిఉంది. ఇస్లామీ రాజకీయాన్ని కూడా ఆ వ్యక్తులే విజయవంతంగా నడపగలరు ఎవరైతే తమపైతాము ఎంత పటుత్వాన్ని కలిగి ఉంటారంటే, ఏదైనా ఒక క్రొత్త సమస్య వారి ముందుకు వస్తే, వెంటనే వారు తమ గమనాన్ని (దిశను) మార్చివేయగల సమర్ధులై ఉంటారు.

ఇస్లామీ వ్యవస్థను స్థాపించటానికి గాను ఎటువంటి వ్యక్తుల అవసరం ఉందంటే, పైన పేర్కొన్న ఉదాహరణలోని వ్యక్తుల వలే ఒక్కసారిగా తమ గమనాన్ని (దిశను) మార్చివేయగల సమర్ధులై ఉండాలి. ఇంకా వారు యుద్ధపుటంచుల వరకు కూడా వెళ్ళిపోయిన వ్యవహారాన్ని సయోధ్య

ద్వారా చల్లబరచగలరు. ఇంకా వారు కోపంతో రగిలిపోతూ, బదులు తీర్చుకోవటానికి సిద్ధంగా ఉన్న అగ్నిగుండం మధ్యన క్షమించివేయటానికి మరియు ఈ పీడకలను మర్చిపోవటానికి కూడా సిద్ధంగా ఉంటారు. ఇంకా వారు గొప్ప నాయకత్వపు అవకాశాలు కలిగి ఉన్నప్పటికీ తమను తాము తగ్గించుకొని సాధారణ వ్యక్తులుగా ఉండటానికి సిద్ధపడి ఉంటారు. ఇంకా వారు భయంకరమైన రెచ్చగొట్టుడు పరిస్థితుల మధ్యలో ఉన్నప్పటికీ ఒక చల్లని నిర్ణయం చేయగల సమర్థులు. ఇంకా వారు విజయటంచులపై ఉండి కూడా సాధారణ స్థితినే ప్రదర్శిస్తారు. ఈ విధమైన ప్రతికూల (తమను తాము తగ్గించుకునే) లక్షణాలు కేవలం వారిలోనే ఉంటాయి. ఎవరైతే దైవభీతి వలన తమ "అహాన్ని" చంపివేసారో. వారి మానసిక పరిస్థితి ఏవిధంగా ఉంటుందంటే, వారు తమనుతాము విమర్శనా దృష్టితో చూసుకుంటారు. ఏవిధంగానైతే దేవుడు వారిని చూస్తాడో. వారి విశ్వాసం వారిని ఎంతగా జాగృతి పరచిందంటే, స్వయంగా ఆ జాగృతియే వారి మనస్సును తన ఆధీనంలో ఉంచుకుంది. అంతేగాని, వారి మనస్సు యొక్క ఆధీనంలో వారి జాగృతి వెళ్ళిపోలేదు - ఇటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తులే ఇస్లామీ వ్యవస్థను స్థాపిస్తారు. కాని ఎప్పుడైతే ఇస్లాంను రాజకీయ ఉధ్యమంగా మార్చటం జరిగిందో, అప్పుడు జరిగిన అతి పెద్ద నష్టం ఏమిటంటే, ఇటువంటి సచ్ఛీలత కలిగిన వ్యక్తులు జన్మించే ఆస్కారం సంపూర్ణంగా లేకుండా పోతుంది. ఇస్లాం పేరుతో రాజకీయ ఉధ్యమం నడపటం ఎటువంటిదంటే బహుశా "ఆశ్రయం" పేరుమీద దాని యొక్క భాగాన్ని నరకటమే అవుతుంది, ఏ భాగంపైనైతే ఆ "ఆశ్రమం" నిర్మించబడనున్నదో.

# 7.సందేశ కార్యం యొక్క శక్తి సామర్థ్యాలు

ముస్లింల నిరంతర పరిశ్రమ (Mission) దైవ సందేశ కార్యమే. ఇదే పరిశ్రమ వారి ప్రాపంచిక మరియు పరలోక సాఫల్యాలకు హామీనిస్తుంది. ఈ సందేశ కార్యక్రమాన్ని నిర్వర్తించటం ద్వారానే ఈ ముస్లిం సమాజం దేవుని వద్ద ప్రవక్త ముహమ్మద్ వారి అనుచర సమాజంగా నిర్ణయింపబడి లేపబడుతుంది. ఈ సందేశ కార్యక్రమాన్ని నిర్వర్తించటం ద్వారానే ఈ ప్రపంచంలో దానికి రక్షణ మరియు విజయం ఖచ్చితంగా లభిస్తుంది. ముస్లింలు ఈ సందేశ కార్యక్రమాన్ని విడిచిపెట్టినట్లైతే, దేవుని దృష్టిలో నీచులు అయిపోతారు. ఏవిధంగానైతే యూదులు తమ సందేశ దాతల హోదాను విడిచిపెట్టి దేవుని దృష్టిలో దుష్టులు అయిపోయారో. ఈ సందర్భంగా ఖురాన్‌లో చెప్పబడిన ఈ క్రింది వాక్యాన్ని గమనించండి.

**“ప్రవక్తా! నీ ప్రభువు తరుపు నుండి నీపై అవతరించిన దానిని ప్రజలకు అందజెయ్యి. ఒకవేళ నీవు ఆ విధంగా చెయ్యకపోతే, ఆయన ప్రవక్తగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించనట్లే. ప్రజల బారినుండి అల్లాహ్ నిన్ను రక్షిస్తాడు. ఆయన (నీకు ప్రతికూలంగా) అవిశ్వాసులకు విజయం పొందే మార్గాన్ని ఎన్నటికీ చూపడు అని నమ్ము”-5:67**

ఈ వాక్యం ప్రత్యక్షంగా ఒకవేళ ప్రవక్త ముహమ్మద్ వారితో ఉన్నప్పటికీ ముస్లింలు ఆయన అనుచరులే కాబట్టి, వారికి కూడా ఇది వర్తిస్తుంది. ఈ వాక్యం ద్వారా తెలుస్తున్న మొదటి విషయం ఏమిటంటే, దేవుడు అవతరింపచేసిన విద్యను ప్రజలకు చేరవేయాలి. ఇదే అసలైన పని,

దేనినైతే అల్లాహ్ ముస్లింల ద్వారా చేయించదలిచాడో. **“ఈ విధంగా మేము మీకు మధ్యస్త సమాజంగా చేసాము. ఎందుకంటే మీరు ప్రజలపై సాక్షులుగా ఉండటానికి, అలాగే ప్రవక్త మీపై సాక్షిగా ఉండటానికి”-2:143** ముస్లింల ఈ బాధ్యత గురించి ఒక హదీసులో ఈవిధంగా ఉంది. ‘‘మీరు ఈ భూమిపై దేవుని తరుపున సాక్షులుగా ఉన్నారు’’ వాస్తవమైన ఒక విషయం ఏమిటంటే, ఎవరైనా ఒక వ్యక్తిగాని, లేదా ఏదైనా ఒక సమూహంగాని ఏ లక్ష్యం కోసమైతే నియమించబడిందో, ఆ లక్ష్యాన్ని నిర్వర్తించటంగాని, లేదా నిర్వర్తించటానికి పూనుకోవటంగాని చేసినప్పుడే, దాని భవిష్యత్తు నిర్ణయింపబడుతుంది. ఒకవేళ ఈ సమాజం తనకు నిర్ణయింపబడిన ఈ బాధ్యతను గనుక నిర్వర్తించినట్లైతే అప్పుడు దానికి అన్ని రకాల బహుమానాలు లభిస్తాయి. ఒకవేళ అది తన ఈ బాధ్యతను విడిచిపెట్టి మరొక పనిని -అది ఎంత విస్తృతమైనది అయినా సరే- చేపట్టినట్లైతే, ఆ పని తన ప్రభువు యొక్క దృష్టిలో ఏవిధమైన గౌరవాన్ని కూడా ప్రసాదించదు. ఈ విషయంలో ముస్లింలు దేవుని యొక్క ఆ హెచ్చరికకు భయపడాలి, ఏ హెచ్చరిక అయితే గతంలో వీరికంటే ముందు గ్రంధాన్ని పొందిఉండి, ఈ బాధ్యతను కలిగి ఉన్నారో. (అంటే యూదులు అని అర్థం). వారు ఈ సందేశ బాధ్యతను విడిచిపెట్టి, దేవుని పేరుతో రకరకాల ఇతర పనులు చేస్తుండేవారు. ఈ విషయం ఖురాన్‌లో...

**“ఏదైనా సిగ్గుమాలిన పనిచేసినప్పుడు, ఈ ప్రజలు ఏమంటారంటే,‘ఈ పద్దతినే మా తాత ముత్తాతలు అవలంబిస్తూ ఉండగా మేము చూశాము. ఇలా చేయండి అని అల్లాహ్‌యే మమ్మల్ని ఆదేశించాడు”-7:28**

**గ్రంథోపదేశాలను ప్రజలలో వ్యాపింపజేయాలని, వాటిని మరుగుపరచరాదని, అల్లాహ్ వారితో చేయించిన ప్రమాణాన్ని కూడా గ్రంథ ప్రజలకు జ్ఞాపకం చెయ్యండి. కాని వారు గ్రంథాన్ని తమ వీపుల వెనుక పడవేశారు. స్వల్ప మూల్యానికి దానిని అమ్మివేశారు. వారు చేసే ఈ వ్యాపారం ఎంత చెడ్డది! తాము చేసిన పనులకు సంతోషపడేవారూ, యదార్థంగా తాము చేయని పనులకు తమకు ప్రశంసలు లభించాలని కోరేవారు శిక్షను తప్పించుకుంటారని భావించకండి. వాస్తవానికి వారికొరకు బాధాకరమైన శిక్ష సిద్ధంగా ఉంది. భూమికీ, ఆకాశాలకూ యజమాని అల్లాహ్, ఆయన శక్తి సమస్తాన్నీ ఆవరించివుంది"-3:187-189** దైవ గ్రంథాన్ని పొందిన ఏదైనా ఒక సమూహం, దేవుడు అవతరింపజేసిన హితోపదేశాన్ని దేవుడు ఆదేశించినట్లు దైవదాసులకు గనుక అందించకపోతే అప్పుడు ఆ సమూహం దేవుని దృష్టిలో దిగజారిపోతుంది. దైవ సందేశ కార్యక్రమాన్ని విడిచిపెట్టి, ఇతర పనులు చేయటం మరియు ఆ పనిని దైవప్రస్తావిత (దైవ ప్రసన్నత) కార్యంగా నామకరణం చేయటం కేవలం మనిషి చేసే నేరాన్ని పెంచుతుందే తప్ప ఎవరికీ ధార్మిక మెప్పు (Credit) పొందే అర్హతను కల్పించదు.

## A. సమస్యల పరిష్కారం దైవ సందేశ కార్యమే

సందేశ కార్యాన్ని ఆదేశిస్తూ దైవం చెప్పిన విషయం ఏమిటంటే, "దేవుడు మిమ్మల్ని ప్రజలనుండి రక్షిస్తాడు" అని. అంటే సందేశ కార్యంలో ముస్లింల సమస్త సమస్యల పరిష్కార రహస్యం దాగి ఉందని. ముస్లింలు ఈ ప్రపంచంలో ఏ ప్రజల మధ్యన ఉంటున్నారో, వారి తరుపు నుండి అనేక రకాలైన కష్టాలు సహజంగానో లేక అసహజంగానో వచ్చి పడతాయి. కాని ముస్లింలు వాటన్నింటి కోసం వేరువేరుగా తమ బలాన్ని వెచ్చించ

వలసిన అవసరం లేదు. వారి ప్రభువు వారి కొరకు ఒక మొత్తాన్ని ఇచ్చేసాడు అది అన్నిటికీ పరిష్కారయోగ్యమైనది. అది ఏమిటంటే, దైవ సందేశం కార్యము. ఒకవ్యక్తి తన జీవితంలో ఎన్నో అవసరాలు కలిగిఉంటాడు. కాని అతడు ప్రతి అవసరం కోసం వేరువేరుగా తన దృష్టిని కేంద్రీకరించడు. కేవలం "డబ్బు" సంపాదించటం పైనే తన పూర్తి బలాన్ని, దృష్టిని లఘ్నం చేస్తాడు. ఎందుకంటే సమస్త సమస్యలకు పరిష్కారం ఈ డబ్బే కనుక. డబ్బు అనేది కేవలం ఒక వస్తువు మాత్రమే. కాని అది చేతికి అందితే ఏ అవసరాలైతే ఉన్నాయో, అవి స్వతహాగానే పూర్తి అయిపోతూ ఉంటాయి. ఇంచుమించు ఇదే పరిస్థితి దైవ సందేశ కార్యక్రమానిది కూడా. ఈ ప్రపంచంలో ఏ సమస్యలైతే ముస్లిం సమాజానికి వస్తున్నాయో, వాటన్నింటికీ ఏకైక పరిష్కారం కేవలం సందేశ కార్యక్రమమే. దైవ సందేశ కార్యక్రమంలో నిష్పక్షపాత మానవుని యొక్క రహస్యం దాగి ఉంది. **"సత్య తిరస్కారులకు దేవుడు మార్గం చూపడు"-15:67** అంటే అర్థం సందేశ కార్యక్రమం తరువాత మీ వ్యతిరేకులు మీకు వ్యతిరేకంగా ఎట్టి పరిస్థితులలో కూడా తమ లక్ష్యాన్ని సాధించలేరు అని. మీరు చేసే సందేశ కార్యక్రమాల వల్ల వారి మార్గాలు మూసుకొనిపోతూ ఉంటాయి. దైవ సందేశ కార్యక్రమం యొక్క విజయ రహస్యం ఇదే. దానినే ప్రవక్త ముహమ్మద్ వారు మక్కాలోని తిరస్కారులకు వినిపించారు. ఈ విషయం మనం ఈ క్రింది చూడగలం.

*"మీరు నాకు ఒక వచనాన్ని ఇచ్చేయండి (సత్య స్వీకార ప్రమాణం చేయండి) తరువాత మీరు మొత్తం అరబ్ యొక్క పాలకులుగా మారిపోతారు. ఇంకా అరబ్బేతరులు మీకు విధేయత చూపుతారు"*

-(అల్ బిదాయ వల్ సిహాయ, 2వ భాగం, 123 పేజి)

ప్రవక్త ముహమ్మద్ వారి జీవితం ఖురాన్ ప్రబోధనలకు సంపూర్ణ ఆదర్శ దాయకం. ప్రవక్తవారు తనకు ఎదురైన వివిధ రకాల సమస్యలను ఎదుర్కోటానికి బదులు తన మొత్తం ఏకాగ్రతను సందేశ కార్యక్రమంపైనే ఉంచారు. దాని ద్వారానే దేవుడు అన్ని సమస్యల యొక్క పరిష్కారం చాలా సులువుగా చూపించాడు. ఉదాహరణకు: హుదైబియా ఒప్పందం. ఈ ఒప్పందం జరిగే సందర్భంలో తిరస్కారులు ప్రవక్తవారిని సమస్యల, కష్టాల సుడిగుండంలో నెట్టివేసారు. చివరకు వారు దైవ గృహమైన కాబా సందర్శనానికి కూడా అనుమతించలేదు. అయినప్పటికీ ప్రవక్తవారు ఈ సత్యతిరస్కారుల ప్రతీ డిమాండును అంగీకరించి, పది సంవత్సరాల వరకు కూడా ఇరువురి మధ్యన యుద్ధం జరగకూడదు అనే వారి షరతును కూడా అంగీకరించి, వారితో ఒప్పందం చేసుకున్నారు. ఈ సత్యతిరస్కారుల గొంతెమ్మ కోరికలను మన్నించి, సందేశ కార్యక్రమానికి మార్గం సుగుమం చేయవలసి ఉంది. సమస్య యుద్ధ ప్రాతిపదికపై ఉంటే, దాని పరిష్కారాన్ని ప్రవక్త ముహమ్మద్ సందేశ ప్రాతిపదికపై చూడసాగారు.

కాబట్టి ఈ ఒప్పందం తరువాత ఎప్పుడైతే శాంతి నెలకొందో, వెంటనే ప్రవక్తవారు ఒకవైపు ఇతర దేశాలకు సందేశ ప్రతినిధి బృందాలను పంపటం ప్రారంభించి, అలాగే రెండవవైపు అరబ్బు వర్గాలలో ఈ సందేశ కార్యక్రమాన్ని సంపూర్ణ బలంతో వ్యాపింపచేసారు. దీని పర్యవసానంగా ముస్లింల సంఖ్య చాలా వేగంగా పెరగటం ప్రారంభించింది. హుదైబియా మైదానం నుండి ప్రవక్తవారు సుమారు 1500 మంది ముస్లింలతో వెనుదిరిగారు. రెండు సంవత్సరాల తరువాత ప్రవక్తవారు 10,000 మంది ముస్లింలతో మక్కాపై విజయం సాధించారు. అప్పుడు ఏవిధమైన రక్తపాతం కూడా జరుగలేదు.

హిజ్రీ ఏడవ శతాబ్దంలో సరిగ్గా ఇదే పద్ధతిని అనుసరించి ముస్లింలు మంగోలియుల మీద విజయం సాధించారు. మంగోలియ్యుల సైనిక దండయాత్ర ఎంత పటిష్టమైనది అంటే, ఒకవేళ ఎవరైనా "మంగోలి-య్యులు ఓడిపోయారు" అని అంటే, ఎట్టి పరిస్థితులలో కూడా ఆ విషయాన్ని నమ్మకూడదు అని ఆ రోజులలో అనుకునేవారు. అంటే అంతటి బలమైన సైన్యం అని అర్థం. ఎక్కడైతే ముస్లింల ఖడ్గాలు నిస్సహాపడిపోయాయో, అక్కడే సందేశ కార్యక్రమం ఈ కల్లోలాన్ని (మంగోలియ దండ యాత్రలను) విజయవంతంగా ఆర్పింది. ముస్లింల సందేశ ప్రచార కార్యక్రమం వల్ల మంగోలియుల ఒక పెద్దభాగం ముస్లింలుగా మారిపోయారు. ఎవరైతే ముస్లింలను అంతమొందించటానికి బయలుదేరారో, స్వయంగా వారే ముస్లింలలో చేరిపోయారు. ఇస్లామీ సమాజంలో ఒక భాగంగా మారిపోయారు.

ఆ తరువాత కాలంలో ముస్లిం సమాజానికి ఏ సమస్యలైతే ఎదురయ్యాయో, వాటికి అతిపెద్ద ఏకైక కారణం ఏమిటంటే, వారి మదిలో నుండి సందేశ నైజం అనేదే పూర్తిగా కనుమరుగైపోయింది. "ధర్మ పరిశ్రమ" పేరుతో ఏఏయో రకరకాల పనులు చేయటం ప్రారంభించారు. ఒక బహిరంగ రహస్యం ఏమిటంటే, దేవుని ఈ భూమిపై ఈ విధమైన స్వయం కల్పిత పనులవల్ల ఏవిధమైన ప్రయోజనం ఉండదు. ఒకవేళ మీరు ఒక గోధుమ గింజ రూపంలో ఒక రాయిని చెక్కి, దానిని భూమిలో పాతినట్లైతే ఆ రాళ్ళ ముక్కల వల్ల గోధుమ మొక్కలు ఏమాత్రం కూడా మొలకెత్తవు. బహుశా ఆ రాళ్ళను చెక్కే సందర్భంలో మీరు మీ నేర్పరితనాన్ని ఎంతగా ప్రదర్శించినా సరే. గోధుమ మొక్కలు కేవలం గోధుమ గింజలతోనే

మొలుస్తాయి తప్ప గోధుమ గింజలను పోలియున్న రాళ్ళ ముక్కలతో మాత్రం కాదు. ఈ విషయాన్ని మేము కొన్ని ఉదాహరణలతో వివరించ దలిచాము.

## B. సందేశ కార్య విస్మరణ-దాని పర్యవసానాలు

1. ప్రస్తుత కాలంలో ముస్లిం సమాజంలో ఏ సమస్యలైతే ఉత్పన్న మయినాయో, వాటిలో అత్యంత పెద్ద సమస్య ఏమిటంటే, "వలసవాదం" (కొలనియలిజమ్/పాశ్చాత్త దేశాల ఆక్రమణలు). ఈ సమస్య ముస్లిం సమాజాలను కేవలం రాజకీయం వైపునకు మలచటమే కాకుండా అనేకమైన సమస్యలలో పడవేసింది. ఒకవేళ ఆంగ్లేయులలో గనుక సందేశ కార్యక్రమం నిర్వహించినట్లైతే (ఎలాగైతే మంగోలియన్ల విషయంలో జరిగిందో)ఆ ఆంగ్లదేశం (బ్రిటన్) కూడా టర్కిలా పరిపూర్ణ ముస్లిం దేశం అయివుండేది. ఆంగ్లేయులు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించే నైజం కలిగి ఉన్నారు అని చెప్పటానికి నిదర్శనం ఏమిటంటే, వారు అధికారికంగా ఉన్నప్పటికీ వారి జనాలు ముస్లింలుగా మారుతుండేవారు. కాని గత కొన్ని వందల సంవత్సరాల కాలంలో ముస్లింలు ఏనాడూ కూడా ఈ ఆంగ్లేయులకు దైవ సందేశం ఇవ్వాలని ఆలోచించలేదు. ఒకవేళ ఎవరైనా ఒకవ్యక్తి ఈ ప్రతిపాదనను ఉంచితే, అతనిని ఆంగ్లేయుల ఏజంట్‌గా ముద్రవేసారు. ఇంకా ఇతడు ముస్లింలను స్వాతంత్ర పోరాటం అనే జిహాద్ నుండి దూరం చేయటానికి కృషి చేస్తున్నాడు అని అపనిందలు వేసారు. కాబట్టి ఈ సందర్భంగా వారు చేసిన తప్పులను నేను ఇక్కడ ప్రస్తావించదలచుకోలేదు.

నేను ఆంగ్లదేశపు ఒక తాజా (latest) పుస్తకం తాతార్ ఖాన్క అంగ్రేజ్ అనే పుస్తక రచయిత గాబ్రియేల్ రో రాసిన ఒక వ్యాసం యొక్క రిఫరెన్సు ఇస్తున్నాను. ఈ వ్యాసం లండన్లో ప్రచురణ అయ్యే 'సండే టైమ్స్' అనే పత్రికలో (1978/10/22) ప్రచురింపబడింది. ఆ రచయిత కొన్ని చారిత్రక ఆధారాలతో రాసింది ఏమిటంటే, "For a crucial moment in the thirteenth century England faced the prospect of being totally converted-lock, stock and barrel-into a Muslim country" (క్రీస్తు శకం 13వ శతాబ్దంలో ఒక సున్నితమైన క్షణంలో ఆంగ్లదేశానికి ఒక ఆస్కారం ఉత్పన్నమైంది. అది ఏమిటంటే, ఆ దేశం సంపూర్ణంగా ముస్లిం దేశంగా మారిపోయేది). దాని వివరణ ఏమిటంటే, ఆ ఆంగ్లదేశ రాజు జాన్ లాక్ లెండ్ (1167-1216) చర్చివారి యొక్క ప్రవర్తన వల్ల క్రైస్తవ్యంతో విసుగెత్తిపోయాడు. ఇంకా తన రాజ్యంతో పాటు తానుకూడా ముస్లింగా మారిపోయి ముస్లిం ఖలీఫాను అనుసరించటానికి కూడా నిర్ణయించు కున్నాడు. అతడు 1213లో ముగ్గురు వ్యక్తుల ఒక రహస్య ప్రతినిధి బృందాన్ని ఆనాటి ముస్లింల నాయకుడు నాసిర్లి -దీనిల్లాహ్ వద్దకు పంపించాడు. వారు ప్రయాణం చేసి మురాకో దేశం చేరి ఆయనతో కలిసారు. వారు తమ రాజుగారి ఆ సందేశాన్ని ముస్లింల నాయకునికి అనువాదం చేసి వినిపించి, మా రాజుగారు మీ చేతుల మీదుగా ఇస్లాం ధర్మాన్ని స్వీకరించాలని భావిస్తున్నారని చెప్పారు.

కాని ఈ నాసిర్ లీదీనిల్లాహ్ మాత్రం సందేశ ప్రచార నైజం లేనివాడు. ఇంకా ఈ ప్రతిపాదనను పట్టించుకోలేదు. కాబట్టి ఆ ప్రతినిధి బృందం తిరిగి తమ దేశం వెళ్ళి పోయింది. ఈ విషయం తెలిసిన ఆ ఆంగ్లదేశ రాజు చాలా దుఃఖానికి గురయ్యాడు, చివరకు ఏడ్చాడు కూడా. ఒకవేళ

ఆరోజే ఆ రాజును ఇస్లాంలో చేర్చుకున్నట్లైతే, మొత్తం ఆ ఆంగ్లదేశం అంతా కూడా ఇస్లాం స్వీకరించి ఉండేవారు. ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదు. అలాగే వలసవాద (Colonialism) మరియు యూరప్ యొక్క రెండవ పునరుజ్జీవన (french revulation) చరిత్ర మరోలా ఉండేది. ఇంకా ఎవరైతే కొద్దికాలం క్రితం ఇస్లాం యొక్క పతాకాన్ని కూలగొట్టాలని పూనుకున్నారో, స్వయంగా వారే ఇస్లాం యొక్క పతాకాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చేశారు. చివరికి ఇస్రాయీల్ యొక్క సమస్య అసలు ఉద్భవించనే ఉద్భవించేదికాదు. కాని ఈ ఇస్రాయీల్ ఈరోజు మొత్తం ఇస్లామీ ప్రపంచాన్ని తన గుప్పెట్లో బిగించి ఉంచింది.

2. ఇస్రాయీల్ దేశాన్ని ఒకవేళ ఆంగ్లేయులు నిర్మించినప్పటికీ, ఈరోజు దానికి అతిపెద్ద అండగా నిలిచింది మాత్రం అమెరికానే. ఈ సమస్య ముస్లిం ప్రపంచాన్ని అతి పెద్ద ప్రాతిపదికపై ప్రభావితం చేసింది. అలాగే మొత్తం ముస్లిం ప్రపంచం దానికి వ్యతిరేకంగా ఏకమైపోయింది. అయినప్పటికీ ఈ అరవైనాల్గు సంవత్సరాల సుదీర్ఘ పరిశ్రమ చేసినప్పటికీ ఇప్పటి వరకు ముస్లింలకు ఈ విషయంలో ఏటువంటి విజయం కూడా కలుగలేదు. ఒకవేళ సత్యసాక్ష్యం నిమిత్తమైనా సరే మనం యూదులకు ఇస్లాం సందేశం ఇవ్వాలనుకున్నపుడు యూదులు ఇస్లాం ధర్మాన్ని స్వీకరిస్తారు అనేవిషయానికి వస్తే, ఈ విషయంలో మనకు ఏవిధమైన శుభవార్తలు కనబడటం లేదు. కాని యూదుల యొక్క చెప్పుకోదగ్గ ఒక సంఖ్య ఇస్లాం స్వీకరిస్తుంది అనే విషయం చాలా తక్కువగా ఆశించే విషయం. నిర్ధిష్టమైన కారణాల వల్ల అనుభవపూర్వకంగా ఈ విషయం చెప్పగలం. అయితే, సందేశ ప్రచార విధానం యొక్క విషయానికి వస్తే,

ఇక్కడ కూడా దాని వినియోగం ఎంతైనా ఉంది. సందేశ ప్రచార విధానం ఒకవేళ ప్రత్యక్షంగా యూదులకు ఏమంత ప్రభావితం చేయదనుకుంటే, అప్పుడు పరోక్ష పద్దతి ద్వారా వారు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉండేవి. కాని సందేశ ప్రచార ప్రాముఖ్యత లేని కారణంగా ముస్లింలు దానిని ఉపయోగించలేక పోయారు.

పరోక్ష పద్దతి అంటే అర్ధం, అమెరికా మీద సందేశ ప్రచారం అని. అమెరికా ఇస్రాయీల్ యొక్క నిజమైన సంరక్షకుడు అనే విషయం సర్వ సామాన్యమైన విషయమే. కేవలం అమెరికా వల్లనే ఇస్రాయీల్ జీవిస్తుంది. అమెరికా శాస్త్ర సాంకేతిక సమాజం కాబట్టి అక్కడ ఇస్లాం యొక్క సందేశానికి అతి పెద్ద క్షేత్రం కాగలదు. కాని ముస్లింల సందేశ కార్యక్రమం అమెరికాలో సూన్య స్థితిలో ఉంది. ఎప్పుడైతే హిందూయిజం, బౌద్ధిజం తన ప్రచార నిమిత్తం అతి విలువైన అవకాశాలను పొందుతున్నారో. మేము ఇక్కడ జ్ఞాపకం చేయదలచుకున్న విషయం ఏమిటంటే, 1884లో సయ్యద్ జమాలుద్దీన్ ఆఫ్ఘాని మరియు అతని శిష్యుడు ముఫ్తీ ముహమ్మద్ అబ్దుహు ప్యారిస్‌లో ఉన్నప్పుడు జమాలుద్దీన్ గారు తన శిష్యునితో ఈవిధంగా చెప్పారు. ‘‘యూరోపియన్‌లు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఒకవేళ దాని సందేశాన్ని మంచి పద్దతిలో వారి ముందు ప్రచారం చేస్తే గనుక. ఎందుకంటే, ఎప్పుడైతే వారు ఇస్లాం ధర్మాన్ని, అలాగే ఇతర ధర్మాలను తులనాత్మక (comparative) అధ్యాయనం చేసారో, అప్పుడు వారు వీటిలో సిద్ధాంత సరళత, మరియు ఆచరణల సౌలభ్యతల బేధాలను కనుగొన్నారు. అలాగే పాశ్చాత్తులలో ఇస్లాం ధర్మాన్ని స్వీకరించే విషయంలో అందరికంటే దగ్గరలో అమెరికన్లు ఉన్నారు. ఎందుకంటే ముస్లిం సమాజాలకు మరియు యూరోపియన్ జాతులకు

మధ్య ఏ పాత శతృత్వాలైతే ఉన్నాయో, అటువంటి శతృత్వాలు ఈ అమెరికన్‌లకు మరియు ముస్లింలకు మధ్యన లేవు కాబట్టి.

-(జమాలుద్దీన్ అల్ ఆఫ్ఘాని, తాలీఫ్‌మహ్‌మూద్, అబూరియ 50)

తన గురువుగారి నోట నుండి ఈ మాట విన్న తరువాత ముఫ్తి ముహమ్మద్ అబ్దుహుగారు వారితో ఇలా అన్నారు. ''అటువంటప్పుడు మనం ఈ విధమైన రాజకీయ పోరాటాన్ని విడిచిపెట్టి, అమెరికాలో సందేశ ప్రచార కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టకూడదు?'' అని. జమాలుద్దీన్ ఆఫ్ఘానిగారి రాజకీయ జిహ్వానికి ఈ సందేశ కార్యక్రమం ఒక స్వల్పమైన పనిగా కనబడింది. అందుకే ఆయనగారు తన శిష్యునితో ''నీవు నిరుత్సాహపరిచే మాటలు మాట్లాడు తున్నావేమిటి?'' అని అన్నారు. సయ్యద్ జమాలుద్దీన్ ఆఫ్ఘాని గారు అత్యంత అసాధారణమైన సామర్ధ్యాలు కలిగి ఉన్న మనిషి. ఒకవేళ ఆయన గారు తన మొత్తం బలాన్ని సందేశ ప్రచార కార్యక్రమంలో గనుక ఉపమోగించి ఉన్నట్లైతే అమెరికాలో ఒక గొప్ప సందేశ కార్యక్రమం వ్యాప్తి జరిగేది. ఒకవేళ ఆయనగారు వంద సంవత్సరాల క్రితమే ఈ సందేశ కార్యాన్ని ప్రారంభించి ఉన్నట్లైతే, బహుశా అమెరికా మొత్తం కూడా ఒక ఇస్లామీ రాజ్యంగా మారిపోయి ఉండేదంటే అతిశయోక్తి కాదు. ఈ విధంగా అమెరికాలో ఇస్లాం గనుక వాప్తి చెందిఉంటే, అప్పుడు ఇస్రాయీల్ యొక్క పరిస్థితి మరోలా ఉండెడిది. ఇప్పుడున్న పరిస్థితిలా కాకుండా. ఈవిషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మరొక విధంగా చెప్పాలంటే ఏవిధంగానైతే హవాజన్ (ఆరు వేల మంది) తెగవారు ముస్లింలుగా మారిపోయినప్పుడు, సఖీఫ్ (తాయఫ్) తెగవారు ఆయుధాలను పడవేసిన చరిత్ర గడచిందో, అదే చరిత్ర తిరిగి రెండవసారి పునరావృతమయ్యేది.

3. ప్రస్తుత కాలంలో ముస్లింల అతిపెద్ద సమస్య ఏమిటంటే, వారి శాస్త్రీయ మరియు పారిశ్రామిక వెనుకబాటుతనం. దీని కారణంగా వీరు ఎన్ని అసంఖ్యాక త్యాగాలు చేసినప్పటికీ, ఈ పాశ్చాత్త వలసవాదుల నుండి ఏ రాజకీయ స్వాతంత్ర్యాన్నైతే పొందారో, తిరిగి అదే వలసవాదుల యొక్క పారిశ్రామిక అణచివేతకు బలైపోయారు. వాస్తవానికి చమురును ఉత్పత్తి చేసే దేశాలు ముస్లిం దేశాలు. ఏ సంపదనైతే ఈ ముస్లిం దేశాలు చమురు ద్వారా సంపాదిస్తున్నాయో, అదే సంపద తిరిగి ఏదోవిధంగా ఈ పాశ్చాత్త దేశాలకు మరలిపోతుంది. ఎందుకంటే ఈ పాశ్చాత్త దేశాలు శాస్త్ర సాంకేతిక మరియు పారిశ్రామిక రంగాలలో అభివృద్ధిని సాధించి పైచేయిగా ఉన్నాయి కాబట్టి. తద్వారా వీరు ఈ ముస్లిం దేశాల సమస్త కదలికలపై తమ నీడను (దృష్టిని) ఆవరించి పెట్టాయి.

చూడటానికైతే ఈ సమస్యకు మరియు సందేశ ప్రచార కార్యక్రమానికి మధ్యన ఏ మాత్రం సంబంధం లేనట్లుగా కనబడుతుంది. కాని వాస్తవానికి ఈ రెండింటికీ అవినాభావ సంబంధం ఉంది. శాస్త్ర సాంకేతికతను, పారిశ్రామికతను ఉనికిలోనికి తెచ్చినవారు వాస్తవానికి మానవులే అయిఉంటారు. అంటే, ఒకవేళ మనుషులు గనుక పనికివచ్చే వాళ్ళుగా మారిపోతే, అప్పుడు ఈ పారిశ్రామికత మరియు శాస్త్ర సాంకేతికత వాటికవే పనికివచ్చేవిగా మారిపోతాయి. ప్రవక్త ముహమ్మద్ వారికి స్వయంగా రాయటం వచ్చేదికాదు. **“ఓ ప్రవక్తా! నీవు ఇంతకు పూర్వం ఏ గ్రంథాన్నీ చదివేవాడవు కావు, నీ చేతితో వ్రాసేవాడవూ కావు”-29:48** కాని తన సందేశం ద్వారా ఎంతోమంది రాసేవాళ్ళను ఆయన సంపాదించుకున్నారు. వారందరూ ప్రవక్తవారి దైవసందేశాన్ని తమ హస్తాలతో గ్రంథస్తం చేసారు.

ప్రస్తుత కాలంలో ఈ విషయంలో జపాన్ దేశాన్ని ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. ఈరోజు జపాన్ శాస్త్ర సాంకేతిక మరియు పారిశ్రామిక రంగాలలో అందరికంటే ముందు వరుసలో ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, 19వ శతాబ్దంలో జపాన్‌లో ఇస్లాం ప్రచారానికి అసాధారణమైన అవకాశాలు తెరచుకున్నాయి. జపాన్ చక్రవర్తి మిజి (1868-1912) జపాన్‌లో క్రైస్తవ్యం ప్రవేశించటాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఎందుకంటే, క్రైస్తవ్యం అనేది "మతం ముసుగులో" పాశ్చాత్య వలసవాద బలగాలకు ఆకుపచ్చ తివాచీ పరచటం లాంటిది కాబట్టి. అతడు ఆలోచించింది ఏమిటంటే, క్రైస్తవ్యాన్ని ఆపటానికిగాను ఇస్లాంను జపాన్‌లో వ్యాపింపజేయాలని. ఇంకా అతడు ఎప్పుడైతే "క్రైస్తవ్యం జపాన్‌లో ప్రవేశించటం అంటే, వలసవాదుల కొరకు తలుపులను తెరవటమే" అని భావించాడో, అప్పుడు ఇస్లాంను ఒక పనికివచ్చే వస్తువుగానే భావించాడు. 1891లో టర్కీ సుల్తాన్ అబ్దుల్ హమీద్ సాని (1842-1918) వద్దకు ఒక ప్రభుత్వ బృందాన్ని అతడు పంపాడు. ఆ బృందం వద్ద ఒక ఉత్తరం ఉంది. దానిలో ఈ విధంగా రాసి ఉంది. "సుల్తాన్! మీ బోధకులను జపాన్ పంపండి. తద్వారా మా జపనీయులు ఇస్లాం యొక్క బోధను తెలుసుకునే అవకాశంతో పాటు జపానీయ్యుల మరియు ఇస్లామీ ప్రపంచం మధ్యన అర్థవంతమైన సంబంధాలు ఏర్పడగలవు" అని.

కాని దురదృష్టం ఏమిటంటే, ఆ సుల్తాన్‌లోగాని, అతని చుట్టూ గుమిగూడి ఉన్న పండితులలోగాని ఏ ఒక్కరికి కూడా ఈ ఇస్లాం సందేశ ప్రచారంపై ఏమాత్రం కూడా ఆశక్తిలేదు. చివరికి ఆ బృందానికి కృతజ్ఞతలు చెప్పి వెనుకకు పంపించివేయటం జరిగింది. కాబట్టి అక్కడ ఏవిధమైన సందేశ

కార్యక్రమం జరుగలేదు. ఒకవేళ ఆ అవకాశాన్ని అందిపుచ్చుకొని, 1891లోనే జపాన్‌లో గనుక ఇస్లాం సందేశ ప్రచారాన్ని ప్రారంభించి ఉన్నట్లైతే ఇప్పుడు జపాన్ ఒక ముస్లిం దేశంగా అవతరించి ఉండేది. అలాగే ముస్లింల శాస్త్ర సాంకేతికత, పారిశ్రామిక వెనుకబాటుతనం పూర్తిగా సమసిపోయి ఉండేది. ఈ విషయంలో ఏమాత్రం సందేహంలేదు.

4. ఇప్పుడు మనం భారతీయ ముస్లింల సమస్యలను పరిశీలిద్దాం! ఈ సమస్యకూడా చాలా వరకు సందేశ ప్రచార రాహిత్యం కారణంగానే ఉద్భవించిన సమస్య. ఈ హిందూ దేశంలో కూడా ఇస్లాం యొక్క సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడు కూడా సందేశం ఇవ్వాలనే సౌమ్యమైన ప్రయత్నం జరుగలేదు. ఇక్కడ ఎవరైతే ఇస్లాం యొక్క ఆశ్రయంలో ప్రవేశించారో, వారు చాలా వరకు తమ సొంత ఇచ్ఛతో వచ్చిన వారే తప్ప ఏ ముస్లిం యొక్క సందేశ ప్రయత్నంవల్ల కాదు. సూఫీల చేతుల మీదుగా గతంలో చాలా మంది ఇస్లాం స్వీకరించారు. ఈ మత మార్పిడి సంఘటనలు ఏవైతే జరిగాయో అవి కొందరు ఒక సంఘంగా ఏర్పడి సందేశ ప్రచార కృషివల్ల జరిగిన సంఘటనలు అని చెప్పటం చాలా కష్టం. ఈవిధమైన మార్పిళ్ళు ఏవిధమైన మత విద్వేషాలు లేని పురాతన కాలంలో విరివిగా జరిగేవి. ఇంకా జనాలు సాధారణమైన కారణాలవల్ల తమ మతాన్ని మారటానికి సిద్ధంగా ఉండేవారు.

జవహర్‌లాల్ నెహ్రూ ఈవిధంగా వ్రాస్తున్నారు: "భారత దేశంలో ఇస్లాం ప్రవేశించటం చాలా విలువైన విషయం. ఏ చెడులైతే హిందూ సమాజంలో ఉద్భవించాయో, ఇస్లాం వాటిన్నింటినీ కూకటివ్రేళ్ళతో పెకిలించి పార

వేసింది. ఉదాహరణకు: జాతుల మధ్య విబేధాలు, ఉచ్చనీచాలు, అగ్రవర్ణ భావనలు, సన్యాసత్వ భావనలు మొదలైన చెడులు. ఇస్లాంలో ఉన్న సోదరభావం, ముస్లింలలో ఉన్న సమానత్వం హిందువుల ఆలోచనలను చాలా ప్రభావితం చేసాయి. ముఖ్యంగా హిందూ సమాజంలో ఉన్న నిమ్నజాతుల వారు ఈ ఇస్లాంతో ప్రభావితులు అయ్యారు. ఈ క్రొత్త ప్రభావం దేశంలో చాలా ఉధ్యమాలకు జన్మనిచ్చింది. కాబట్టి చాలా మంది తమ మతాన్ని విడిచిపెట్టి, ఈ క్రొత్త మతంలో కలిసిపోయారు. వీరిలో చాలామంది నిమ్నజాతులవారు ఉన్నారు. అలాగే ఇంకా కొందరు రాజకీయ్య, ఆర్థిక పరమైన కారణాలతో మతం మారారు. అలాగే పాలకులు ఒక మతాన్ని స్వీకరిస్తున్నారంటే, దానిలో వారికి ఏ లాభం ఉందో అందరికీ తెలిసిన విషయమే. ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించ దగ్గ ఒక విషయం ఉంది. అదేమిటంటే, సర్వసాధారణంగా గుంపులకు గుంపులే హిందువుల నుండి ముస్లింలుగా మారిపోయేవారు. దాని ఆధారంగా సంఘం యొక్క ప్రాధాన్యత ఏమిటో మనకు తెలుస్తుంది. అగ్రవర్ణాలలోని వ్యక్తులు కూడా ఒక్కొక్కరూ మత మార్పిడి చేస్తుండేవారు. కాని నిమ్న జాతులలోని ఒక ప్రాంతంలో ఉండే మొత్తం సభ్యులుగాని, లేక గ్రామానికి గ్రామం మొత్తంగాని ఇస్లాం స్వీకరించేసేది''.

జవహర్ లాల్ నెహ్రూ ఇంకా వ్రాస్తూ...''ఆ రోజులలో ప్రజలు వ్యక్తిగతంగా గాని, లేక సామూహింకాగా గాని ఇస్లాంను స్వీకరిస్తే, హిందూ జాతీయ్యులు ఏనాడూ వీరిని వ్యతిరేకించలేదు. వీరి మతస్తులు ఇతర మతాలలోనికి మారిపోయినా సరే వారు ఏమాత్రం కూడా లెక్కచేయలేదు. పూర్వకాలం ఈ విధమైన పద్ధతి ఉండేది. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. ఇప్పుడు

ఒకవేళ ఎవరైనా ఇస్లాంగాని, క్రైస్తవ్యాన్నిగాని స్వీకరించినట్లైతే అన్నివైపులా కోపతాపాలు, ఆందోళనలు ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. దీనికి కారణం రాజకీయ పరిస్థితులే. ఎవరైనా ఒకవ్యక్తి తన ప్రత్యర్థి పార్టీకి సంబంధించిన మతాన్ని గనుక స్వీకరిస్తే, అప్పుడు ఆ పార్టీవాళ్ళకు బలం చేకూర్చబడి రాజకీయ్య అధికారాల్లో దాని ప్రాతినిధ్యపు హక్కులు పెరుగుతాయి అని భావించటం ప్రారంభమయింది.

-(డిస్కవరీ ఆఫ్ ఇండియా 1945, పేజి:279-281)

గత చరిత్రలో సంభవించిన అనేకమైన సంఘటనల ద్వారా మనకు రుజువు అవుతున్న విషయం ఏమిటంటే, ఈ దేశంలో గనుక ఒకవేళ ఇస్లాం యొక్క సందేశాన్ని సౌమ్యత, సంస్కారాలతో ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళి ఉండినట్లైతే, అసాధారణమైన అవకాశాలు ఉండెడివి. ఉదాహరణకు: 1857లో జరిగిన నామకార్ధ స్వాతంత్ర్య పోరాటం జిహాద్ తరువాత ఎప్పుడైతే ముస్లింల అరెస్టులు జర్గటం ప్రారంభమయ్యాయో, అప్పుడు చాలా మంది పండితులు అజ్ఞాతంలోనికి వెళ్ళిపోయారు. వారిలో ఒకపెద్ద వర్గం హిమాలయాల అడవులలో వ్యాపించి, ''ప్రార్థన మరియు తావీజు'' అనే మంత్రంతో సందేశ కార్యక్రమం చేయటం ప్రారంభించారు. వీరి కృషి ద్వారా ఆ ప్రదేశంలోని వారు ముస్లింలుగా మారిపోయారు. కాబట్టే అస్సాం నుండి కశ్మీర్ వరకు గల పర్వతాలలో వ్యాపించి ఉన్న చిన్నచిన్న పల్లెటూర్లలో ముస్లింలు ఒక పెద్ద సంఖ్యలో నివశిస్తున్నారంటే ఇది ఆనాటి కృషి వల్ల జరిగింది.

అదేవిధంగా పండితుల ఒక వర్గం పశ్చిమ బెంగాల్ యొక్క వెనుకబడిన

ప్రాంతాలలో ప్రవేశించారు. ఆరోజులలో ఆ ప్రాంతాలలో రోడ్లు మొదలైనవి చాలా తక్కువగా ఉండటం వలన ఆంగ్లేయుల భయం లేదు. ఈ పండితులు ఆ ప్రాంతాలలో నిశ్శబ్దంగా ఉంటూ, అక్కడ తమ ఆశ్రమాలను నిర్మించుకొని ఉండేవారు. వారి ప్రభావం వలన ఆ ప్రాంతపు ప్రజలు ముస్లిములుగా మారిపోయారు. ఇదే పనిని గనుక ఒకవేళ వాస్తవ అవగాహనతో, అలాగే ఒక ప్రణాళిక ప్రకారం ఈ దేశంలో చేసి ఉన్నట్లైతే అప్పుడు ఈ దేశ చరిత్ర మరోలా ఉండేది. అలాగే ముస్లింల పరిస్థితి కూడా ఇంకోలా ఉండేది.

ఈ ప్రస్తుత కాలంలో ముస్లింలు లెక్కలేనన్ని ఉధ్యమాలు లేవనెత్తారు. వారి ఉధ్యమాల యొక్క నినాదాలతో ఆకాశ వాతావరణమంతా మారుమ్రోగి పోయింది. కాని వారు ఆ అసలైన పనిని మాత్రమే నిర్వర్తించ లేదు, ఏదైతే వారి ప్రభువు వారికి విధి చేసాడో. అంటే దైవధర్మాన్ని అతని మొత్తం దాసులకు అందించటం. అయితే ముస్లింల యొక్క ఏవిధమైన కృషి లేకుండానే ఈ సహజ ధర్మం ప్రజల యొక్క హృదయాల్లో ఏదో విధంగా తన స్థానాన్ని ఏర్పర్చుకుంటూనే ఉంది. ప్రతి రోజు కూడా ఈ ప్రపంచంలో ఏదో ఒక మూలన దేవుని దాసులు ఈ దైవధర్మాన్ని విశ్వసించి, దానిలో ప్రవేశిస్తూనే ఉన్నారు. అయితే ఈ నవముస్లింల గణాంకాలను జమచేసి, వాటిని ప్రచురించడానికి ఒక ఏజన్సీని ఏర్పాటు చేసుకోవటానికి కూడా ఈ ముస్లింలకు అదృష్టం లేకుండా పోయింది. కాని అంతర్జాతీయ ధార్మిక సంస్థ (world religion institute) అయితే గత దినాలలో కొంత సమాచారాన్ని ప్రచురించింది. దాని నివేదిక ప్రకారం 1971 నుండి 1975 వరకు గల ఈ ఐదు సంవత్సరాల కాలంలో సుమారు ఐదు లక్షల

మంది ఇస్లాం స్వీకరించారు. ఈ గణాంకం కేవలం యూరప్ మరియు అమెరికాలకు సంబంధించినది మాత్రమే.

ఆఫ్రికాలో ముస్లింల వెనుకబాటుతనం మరియు క్రైస్తవ మిషనరీల అవిశ్రాంత కృషి జరుగుతున్నప్పటికీ, క్రైస్తవులుగా మారుతున్నవారి సంఖ్య కంటే, ఇస్లాంను స్వీకరిస్తున్నవారి సంఖ్యే ఎక్కువగా ఉంది. ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ అనే పత్రిక యొక్క పూర్వ సంపాదకుడు మిస్టర్ ఖుషునత్ సింగ్ తన ఆఫ్రిక పర్యటన యొక్క నివేదికను ఈ క్రింది విధంగా పొందుపరచారు. ‘‘నేను కెన్యా మరియు ఉగాండాలలో చివరిసారిగా పర్యటించినప్పుడు అక్కడ ఉన్న నీగ్రో జాతులలో, క్రైస్తవులు మరియు ముస్లింలు చేస్తున్న సందేశ ప్రచార కృషిని పరిశీలించాను. అయితే అక్కడ ముస్లిం అరబ్ బానిస విక్రేతల అసహ్యాకరమైన జ్ఞాపకాలు ఉన్నప్పటికీ, ఆ ఎడారి ప్రాంతీయ్యులైన నీగ్రోలు క్రైస్తవ్యం కన్నా చాలా అధికంగా ఇస్లాంనే స్వీకరిస్తున్నారని స్వయంగా క్రైస్తవులే ఒప్పుకుంటున్నారు.

-(ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా 7/7/1974, పేజి:27)

ఒకవేళ మన వద్ద ఖచ్చితమైన గణాంకాలు లేకపోయినప్పటికీ, మనం అంచనా వేయటం అతిశయోక్తి కాదు. అదేమిటంటే, సందేశ పరమైన తీవ్ర కృషి జరగనప్పటికీ, మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ఒక సంవత్సరానికి సుమారు రెండు లక్షల మందికన్నా ఎక్కువ సంఖ్యలోనే ఇస్లాం ధర్మాన్ని స్వీకరిస్తున్నారు. ఒకవేళ ఈ క్రొత్తగా ముస్లింలు అయిన వ్యక్తులతో సంబంధాలను ఏర్పర్చుకొని, ఏ విషయం మిమ్మల్ని ఇస్లాం వైపునకు ప్రభావితం చేసింది? అని అడిగి తెలుసుకొని, వారి సమాధానం ఆధారంగా

ప్రపంచ వ్యాప్తంగా ఇస్లాం ప్రచారం నిమిత్తం ప్రణాళికను రూపొందించి -నట్లైతే, కేవలం ఒక పది సంవత్సరాలలోపే ఇస్లాం ప్రభంజనపు ఏ కలలనైతే చూసామో, అది పూర్తవుతుంది. ఇతరత్రా మార్గాలలో దానిని సాధించటానికి సుమారు రెండు వందల సంవత్సరాల నుండి కృషి చేయటం జరుగుతుంది. కాని అది సాధ్యం కావటం లేదు.

*నోట్: ఈ వ్యాసం 1979 మార్చి 11న కేరళలోని మలాపురంలో జరిగిన నద్వతుల్ ముజాహిదీన్ యొక్క సభలో చేసిన ఉపన్యాసంలోని చిన్న భాగం.*

## 8.ఇస్లాం యొక్క సైద్ధాంతిక బలం

1948లో జరిగిన ఒక సంఘటన ఇది. నా పెద్దన్నయ్య అబ్దుల్ అజీజ్ ఖాన్ (జననం 1920)కి కడుపునొప్పి చాలా తీవ్రంగా వచ్చింది. అప్పుడు ఆసుపత్రికి తీసుకునివెళ్ళి, అక్కడ ఆజంఘడ్ అసుపత్రిలో అనీస్ అనే పేరుగల సివిల్ సర్జన్ ఉంటే, వారిని పిలిపించటం జరిగింది. అప్పుడు ఆ డాక్టర్‌గారు చూసి ఇది అపెండిసైటిస్ (24 గంటల నొప్పి) అని చెప్పి ఆపరేషన్ చేయించాలి. కనుక ఇతనిని వెంటనే లక్నో తీసుకొని వెళ్ళిపోండి అని చెబుతూ, ఈరోజుల్లో ఈ ఆపరేషన్ పెద్ద విషయమేమీకాదు అని అన్నారు. అప్పుడు నేను "మరైతే మాకు ఎందుకు లక్నో ఆసుపత్రికి పంపిచేస్తున్నారు? మీరే ఇక్కడ ఆ ఆపరేషన్ చేసేయవచ్చుకదా? అని అడిగాను.

అప్పుడు నేను అడిగిన ఈ ప్రశ్నకు డాక్టర్ అనీస్‌గారు చాలా సౌమ్యంగా

“మీరు చెప్పింది నిజమే, అయితే ఇక్కడ మన ఆసుపత్రిలో శిక్షణ పొందిన సరైన వ్యక్తులు లేరు. ఉదాహరణకు: మేము కడుపునుకోసి, చికిత్స చేసిన తరువాత ఆ కడుపును తిరిగి కుట్టే సందర్భంలో నా సహాయకులకు ఏ మందంగల దారంతో కుట్టాలో తెలిసి ఉండి, ఆ దారాన్ని సూదిలో ఎక్కించి నాకు ఇవ్వాలి. అప్పుడు నేను కుట్టాలి. ఒకవేళ సన్నని దారానికి బదులు లావుగా ఉండే దారాన్ని గనుక ఎక్కించి ఇస్తే, అప్పుడు వ్యవహారం మొత్తం చెడిపోతుంది. ఎందుకంటే అది చాలా సున్నితమైన సమయమై ఉంటుంది. నా సహాయకుడు సన్నని దారం ఎక్కిస్తున్నాడా లేక లావుగా ఉండే దారం ఎక్కిస్తున్నాడా? అనేది మేము చూసుకోవటం జరుగదు. ఒకవేళ లావుదారం ఇచ్చేస్తే గనుక మేము చూసుకొని, సన్నని దారం ఎక్కించు నాయనా! అని చెప్పే సమయం కూడా మాకు ఉండదు. ఆపరేషన్ జరిగే సందర్భంలో ఏ పని తరువాత ఏ పని చేయాలో మా సహాయకులకు ముందే తెలిసుండాలి. అలాగే తన పని ఏమిటో కూడా అతనికి తెలిసిఉండాలి”అని. ఆ సివిల్ సర్జన్ తన మాటను ముగిస్తూ ఇలా అన్నారు. “నా సహాయకునికి నేను ఒకదాని తరువాత మరొకటి ఏమిచేయబోతున్నానో కూడా తెలిసుండాలి” అని.

ఇదే విషయం సరిగ్గా ముస్లిం సమాజ నిర్మాణానికి కూడా వర్తిస్తుంది. ప్రతి యుగంలో కూడా ఇటువంటి పరిస్థితులు ఏర్పడతాయి, ఏవైతే ఒక సమాజానికి తన గమ్యం వైపునకు వెళ్ళే ప్రయాణంలో క్రొత్తమార్గాలను తెరుస్తాయో. ఈ పరిస్థితులు మైక్‌లో ప్రచారం చేసుకుంటూ రావు. అవి సంఘటనల ప్రపంచంలో నిశ్శబ్దంగా వచ్చి చేరిపోతాయి. ఇది ముస్లిం సమాజంలో ఉన్న నాయకులకు మరియు ఆలోచనా పరులకు ఒక పరీక్ష.

అది ఏమిటంటే, దేవుని యొక్క ఈపథకం (స్కీమ్)లో తాము నిర్వర్తించవలసిన పాత్ర ఏమిటి అనేది వారు స్వతహాగా తెలుసుకునే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారా? లేదా? అనేది. ఈరోజు ముస్లిం సమాజపు ఆలోచనా పరులు మరియు నాయకులు ముందు చూపుతో తమతమ కర్తవ్యాలు ఏమిటో, దాని ప్రణాళిక ఏమిటో అన్వేషించుకుంటూపోతే అప్పుడు వారు కేవలం 23 సంవత్సరాలలో విజయ శిఖరాలకు చేరుకోగలరు. ఒకవేళ వారు దేవుని సైగలను గనుక అర్థం చేసుకోలేక ఇతరత్రా మార్గాలపై నడుస్తూ ఎన్ని ఆందోళనలు, హర్తాళ్ళు చేసినా మరో 23 వందల సంవత్సరాలలో కూడా ఏవిధమైన ఫలితాన్ని పొందలేరు.

ఉదాహరణకు: మక్కాలో ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఆధ్వర్యంలో ఏ సందేశమైతే ఉద్భవించి, వివిధ సంఘటనల ముందంజలో ఏవిధంగానైతే దాని పిలుపు మొత్తం దేశంలో వ్యాపించిందో, దాని పర్యావసానంగా కేవలం 15 సంవత్సరాల వ్యవధిలో అతిపురాతనమైన అరబ్బులు వేల సంఖ్యలో హృదయ పూర్వకంగా ఇస్లాం యొక్క సత్యతను ఒప్పుకోగలిగారు. కాని ఒకవేళ వారు ఇస్లాం స్వీకరించినట్లు గనుక బహిరంగంగా ప్రకటించినట్లైతే ఖురైష్ తెగతో యుద్ధ ప్రకటన చేసినట్లే అని భయపడి ఇస్లాంను స్వీకరించ -లేకపోయారు. అది అత్యంత సున్నితమైన సమయం. ఒకవైపు ఖురైషుల యొక్క పీడన తీవ్రమైపోయింది. ఖురైషులు ముస్లింలను దైవ గృహమైన కాబాను సందర్శించకుండా కట్టడి చేసారు, వారిని వారి ఇళ్ళనుండి బహిష్కరించారు, వారి ఆస్తులను లాక్కున్నారు, వారి ఉపాధిని సర్వ నాశనం చేసారు, వారిని రూపుమాపటానికి గాను కౄరమైన యుద్ధాలు చేసారు, వారిని శాంతియుతంగా బ్రతకనివ్వలేదు.

ఈ దుర్ఘటనల పర్యవసానంగా ముస్లింల హృదయాలలో ఖురైషులకు వ్యతిరేకంగా శత్రుత్వం మరియు వారిపై ఏహ్యాభావం యొక్క అగ్నిజ్వాలలు రగలటం సహజమైన విషయం. కాని వారు ప్రవక్తవారి దర్శకత్వంలో దైవం యొక్క  సూచనలను ఆకళింపు చేసుకున్నారు. ఇంకావారు గ్రహించిన విషయం ఏమిటంటే, దేవుని ప్రణాళిక ప్రకారం వారు ఇప్పుడు తమవంతుగా నిర్వర్తించవలసినది కేవలం సహనం వహించటమే తప్ప, యుద్ధరంగంలో తమ వీరత్వాన్ని ప్రదర్శించటం మాత్రం కాదు అని. అంటే యుద్ధ వాతావరణాన్ని ఎట్టిపరిస్థితులలో కూడా అంతమొందించాలని. తద్వారా ప్రజలు ఖురైష్ వారితో యుద్ధాన్ని కొనితెచ్చుకోకుండానే ఇస్లాం వైపు రావాలని. వారు (ప్రవక్త మరియు అతని అనుయాయులు) ఏకపక్షంగా తమ ఖడ్గాలను ఒరలలో దూర్చివేసి, ఖురైషుల దుర్మార్గపు ప్రతిపాదనలను ఒప్పుకొని, వారితో రాబోయే పది సంవత్సరాల వరకు కూడా యుద్ధం చేయము అనే ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఇక ఖురైషులు రాబోయే పది సంవత్సరాల వరకు కూడా యుద్ధం చేయటానికి ఆస్కారం లేదు. అలాగే క్రొత్తగా ఇస్లాంలోనికి వస్తున్నవారికి వ్యతిరేకంగా యుద్ధం చేయటానికి కూడా అవకాశం లేకుండా పోయింది. హుదైబియా ఒప్పందం అనేది (హిజ్రీశకం:6లో) దేవుని ప్రణాళికలో తాను పాల్గొనటానికి ఇదే పద్ధతి అవలంభించటం జరిగింది.

ఈ సందర్భంగా సహింప సఖ్యంకాని దానిని సహించవలసి వచ్చినా సరే. కాని ఎప్పుడైతే ముస్లింలు దేవునిపై నమ్మకం ఉంచి, ఈవిధంగా సహనం వహించారో, అప్పుడు దాని ఫలితాలు ఫలించటం ప్రారంభమయ్యాయి.

ఎప్పుడైతే ఖురైషులకు, ముస్లింలకు మధ్యన యుద్ధం జరుగకూడదనే ఒప్పందం జరిగిందనే వార్త తెలిసిందో, అప్పుడు ఇస్లాంతో ప్రభావితమై ఉన్న వర్గాలు, తెగలు ఖురైష్ యొక్క దండయాత్రలకు భయపడకుండా ఇస్లాంలో ప్రవేశించటం ప్రారంభించేసారు. అప్పుడు ముస్లింల సంఖ్య 1400 వందలుగా ఉండేది. దాని తరువాత కేవలం రెండు సంవత్సరాలలో వారి సంఖ్య పదివేలకు పెరిగిపోయింది. ఇప్పుడు ముస్లింలవైపు బలం పెరిగిపోయింది.  ఏ విధమైనటువంటి రక్తపాతం లేకుండానే కేవలం దర్పం మరియు గౌరవం ద్వారా అరబ్బు కేంద్రం (మక్కా) వారి ఆధీనమైపోయింది.

ఇదే ‘‘దేవుని ప్రణాళిక’’ ఈనాటి కాలంలో మరొక రూపంలో వెలువడింది. గత వంద సంవత్సరాలనుండి ముస్లింలు ఇతర జాతులతో పోట్లాడటంలో మునిగి ఉన్నారు. ఈ జాతులతో ఏ బాధలు, భయంకరమైన పరిస్థితులు ఎదురయ్యాయో, దాని కారణంగా ముస్లింలకు వారితో శతృత్వం మరియు అసహ్యత ఏర్పడి, వారికి వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించేసారు. ఫలితంగా ఈ జాతులలో కూడా ముస్లింలతో, వారి ప్రతీ వస్తువుతో శతృత్వం పెరుగుతూ పోయింది. ఈ ఇరువురి పోరాటం కొనసాగుతూనే ఒక ముగింపునకు రాకపూర్వమే, మొత్తం ప్రపంచంలో మరొక విప్లవం ఉనికిలోనికి వచ్చింది. ఈ విప్లవం సైద్ధాంతికమైన విప్లవం. 19వ శతాబ్దపు నాస్తికత్వానికి ప్రతిస్పందనగా ఉనికిలోనికి వచ్చిన విప్లవం. ప్రస్తుత కాలంలో మతాల మధ్య తులనాత్మక అధ్యయనం, పారిశ్రామిక సాంసృతి ద్వారా వచ్చిన ఫలితాలపై నిరాశ,  ధర్మానికి అనుకూలంగా సైన్స్ కనిపెట్టిన కొత్త సిద్ధాంతాలు అలాగే ఇతరత్రా కారణాల వల్ల ఈ మొత్తం ప్రపంచంలో

ఒక సరికొత్త ఆలోచన పుట్టుకొచ్చింది.

ప్రజలు సరికొత్తగా ధార్మిక ప్రబోధాలను అధ్యయనం చేయాలని భావిస్తున్నారు. అయితే ఇటువంటి ఆధ్యాత్మిక కుతూహలం ఉన్న పట్టికలో ఇస్లాం యొక్క పేరు చాలా వెనుక ఉంది. దానికి కారణం ఏమిటంటే, ప్రపంచ వ్యాప్తంగా మనం ముస్లిమేతరులతో పెట్టుకున్న అర్థం పర్థం లేని ఝుగడాలే (అంటే, భౌతికపరమైన మరియు సిద్ధాంతపరమైన టెర్రరిజాలే). ఈ క్రొత్త అనుకూల అవకాశాలు రెండవసారి దేవుని యొక్క నిశ్శబ్ద భాష ద్వారా మనకు ఇస్తున సంకేతం ఏమిటంటే, మనం మరలా రెండవసారి "ఒక హుదైబియా ఒప్పందం" చేసుకోవాలని. దేవుని ధర్మానికి ఈరోజు సైనిక పరమైన చర్య కాదు కావలసింది. కేవలం సహనశీలమైన సిపాయి కావాలి. ఇంకా ధర్మానికి కావలసింది ఏమిటంటే, మనం (ముస్లింలు) ముస్లిమేతర జాతులకు వ్యతిరేకంగా తమ రాజకీయ మరియు నిరశనల కార్యకలాపాలను ఏకపక్షంగా నిలిపివేయాలి. ఎందుకంటే, ఇరువైపులా ఉన్న వైరం అంతమైపోయి, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఇస్లామీ బోధనలపై అధ్యయనం చేయగలందులకు. ఈవిధంగా ఇస్లాంకు ప్రత్యర్థులైన జాతులు ఇస్లాంను ఆహ్వానించేవారుగా మారిపోతారు. ఈ ఆధునిక కాలం ఇస్లాంకు అనుకూలంగా ఏ 'జ్ఞానపరమైన ధృవీకరణలను' అందించిందో, అవి పనిచేయటం ప్రారంభిస్తాయి. ఒక్క తరం కూడా గతించిపోకుండా ఆ సమయం ముందుకు రానుంది, ఏ భవిష్యవాణి అయితే ఒక హదీసు (ప్రవక్త ప్రవచనం)లోని ఈ పదాలలో చెప్పబడిందో. "ఏదైనా ఒక గుడారంగాని, లేక ఇల్లుగాని ఏమాత్రం మిగిలి ఉండదు, ఎందులోనైతే ఇస్లాం ప్రవేశించి ఉండదో".

## A. క్రొత్త అవకాశాలు

ప్రస్తుత కాలంలో ఇస్లాం యొక్క సందేశం మరియు ప్రచురణ యొక్క ఏ అవకాశాలైతే ఉద్భవించాయో, వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి.

1. ఈ విశ్వమంతా ఒక పదార్థంతో సృష్టింపబడి, ఒక పద్దతి ప్రకారం నడుస్తుందని తెలుసుకోవటం జరిగింది. దీని ద్వారా దేవుని ఏకత్వపు భావన ఈనాటి మానవునికి గతంలోకన్నా ఎక్కువగా జ్ఞానయుక్తమైనదిగా తేలింది. (అంటే సైంటిస్ట్ హాకింగ్ థియరి) (సింగ్ పాయింట్ థియరి)

2. పరలోకాన్ని నమ్మటానికి కూడా చాలా సమాచారమే ఉంది. ఉదా:టి.వి. ఈ టెలీవిజన్ ద్వారా తెలుస్తున్నదేమిటంటే, ఈ ప్రస్తుత ప్రపంచంలోనే మరోక ప్రపంచం  కూడా దాగి ఉంది, ఒకవేళ అది మనకు బహిరంగంగా కనబడకపోయినప్పటికీ.

3. మానవుడు తనలో ఉన్న పరిమితుల కారణంగా కేవలం పాక్షిక జ్ఞానాన్ని మాత్రమే కలిగి ఉండగలడు. దానిద్వారా దైవవాణి (వహీ/శృతి) లేక దైవ ప్రేరణల ఆవశ్యకత నిరూపణ అవుతుంది. (సైంటిఫిక్ థియరీ వివరాలకోసం గాడ్ ఎరైజెస్ పుస్తకం చదవగలరు)

4. ప్రస్తుత కాలంలో మతాల తులనాత్మక (Comparative Study) అధ్యయనం ద్వారా నిరూపించబడిన విషయం ఏమిటంటే, ప్రపంచంలోని అన్ని మతాలలో ఇస్లాం ఒక్కటే చారిత్రక విశ్వాసాన్ని (హిష్టారికల్ సైన్స్) కలిగి ఉంది.

5. రాజకీయ వ్యవస్థను ధార్మిక ధృక్పథాలనుండి వేరుచేసే పని ఏదైతే ఇస్లాం తన ప్రారంభపు కాలంలో చేసిందో, దానిని పాశ్చాత్య ధృక్పథాల విప్లవం సంపూర్ణ శిఖరాలకు చేర్చివేసింది. ఏ కష్టాలైతే గతంలో దైవేతర ఆరాధనా రాజకీయ వ్యవస్థ వల్ల సంభవించాయో, ఈరోజు ఆ పనికిమాలిన కష్టాల నుండి (మతపరమైన హింస నుండి) విముక్తి పొంది, ఏకేశ్వరోపాసనా సందేశాన్ని నిర్వర్తించుకోవచ్చు.

6. ఆధునికి ప్రజాస్వామ్య విప్లవం యావత్ ప్రపంచంలో భావ ప్రకటనా స్వేచ్ఛను మానవుని యొక్క జన్మహక్కుగా నిర్ధారించింది. దానిద్వారా చరిత్రలో మొదటిసారిగా ఏకేశ్వర సందేశాన్ని ఏవిధమైన రాజకీయ గొడవలు లేకుండా నిర్వహించుకునే సదవకాశం లభించింది.

7. ముద్రణా యంత్రాల ఆవిష్కరణ, సమాచార సాధనాల అభివృద్ధి, బహిరంగ మీడియా మొదలైన ఆధునిక పద్ధతులు ఉనికిలోనికి రావటం వలన చాలా విత్రృత స్థాయిలో ఇస్లాం యొక్క ప్రచార, ప్రచురణల కార్యక్రమాన్ని విరివిగా నిర్వర్తించవచ్చు.

8. ఆధునికి ఆర్థిక పరిస్థితులు ముస్లింలను యావత్ ప్రపంచపు నలువైపులా చేర్చివేసాయి. ఈ సందర్భంగా ముస్లిందరినీ సంఘటిత పరచి, ఇస్లాం సందేశాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభించవచ్చు. గతంలోనైతే ఈ విధంగా చేయటం సాధ్యం కాలేదు.

9. ఈ ఆధునిక కాలంలో అసంఖ్యాకమైన క్రొత్త ఆవిష్కరణలు ముందుకు

వచ్చాయి. ఇవి ఇస్లాం కొరకు ఎంతో ఆశాజనకంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించి, ఇస్లాం జ్ఞానాన్ని, బోధనలను, దాని వాస్తవికతల ఆధారంగా సవరించవచ్చు. ఇలాచేయటం గతంలో కేవలం ఉహాజనిత జ్ఞానం ఆధారంగా చేసిన దానికి ఇవి ఎన్నోరెట్లు బలాన్ని చేకూర్చుతుంది. (ఎందుకంటే ఇవి వాస్తవికతల ఆధారంగా సవరించబడినవి కాబట్టి)

10. వాస్తవ తాత్వికతను, అలాగే ఉన్నతమైన మంచి జీవితాన్ని పొందాలనే అనేక ప్రయత్నాల తరువాత ఈరోజు మనిషి నిరాశ అనే పునాదిపై నిలబడి ఉన్నాడు. ఈ పరిస్థితి ద్వారా మనకు తెలుస్తున్న విషయం ఏమిటంటే, ఇస్లాం ధర్మాన్ని గనుక దాని వాస్తవికత ఆధారంగా సరిక్రొత్త భావజాలం రూపంలో ముందుకు తీసుకొని వచ్చినట్లైతే అప్పుడు ఈనాటి మానవుడు దానిని తన ఆత్మఘోషగా భావించి స్వీకరించగలడు.

## B. కొన్ని ఉదాహరణలు

20వ శతాబ్దపు ప్రారంభంలో నిరూపింపబడిన ఒక వాస్తవం ఏమిటంటే, యూరప్ తన భౌతిక పరమైన అభివృద్ధిని ఎంత ఉన్నతంగా సాధించి నప్పటికీ, దానికి ఒకవిధమైన లోటు (అపజయం) వెంటాడుతూనే ఉంది. దాని శాస్త్ర సాంకేతికత అయితే యంత్రాలను, వస్తు-వాహనాలను ప్రసాదించింది. కాని దానికి నిజమైన, శాస్వీత సంపద అయిన జీవిత పరమార్థం (తత్వజ్ఞానం) మాత్రం లభించలేదు. ఈ విషయంలో ఆంగ్ల తత్వవేత్త బ్రిట్‌లే (1846-1924) ఈ శతాబ్దపు ప్రారంభంలో ఈవిధంగా అన్నారు. “ఈ ప్రపంచానికి సరిక్రొత్త మతం (New religion) యొక్క

అవసరం ఉంది. మనకు ఒక సిద్ధాంతం కావాలి. అది సమస్త మానవుల యొక్క అవసరాలను/అభిరుచులను కోరుకునేది అయిఉండాలి. వాటిని కావలసిన నిష్పత్తిలో పంచేది అయివుండాలి. ఇంకా దానిపై నమ్మకంతో స్థిరంగా ఉండే సృహను కూడా కలిగించేదై ఉండాలి"

-(Essays on truth and reality, Page:446)

దాని తరువత స్వయంగా పశ్చిమ దేశాలలో ఎటువంటి వ్యక్తులు బయలు దేరారంటే, వారు స్వయంగా ముస్లింలను మేల్కొలిపి "మీ వద్ద ఏ దైవ అమానతు ఉందో, అది యూరప్ యొక్క సైద్ధాంతిక లోటును పూడ్చ గలదు. కనుక మీరు ఈ అమానతును సర్వ మానవులకు చేరవేసి, దైవుడు మీపై ఉంచిన బాధ్యతను నిర్వర్తించుకోండి" అని హితవుచేస్తున్నారు. లార్డ్ పి.హెచ్.కె. లోధిన్ (1882-1940) నలభై సంవత్సరాల క్రితం భారత దేశం వచ్చారు. 1938లో ముస్లిం యూనివర్సిటి ఆలీఘడ్‌లో జరిగిన సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఈ విధంగా చెప్పారు. "యూరప్ తన రాజకీయ, ఆర్థిక, నాగరిక అలాగే మానవుల సమస్యల యొక్క సంతృప్తికరమైన పరిష్కారం కనుగొనటంలో విఫలమైపోయింది. అయితే మీరు (ముస్లింలు) ఛాలెంజ్ చేస్తున్నాట్లు, ఇస్లాం ఒక సంపూర్ణ జీవన విధానం అయిఉండి, సాంఘిక సమస్యలకు మహోన్నత పరిష్కారం చూపిస్తుంది కనుక, నేను మీకు ఇచ్చే ఒక చిన్న సలహా ఏమిటంటే, పశ్చిమ దేశాలకు వెళ్ళి, అక్కడి పౌరులకు ఇస్లాం సందేశంతో జాగృత పరచండి అని"

-(సర్టిఫికెట్ల పంపిణీలో జరిగిన ఉపన్యాసం ఆధారంగా)

ప్రొఫేసర్ మాన్ట్ గోమ్రీ వాట్ (1909- ) అయితే దీనికన్నా చాలా

స్పష్టమైన పదాలలో ముస్లింలు గర్వపడాలని పిలుపునిచ్చారు. ప్రవక్త ముహమ్మద్ (స) వారి చరిత్రపై తన పుస్తకంలో ఇలా రాసారు.

‘‘ప్రపంచం చాలా వేగంగా ఏకమైపోతూ వెళుతుంది. ఈ ఏకమైపోతున్న ప్రపంచంలో ఒక ధోరణి (trend) పెరుగుతూ పోతుంది. అదేమిటంటే, ఈ ప్రపంచంలో ఐక్యత మరియు ఏకాత్మకత రావాలి అనేది. ఈ ధోరణి వలన వాస్తవంగా ఒక రోజు రానుంది, అప్పుడు ఇక్కడ ఒక నీతివంతమైన సిద్ధాంతాలతో కూడుకున్న వ్యవస్థ ఉనికిలోనికి వస్తుంది. అది ప్రపంచ వ్యాప్తంగా కేవలం సమర్థించబడటమే కాకుండా అంగీకరించబడుతుంది కూడా. ముస్లింలు చెప్పేదాని ప్రకారం ‘‘ప్రవక్త ముహమ్మద్ వారు సమస్త మానవ జాతి కొరకు ఒక ఆచరణాత్మక మరియు సుగుణవంతమైన నమూనాగా ఉన్నారు’’ అని చెప్పి, ఆయనపై నమ్మకం ఉంచండని ప్రపంచానికి పిలుపునిస్తున్నారు. అయితే ఈ విషయం ప్రస్తుత ప్రపంచంలో పెద్దగా ఆకర్షణీయం కాలేదు. కాని ఇస్లాం యొక్క శక్తి వలన ఈ పిలుపు మొత్తానికి తన విలువను పొందగలుగుతుంది. అయితే ఇక్కడ ఒక ప్రశ్న ముందుకొస్తుంది. అదేమిటంటే,  ముహమ్మద్ (స) వారి జీవితంలో మరియు ఆయనగారి బోధనల్లో నేర్చుకోవలసిన ఏవైనా విధానాలు ఉన్నాయా? ఏవైతే రాబోయే ప్రపంచానికి ఏకైక సుగుణవంతమైన జీవన వ్యవస్థను ప్రసాదించగలుగుతుందో?

‘‘ప్రపంచానికి ఇప్పటి వరకు కూడా ఈ ప్రశ్నకు చివరి సమాధానం ఇవ్వబడలేదు. ముస్లింలు ముహమ్మద్ (స) వారి విషయంలో ఏ ఛాలెంజ్ అయితే చేసారో, దాని పక్షంగా ఇప్పటి వరకు ఏవైతే చేసారో, అవి కేవలం

ప్రారంభపు మాటలే. అలాగే చాలా తక్కువ మంది ముస్లిమేతరులు మాత్రమే ఈ విషయంలో తృప్తిగా ఉన్నారు. అయితే ఈ చర్చ ఇంకా తెరిచే ఉంది. ముహమ్మద్ విషయంలో ప్రపంచం యొక్క ప్రతిస్పందన ఏమైఉంది?, దాని గురించి ముస్లింలు ఏమిచేస్తున్నారు? మిగిలిన ప్రపంచానికి తమ ఛాలెంజ్‌ని మరింత మంచిగా, సంపూర్ణంగా చూపించటానికి ముస్లింలకు ఇప్పటికీ అవకాశం ఉంది. ఏకీకృతమై ఉన్న ప్రపంచానికి నైతికత చూపించటానికిగాను ముహమ్మద్ జీవితాన్ని ఒక ఆదర్శంగా ముస్లింలు చూపించగాలరా? ఒకవేళ ముస్లింలు తమ వాదనను సవ్యమైన పద్ధతిలో ఉంచినట్లైతే, అప్పుడు వారు క్రైస్తవులలో చాలా మందికి తమ వాదనను వినిపించగలరు. -(Mont gomery watt, Mohammad as a model for universal Morality, Page:333)

ఇటువంటి చాలా ఉదాహరణలు చెప్పవచ్చు. కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, పశ్చిమ దేశాలు ముస్లింలపై పైచేయి కలిగి, ఉన్నత స్థితిలో ఉన్నప్పటికీ ఈ ముస్లింలు వారితో రాజకీయ పోరాటం చేస్తూనే ఉన్నారు. కాని సిద్ధాంతపరమైన, విశ్వాసపరమైన (ధార్మిక) రంగంలో ఈ పశ్చిమ దేశాలు చాలా బలహీనంగా ఉన్నప్పటికీ, వారిలో ఈ ముస్లింలు ఏమాత్రం కూడా దైవ సందేశాన్ని ఇచ్చే ఏ కృషి కూడా చేయలేదు. వీరి అమాయకత్వానికి సంబంధించిన ఆశ్చర్యకరమైన మరొక సంఘటన బహుశా చరిత్రలో మరెక్కడా మనకు దొరకదేమో!

విశ్వాసపరమైన మరియు సైద్ధాంతిక విషయానికి ఉన్న బలం యొక్క విలువ ఏమిటో ఆధునిక యూరప్ చరిత్ర నుండి మేము పొందుపరు

-స్తున్నాము. మొదటి ప్రపంచ యుద్ధం (1914-1918) జరుగుతున్న సందర్భంలో రష్యాలో జన్మించిన కమ్యూనిస్ట్ ఉధ్యమ ప్రాబల్యం బ్రిటన్ కొరకు ఒక ఛాలెంజ్‌గా మారిపోయింది. ఎందుకంటే, ఇది బ్రిటన్ యొక్క తూర్పు భాగపు రాజ్యానికి ఒక ప్రమాదకర ఘంటిక లాంటిది. 1917 నవంబరులో ఆంగ్లేయ సైనికాధికారుల ఒక బృందం పరిస్థితుల యొక్క సమీక్ష కొరకు సమర్ ఖన్డ్ చేరుకుంది. బాహ్యానికైతే ఈ పర్యటనను వర్తకపరమైన పర్యటనగా, అంటే పత్తి కొనుగోలు కొరకు చేయు పర్యటనగా చెబుతున్నప్పటికీ, ఈ పర్యటనా బృందంలో ఈ క్రిందివారు సభులుగా ఉన్నారు. 1.కర్నల్ బేలి, 2.కర్నల్ ఎథెర్‌టన్, 3.మేజర్ బ్లాకెర్.

ఈ పర్యటన ముగించుకొని వచ్చిన తరువాత కర్నల్ ఎథెర్‌టన్ ఒక పుస్తకం వ్రాసారు. దాని పేరు "In the heart of central Asia" ‘‘మధ్య ఆసియా హృదయంలో’’ ఆయన తన పుస్తకంలో వ్రాసిన దానిలో ఈ క్రింది విషయం కూడా ఒకటి. The new set of Ideas of the Bolsheviks was petentially much more of a menace to English domination in the orient than all the Czer's armies in the past.

అంటే, బాల్‌షేవిక్స్ యొక్క సిద్ధాంతాలు సంభావ్యత పరంగా బ్రిటన్ యొక్క తూర్పు ప్రాంత వృత్తుల కొరకు ఎంత ప్రమాదం అంటే, గతంలో జార్ యొక్క మొత్తం సైన్యాల వల్ల జరిగిన నష్టం కన్నా ప్రమాదకరమైనది.

(92-93) ఇస్లాం సర్వసృష్టికి ప్రభువైన దేవుని తరుపు నుండి అవతరించిన ధర్మం. దీని ధృక్పథ బలం మరే ఇతర ధృక్పధాలకన్నా ఎన్నోరెట్లు అధికమైనది. ఒకవేళ ముస్లింలు దానిని తీసుకొని బయలుదేరినట్లైతే

అప్పుడు వారి విజయ పరంపర ఎంత అమోఘంగా ఉంటుందంటే, పెద్దపెద్ద బలాలుగల బలగాలు కూడా అచేతనంగా ఉండిపోతాయి.

ప్రస్తుతం ప్రపంచ జనాభా సుమారు 400 కోట్లుగా ఉంది. వీరిలో ఇద్దరు ప్రతి సెకనుకు మరణిస్తున్నారు. అంటే, ఒక రోజులో కనీసం ఒక లక్షా, ముప్ఫై మూడు వేల మంది ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోతున్నారు. ఎందుకంటే, దేవుని దర్బారులో చేరిపోయి, "హెచ్చరించేవాళ్ళు మాకు ఈ సత్యాన్ని గురించి హెచ్చరించలేదు" అని చెప్పటానికి. ఎంత ఆశ్చర్య -కరమైన వ్యక్తులు వారు! వారు కోటానుకోట్ల మంది నుండి వారి పరలోకాన్ని దొంగిలించారు. కాని తమ విషయంలో వారికి ఉన్న సంపూర్ణ విశ్వాసం ఏమిటంటే, "ఎట్టి పరిస్థితులలో కూడా మా పరలోకం దొంగి-లించబడదు" అని.

## 9. ముగింపు

అతడు ఆ పట్టణం యొక్క ఒక అందమైన రహదారి ప్రక్కన నిలబడి ఉన్నాడు. ప్రజలు కాలినడకన మరియు వాహనాలపైన అటూఇటూ వెళ్తూ కనబడ్డారు.

"ఈ సున్నితమైన ముఖాలు, ఈ అందమైన శరీరాలు, ఈ నవ్వుతున్న బొమ్మలు, మరణించిన తరువాత ప్రజ్వరిల్లుతున్న అగ్నిగుండంలో వేయబడతాయి" ఇది జ్ఞాపకం వచ్చిన వెంటనే అతని కళ్ళల్లో అప్రయత్నంగా అశ్రుధారలు ఉప్పొంగాయి.

వెంటనే అతని నోటనుండి ఈ పదాలు బయటకు వచ్చాయి. వాటిని మానవులు తప్ప సమస్త సృష్టి కూడా విన్నది.

“ఏ! దీనికన్నా పెద్దవార్త ఏదైనా ఉందా? దేనిగురించైతే మానవుడు ఆందోళన పడాలో? ఏ! దీనికన్నా పెద్ద విషయం ఏదైనా ఉందా? దేనినైతే చెప్పవలసిన వాళ్ళు ఇతరులకు చెప్పాలో?
ఎంత ఆశ్చర్యకరమైన విషయం ఇది? మనిషి ఆ విషయంలోనే ఏమరుపాటుకు గురై ఉన్నాడు, దేని విషయంలోనైతే అప్రమత్తంగా ఉండాలో!!

అదే సమాచారాన్ని ఇతరుల వరకు చేర్చటానికి ఎవరూ ముందుకు రావటం లేదు! ఏ సమాచారాన్నైతే అన్నిటికన్నా ముందుగా ఇతరులకు చేర్చవలసిన అవసరం ఉందో!!

విశ్వాసుల యొక్క పరిశ్రమ దైవ సందేశం మాత్రమే. ఇదే పరిశ్రమ వారి ఇహ-పరాల సాఫల్యానికి జామీను అయివుంది. ఇదే పరిశ్రమను గనుక వారు నిర్వర్తించినట్లైతేనే వారు దేవుని వద్ద ప్రవక్త ముహమ్మద్ (స.అ.సం) వారి అనుచర గణంగా పరిగణింపబడి మరణం నుండి లేపబడతారు. ఇంకా ఇదే పరిశ్రమవల్ల ఈ సమాజానికి ఇహలోకంలో రక్షణ మరియు విజయవిహార హామీ లభిస్తుంది.

**సమాప్తం!**




ప్రస్తుత ప్రపంచ జనాభా సుమారు 400 కోట్లుగా ఉంది. వీరిలో ప్రతి సెకనుకు ఇద్దరు చెప్పున మరణిస్తున్నారు. అంటే, ఒక రోజులో కనీసం ఒక లక్షా, ముప్పై మూడు వేల మంది ఈ ప్రపంచం నుండి వెళ్ళిపోతున్నారు. ఎందుకంటే, వారు దేవుని దర్బారులో చేరిపోయి, "హెచ్చరించేవాళ్ళెవ్వరు మాకు ఈసత్యాన్ని గురించి హెచ్చరించలేదు" అని చెప్పటానికి.

ఎంత ఆశ్చర్యకరమైన వ్యక్తులు వారు! వారు కోటానుకోట్ల మంది నుండి వారి పరలోకాన్ని దొంగిలించారు. కాని తమ విషయంలో వారికి ఉన్న సంపూర్ణ విశ్వాసం ఏమిటంటే, "ఎట్టి పరిస్థితులలో కూడా మా పరలోకం దొంగిలించబడదు" అని!!

# MAULANA WAHIDUDDIN KHAN
## English Books Free Download

**CPS INTERNATIONAL**

**Presenting Islam Relevant to the Modern Age**

WEBSITE: **WWW.CPSGLOBAL.ORG**

CONTACT US AT: **INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

**NAME OF BOOK**

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTED OF GOD
4. MAN AND GOD
5. REMEMBRANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

**NAME OF BOOK**

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

**NAME OF BOOK**

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

**NAME OF BOOK**

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

**NAME OF BOOK**

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION ( IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FORPURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMAD:THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMADPOCKET GUIDE

## REDISCOVER ISLAM

**Differentiate between Islam and Muslims**

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN:A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOROF THE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICALNTERPRETATION
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN BETWEEN ISLAM AND
3. THE SECRET OF ASUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING
I IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

### God-Centred Religion

**NAME OF BOOK**

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD

## ISLAM

### God-Centred Religion

**NAME OF BOOK**

1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE

## ISLAM

### God-Centred Religion

**NAME OF BOOK**

1. GLOBAL WARMING OR DIVINE
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ:THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity